: fb.com/vaartha

epaper.vaartha.com    WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

9-3-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 38
పేజీలు: 8+16 వెల: 6.50

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

# ఈసారి కూడా 7 దశల్లోనే పోలింగ్!

## 13 లేదా 14న షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ, మార్చి 8:** సార్వత్రిక ఎన్నికలకు మార్చి 13న షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మిగిలిపోయిన పనులు, శంకుస్థాపనలు, భవనాల ప్రారంభోత్సవాలను వెంటనే పూర్తిచేయాలని క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశిస్తున్నారు. వాస్తవానికి కిందటి సారి షెడ్యూల్ 2019 మార్చి 10న వెలువడగా అదే నెల 18న నోటిఫికేషన్ విడుదలయింది. మొత్తం ఏడు దశల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఏప్రిల్ 11న జరిగిన తొలి దశలోనే తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ జరిగింది. తెలంగాణలోని లోక్‌సభ, ఎపిలోని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ చేపట్టారు. అయితే ఈ సారి మార్చి 13న షెడ్యూల్ వస్తుందని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం దీనికి బలం చేకూరేలా అధికార యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతోంది. ఇటు, ప్రధాని మోడీ కొద్దిరోజుల నుంచి దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ పలు రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సభలు 13న ముగియనున్నాయి. అదేరోజు సాయంత్రం లేదంటే మర్నాడు షెడ్యూల్ షెడ్యూల్ వచ్చేఅవకాశం ఉందని ఎద్దఎత్తున చర్చ జరుగుతోంది.

# 39 మందితో కాంగ్రెస్ తొలి జాబితా

## కేరళనుంచి 15 మంది సిట్టింగ్ ఎంపీలకు చోటు

## కర్ణాటక నుంచి ఆరుగురు

**న్యూఢిల్లీ, మార్చి 8:** కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ దేశంలోని పదిరాష్ట్రాలకు లోక్‌సభలో పోటీచేసే అభ్యర్థులను ఖరారుచేసింది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఢిల్లీ, ఛత్తీస్‌ఘర్, కర్ణాటక, తెలంగాణ, లక్షద్వీప్, కేరళ, మేఘాలయ, త్రిపుర, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల అభ్యర్థులను ఖరారుచేసింది. మొత్తం 39 స్థానాలకు అభ్యర్థులను ఎంపికచేసి తొలిజాబితాను విడుదలచేసింది. ఓబిసి, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ వర్గాలకు జాబితాలో చోటు కల్పించింది. మొత్తం 39 స్థానాల్లో 24 మంది వీరే ఉన్నారు. ఇతర కాంగ్రెస్ పెద్దలందరూ సమావేశంలో పాల్గొనగా రాహుల్‌గాంధీ వర్చువల్‌గా జాయిన్ అయ్యారు. తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక డిప్యూటి డికె శివకుమార్‌లు కూడా సమావేశంలో పాల్గొని అభ్యర్థులను ఖరారుచేసేప్రక్రియకు తుదిరూపం ఇచ్చారు. కేరళలోని 15 సిట్టింగ్‌ఎంపిలను ప్రతిపాదించామని, వాయనాడునుంచి రాహుల్ గాంధీ పేరును కూడా నమోదు చేసినట్లు >>2

## తెలంగాణ నుంచి నలుగురు ఖరారు


రఘువీర్‌రెడ్డి,


వంశీ చంద్‌రెడ్డి,


సురేష్ షెట్కార్


బలరామ్‌నాయక్

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** లోక్‌సభ బరిలో నిలిపే అభ్యర్థుల తొలిజాబితాను 39 మందితో రూపొందించి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం శుక్రవారం విడుదల చేసింది. తెలంగాణ నుంచి నలుగురు అభ్యర్థులకు తొలిజాబితాలో చోటు లభించింది. నల్లగొండ - కుందూరు రఘువీర్, మహబూబ్ >>2


పియర్లను పరిశీలిస్తున్న దృశ్యం

# అన్నారంలో అడుగడుగున తనిఖీలు

**మంథని , మార్చి 8, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటి నిపుణుల కమిటి రెండవ రోజు శుక్రవారం పరిశీలించారు. గురువారం రాత్రి రామ గుండంలో బసచేసిన ఎన్డీఎస్ఏ బృందం రెండవ రోజు నేరుగా కాళేశ్వరం ప్రాజెక్టులోని రెండవ బ్యారేజీ అయిన అన్నారం >>2

## శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా శివరాత్రి వేడుకలు 3లో








శుక్రవారం ఫలక్‌నుమాలో మెట్రో రైల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్. చిత్రంలో అసదుద్దీన్ ఒవైసి, షబ్బీర్ అలీ తదితరులు

# పాత బస్తీకి కొత్త రూపు

## అభివృద్ధిలో ఎంఐఎంతో కలిసి పనిచేస్తాం

## 55 కి.మీ.దాకా మూసీ సుందరీకరణ

## పదేళ్లు అధికారం కాంగ్రెస్‌దే

## ఫలక్‌నుమాలో మెట్రోరైలు ప్రాజెక్ట్ పనులకు శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్

**చార్మినార్,మార్చి 8 ప్రభాతవార్త :** మైనార్టీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించటం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.అసలైన హైదరాబాద్ పాతబస్తీ అని కాంగ్రెస్ ప్రభుత్వం పాతనగరం అభివృద్ధి కోసం తగు చర్యలు తీసుకుంటుదని,రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు అని హైదరాబాద్ నగరం అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎంతో కలిసి పని చేస్తుందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ పాతబస్తీ ఫలక్‌నుమాలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఐఎం అధ్యక్షులు,ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కలిసి పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ఈ సందర్బంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పాతబస్తీలోని ప్రతీ గల్లీ గురించి తనకు తెలుసునని అసలైన హైదరాబాద్ నగరం పాతబస్తీ అని పాతనగరాభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.మూసీనదిని 55 కిలో మీటర్లు వరకు సుందరంగా తీర్చి దిద్దుతామని,కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండ పది సంవత్సరాలు అధికారంలో ఉంటుందని,పాతబస్తీ అభివృద్ధికి కావలసిన అన్ని సహాయాలను అందిస్తామని,బహదూర్‌పుర శివారులో ఉన్న మీరాలం చెరువు వద్ద నిర్మించనున్న వంతెన కోసం 360 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశామని త్వరలో శంకుస్థాపన పనులు జరగనున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు.పాతబస్తీలోని చంచల్‌గూడలో మైనార్టీ విద్యార్థులు కోసం కెజి నుంచి పిజి వరకు ఒకే చోట విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తామని,అవసరమైతే చంచల్‌గూడ జైలును మరోచోటకు తరలిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. నగరానికి కృష్ణానది జలాలు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,అదే విధంగా హైదరాబాద్ నగరంలో రింగ్ రోడ్డు,మెట్రో రైల్ ప్రాజెక్ట్‌ను కూడ నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు.కేవలం ఎన్నికల సమయాలలో మాత్రమే రాజకీయాలు చేస్తామని,మిగత సమయాలలో అభివృద్ధికి ఎక్కువ ప్రాధ్యాన్యత ఇస్తామని,హైదరాబాద్ నగరం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ విషయంలో ఎంఐఎంతో కలిసి పని చేస్తామని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ తొలి జాబితా

>> పిసిసి చీఫ్ సుధాకరన్ తెలిపారు. అలెప్పుజా స్థానం మాత్రం సిఇసి నిర్ణయానికి వదిలేసింది. జనవరినుంచి స్క్రీనింగ్‌కమిటీ పనిచేస్తోంది. పిసిసిలతో తరచూ సంప్రదింపులు జరుపుతూనే ఉంది. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు అమేథి, రాయ్‌బరేలిలనుంచి పోటీచేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతున్న తరుణంలో యుపి స్క్రీనింగ్‌కమిటీ ఇప్పటివరకూ ఎలాంటి సమావేశాలునిర్వహించలేదు. రాష్ట్రాల పిసిసిల్లో అనేక పిఇసిలు అభ్యర్థుల జాబితాలను కేంద్ర కమిటీకి పంపించాయి. మధ్యప్రదేశ్‌లో పార్టీ 29 స్థానాలకుగాను 28 స్థానాల్లోపోటీచేస్తోంది. ఇప్పటికే ఖరారుచేసి కేంద్రానికి పంపించింది. ఎక్కువమంది యువకులకు చోటు కల్పించింది. కమల్‌నాథ్‌కుమారుడు నకుల్‌నాథ్ చింద్వారానుంచి పోటీచేస్తుంటే పిసిసి చీఫ్ జీతుపట్వారి మాజీ మంత్రులు తరుణ్ భానోత్, లఖన్‌సింగ్ యాదవ్‌లు కూడాపోటీలో ఉన్నారు. బిఎస్‌పికి సీట్ల పంపకంలో భాగంగా ఖజురాహో స్థానం వదిలిపెట్టారు. రెండో కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం ఈనెల 11వ తేదీ మళ్లీజరుగుతుందని ఎఐసిసి సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. మొత్తం 39 స్థానాల్లో 15స్థానాలు కేరళనుంచి కాగా కర్ణాటకనుంచి ఆరు, ఛత్తీస్‌ఘర్‌నుంచి ఆరు, తెలంగాణనుంచి నాలుగుస్థానాలకు అభ్యర్థులను ఖరారుచేసారు. మిగిలిన రాష్ట్రాల్లో ఇండియా కూటమి సీట్ల పంపకాల సర్దుబాట్లు జరగాల్సి ఉండటంతో కొంతమేర కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. దీనికితోడు రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్రతో బిజీగా ఉండటం కూడా జాప్యానికి కొంత కారణం అయింది. ప్రస్తుతం గుజరాత్‌లో ఉన్నఈయాత్ర ఈనెల 17వ తేదీ ముంబయిలో ముగుస్తుంది.

## తెలంగాణ నుంచి నలుగురు ఖరారు

>> నగర్ - చల్లవంశీ చంద్‌రెడ్డి, జహీరాబాద్ అభ్యర్థిగా సురేష్‌కుమార్ షెట్కార్,మహబూబాబాద్ ఎస్టీ -బలరామ్‌నాయక్‌ల అభ్యర్థిత్వాని కెసివేణుగోపాల్ ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ఎంపి కోసం కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రం నుంచి టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సిఇసి మెంబర్ నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరైనారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభలో ప్రప్రథమంగా ప్రకటించిన ఏకైక ప్రకటన మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థిగా చల్ల వంశీచంద్‌రెడ్డి పేరు ఈ జాబితాలో లేకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా ఉత్కంఠతకు తెరలేపింది. కర్నాటకకు చెందిన ఉడిపి చిక్‌మగుళూర్ అభ్యర్థి జయప్రకాశ్, చిత్రదుర్గ బిఎన్‌చంద్రప్ప, మహబూబ్‌నగర్ అభ్యర్థి చల్ల వంశీచంద్‌రెడ్డి పేర్లను తాత్కాలికంగా నిలిపివేసిన జాబితాలో సూచిస్తూ ఏఐసిసి జనరల్‌సెక్రటరీ కెసి వేణుగోపాల్ పేరిట విడుదలైన జాబితాలో పేర్కొన్నారు. తొలుత నలుగురు పేర్లతో ఉన్నజాబితాను మాత్రమే విడుదలైంది. అందులో చెవెళ్ల నుంచి సునితా మహేందర్ అభ్యర్థిత్వం ప్రతిపాదించినట్లు ఉంది. ఏఐసిసి కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాత్రం మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థితో పాటు మిగితా మూడు లోకసభ నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. జహీరాబాద్ అభ్యర్థిగా సురేష్‌కుమార్ షెట్కార్ లింగాయత్ కులానికిచెందిన బిసి డి గ్రూప్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఎంపిగా పనిచేశారు. నల్లగొండ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి కుమారుడు. 2009నుంచి ఆయన యూత్ కాంగ్రెస్‌లో పనిచేస్తున్నారు. 2021లో పిసిసి జనరల్ సెక్రటరీగా ఎంపికైనారు. మహబూబ్‌నగర్- చల్లవంశీ చంద్‌రెడ్డి, మహబూబాబాద్ ఎస్టీ -బలరామ్‌నాయక్‌ల అభ్యర్థిత్వాని కెసివేణుగోపాల్ ప్రకటించారు.బలరామ్ నాయక్ కేంద్రమంత్రిగాపనిచేసినఅనుభవం ఉంది.రఘువీరారెడ్డి, వంశీచంద్‌రెడ్డి తొలిసారి పార్లమెంట్ గుమ్మం ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ దిగువ సభ నియోజకవర్గాలు ఉండగా అందులో నలుగురు అభ్యర్థుల పేర్లు ఖరారు అయినాయి. ఇక 13 లోక్‌సభ అభ్యర్థుల పేర్లు ఖరారుచేయాల్సివుంది. శుక్రవారం 10 రాష్ట్రాలకు చెందిన 60మంది అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారని ఉదయం నుంచి ఢిల్లీ నుంచి గల్లి వరకు ప్రచారం కొనసాగింది. ఇందులో తెలంగాణ నుంచి 9 మంది అభ్యర్థుల పేర్లు వెలువడతాయని దాదాపు కాంగ్రెస్ శ్రేణులు నమ్మకంతో ఉన్నారు. నిజామాబాద్ నుంచి జీవన్‌రెడ్డి, సికిందరాబాద్ నుంచి బొంతురామ్మోహన్, కరీంనగర్ -ప్రవీణ్‌రెడ్డి, పెద్దపల్లి-గడ్డం వంశీ, మెదక్ -నీలం మధు పేర్లు దాదాపు ఖరారు చేశారని కాంగ్రెస్ వర్గాలలో ప్రచారం జరిగింది. గురువారం మల్లిఖార్జునఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సమావేశంలో సోనియాగాంధీ, కెసివేణుగోపాల్, జైరాం రమేశ్,అధిరంజన్‌చౌదరి, అంబికాసోని,ముకుల్‌వాస్నిక్, టిఎస్ సింగ్ డియో కూడా తెలంగాణ అభ్యర్థుల ఎంపిక పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని ప్రచారం జరిగింది. వర్చువల్‌గా సమావేశంకు హాజరైన రాహుల్‌గాంధీ కూడా తెలంగాణ జాబితాపై ఆమోదం తెలిపినట్లు కాంగ్రెస్‌వర్గాలలో ప్రచారం జరిగింది. దీనితో తొమ్మిది పేర్లు తొలి జాబితాలో ఉంటాయని అంతా భావించారు.



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

# గొర్రెల స్కీమ్ పెద్ద స్కామ్

## యాదవులు కట్టిన డిడిలంతా వాపస్ తీసుకోండి

## శ్రీశైలం సొరంగం,బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

## రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్గొండ అర్బన్, మార్చి8, ప్రభాతవార్త:** శ్రీశైలం, సొరంగం,బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేయడమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.నల్గొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో రూ.50కోట్లతో నల్లగొండ కురంపల్లి రోడ్డు విస్తరణ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం సొరంగం, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేస్తేనే తన కల నెరవేరుతుందని అన్నారు.ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా జిల్లాలో త్రాగు,సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే రైతులు ఇప్పుడు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.మల్లన్న ప్రాజెక్టులకు లక్షలకోట్లు ఖర్చు చేశారని విమర్శించారు.కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో పెద్ద ఎత్తున దోపిడికి పాల్పడిందని ధ్వజమెత్తారు.దీంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అభివృద్ధికి నోచుకో లేదని,అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.కెసిఆర్ ఆంధ్రాలో రోజు ఇంటికి పోయి చాపల పులుసుతిని రాయలసీమను రత్నాలు సీమగా మారుస్తానని, జగన్ ఇంటికి వెళ్లి శ్రీశైలం నీటిని ఆంధ్రాకు తరలించుకుపోయే విధంగా చేశాడని విమర్శించారు.బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును కూడా పూర్తి చేసి నల్గొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మారుస్తానని పేర్కొన్నారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి8:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ ప్రజలకు సుఖ సంతోషాలను శాంతిని ప్రసాదించాలని ఆ గరళకంఠుణ్ణి సిఎం ప్రార్థించారు. శివరాత్రి ఉపవాస పూజలను భక్తి ప్రపత్తులతో నిర్వహిస్తున్న భక్తులందరికీ ఆ మహాదేవుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

# మార్చి 11న బిజెపి రెండో జాబితా?

**హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి లోకసభ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. ఈనెల 11వ తేదిన విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈనెల 10వ తేదిన ఢిల్లీలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. ఈ సమావేశంలో అభ్యర్థులను ఫైనల్ చేయనున్నారు. అయితే ఇప్పటికే తొమ్మిది మందితో కూడిన మొదటి జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 17 స్థానాలలో 8 స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. రెండో జాబితాలో ఆరు స్థానాలు, ఆ తరువాత మరో స్థానాలలో రెండు విడతలుగా జాబితాలను విడుదల చేసే అవకాశం ఉందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. అయితే ఈనెల 13వ తేదిన ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది.

# నగరం శిఖరంలో డబుల్ డెక్కర్ కారిడార్

## నేడు శంకుస్థాపన చేయనున్న సిఎం రేవంత్

## మలి దశలో దానిపై మెట్రో మార్గం నిర్మాణం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి8:** జంట నగరాలతో పాటు ఉత్తర తెలంగాణలోని ఐదు జిల్లాల ప్రజలు,వాహనాదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. జాతీయ రహదారి(ఎన్‌హెచ్)-44పై దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న వాహనదారుల కష్టాలకు చరమగీతం పాడేందుకు రూ.1,580 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 5.320 కిలో మీటర్ల మేర కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండ్లకోయ జంక్షన్ సమీపంలో శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎలిమినేటెడ్ కారిడార్‌పై తర్వాత మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ రకంగా నగరంలో తొలి డబుల్ డెక్కర్ కారిడార్‌కు నేడు నాంది ప్రస్థానం ప్రారంభం కానుంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి,నిర్మల్-ఆదిలాబాద్ మీదుగా సాగే ఎన్‌హెచ్-44పైన జంట నగరాల్లో విపరీతమైన వాహనరద్దీతో నగర ప్రజలు,ప్రయాణికులు నిత్యం పలు అవస్థలు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి గత పాలకులు చిత్తశుద్ధి చూపక పోగా,వ్యక్తిగత అహం,రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా భావించడంతో రక్షణ శాఖ నుంచి అనుమతులు సాధించలేకపోయారు. 2019లో మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన రేవంత్‌రెడ్డి ఆ మరుక్షణంనుంచే ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. సికింద్రాబాద్ ప్రాంతంలో రహదారుల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణశాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో రక్షణ శాఖ స్టాండింగ్ సభ్యునిగా ఉన్న రేవంత్‌రెడ్డి ఆ కమిటీ సమావేశాల్లోనూ కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విషయంలో ప్రజలు,వాహనదారుల ఇబ్బందులపై చర్చను కొనసాగించేవారు. కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రావడం, ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో ఈ అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.

# అడుగడుగున తనిఖీలు

>> బ్యారేజీని సందర్శించారు. ఇక్కడ ఏర్పడ్డ సిపిజిలు, బుంగలు, లీకేజీల ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లోపాలు ఎక్కడ జరిగాయి అవిసాంకేతిక లోపమా లేక నిర్మాణ లోపమా అని వారు పరిశీలించారు. అన్నారం బ్యారేజీలోని అన్ని ప్రాంతాలను అనువణువు పరిశీలించి అధ్యయనం చేశారు. మధ్యాహ్నం వరకు అన్నారం బ్యారేజీ వద్దనే ఉన్న నిపుణుల బృందం అక్కడ నుండి మూడవ బ్యారేజీ అయిన సుందిళ్ల బ్యారేజీని పరిశీలించారు. సుందిళ్ల బ్యారేజీలోని పియర్లను పరిశీలించారు. ఇక్కడ జరిగిన నిర్మాణ పనులను సాంకేతిక పనులను అనువణువు పరిశీలించి అధ్యాయనం చేశారు.

ఈ ఎన్డీఎస్ఏ నిపుణుల బృందం మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటిరోజు మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించగా అక్కడ 6,7,8 బ్లాకులు దెబ్బతిన్న కుంగిన ప్రాంతాలను పరిశీలించారు. బ్యారేజీ వద్ద ఆనకట్ట కుంగుబాటు ప్రభావం ఏమేరకు ఉందో నిపుణుల కమిటీ అధ్యాయనం చేసింది. అదేవిధంగా ప్రాజెక్టు దిగువకు వెళ్లిన నిపుణుల బృందం 7వ బ్లాక్‌లోని 19,20,21 పియర్ల కుంగుబాటుకు దారి తీసిన కారణాలను వారు సమగ్రంగా అధ్యాయనం చేశారు. ఈ సందర్భంగా బ్యారేజీకి ఏర్పడ్డ పగుళ్లను నిశితంగా పరిశీలించారు. రాఫ్ట్ దిగువన ఇసుక పూర్తిగా కొట్టుకపోయి ఖాళీ ప్రాంతం ఏర్పడి ఉండటాన్ని డ్యాం సేఫ్టీ నిపుణుల బృందం గమనించారు. మేడిగడ్డ బ్యారేజీ 6, 8 బ్లాకుల పియర్లలోను పగుళ్లు ఏమైనా ఉన్నాయా అని నిపుణుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బ్యారేజీ పరిస్థితిని బట్టి ఇక్కడ ఏమేరకు మరమ్మత్తులు చేయాలో ఏవిధంగా చేయాలో ఈ కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేయనున్నది.

**కొలతలు తీస్తు కారణాలు అన్వేషిస్తూ పరిశీలించిన నిపుణుల బృందం**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలో గత రెండు రోజుల నుండి జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటి నిపుణులు పరిశీలనలో క్షుణ్ణంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు బ్యారేజీలో కొలతలు తీస్తు పగుళ్లను సైతం కొలతలు తీసుకున్నారు. ఈ నిపుణుల కమిటీ ఇచ్చే నివేదిక రేపటి కాళేశ్వరం ప్రాజెక్టు భవితవ్యం తేలనున్నది. మూడు రోజుల కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీకి కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వం వహిస్తున్నారు.ఈ కమిటీలో మరో ఐదుగురు సభ్యులు ఉన్నారు వీరిలో సెంట్రల్ సాయిల్ అండ్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త యూసి విద్యార్థి, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్ర వేత్త ఆర్. పాటిల్, కేంద్ర జల సంఘం డైరక్టర్లు శివకుమార్ శర్మ, రాహూల్ కుమార్‌సింగ్ ఉన్నారు. అదేవిధంగా ఎన్‌డిఎస్‌ఏ టెక్నికల్ డైరక్టర్ అమితాబ్ మీనా, కమిటీ సభ్య కార్యదర్శిగా వ్యవహరించారు. ఈ కమిటి నాలుగు నెలల లోపు పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని ఎన్‌డిఎస్‌ఏ గడువు నిర్దేశించింది. మూడు బ్యారేజీలకు సంబంధించిన డిజైన్లు ఫిజికల్ మేథమేటికల్ మోడల్ స్టడీస్‌ను పరిశీలించాలని ఎన్‌డిఎస్‌ఏ కమిటికి స్పష్టం చేసింది. మూడు బ్యారేజీల విషయంలో తదుపరి చేపట్టాల్సిన కార్యచరణ తీసుకోవలసిన చర్యలను కమిటీ సిపారసు చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలను కూడ కమిటీ సూచించాల్సి ఉంటుంది. ఏది ఏమైన ఈ కమిటీ నివేదికపైన కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు ఆధారపడి ఉంది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:08/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 195237
2nd Prize Rs.7000/- 25319
3rd Prize Rs.3500/-
13697 62274 64992 65553 67534
76700 77403 79750 87411 88659
4th Prize Rs.200/-
0802 1003 1478 2330 3870 4957 8012
8917 9151 9870
5th Prize Rs.100/-
0002 0269 0849 3111 4071 4816 7349
7788 8219 9813
6th Prize Rs.50/-
0105 1871 3418 4675 6480 7840 9097
0262 1930 3476 4922 6586 7968 9099
0431 2087 3497 4982 6594 8261 9226
0681 2164 3587 4994 6726 8423 9391
0884 2175 3612 5254 6744 8502 9496
0901 2359 3742 5293 6857 8535 9567
0907 2369 3813 5348 6942 8571 9658
1050 2419 4045 5378 6999 8619 9868
1219 2768 4068 5412 7257 8712 9903
1247 2775 4189 5588 7323 8760 9915
1554 2848 4251 5663 7360 8932
1661 3089 4500 5821 7398 8933
1690 3128 4521 5838 7558 8958
1820 3261 4536 6210 7602 8959
1870 3379 4644 6370 7785 9088

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 766320
2nd Prize Rs.7000/- 99466
3rd Prize Rs.3500/-
00078 04329 26723 28664 35484
38532 59655 61537 83973 89729
4th Prize Rs.200/-
0269 1140 1181 2899 3899 4540 5837
8848 9137 9975
5th Prize Rs.100/-
0160 4185 5632 6446 6497 6993 7186
7466 7935 9365
6th Prize Rs.50/-
0009 1927 3003 4995 6241 8020 9402
0024 1930 3040 5111 6321 8111 9583
0085 2193 3140 5159 6456 8118 9617
0093 2198 3231 5275 6514 8277 9660
0175 2213 3274 5451 6524 8368 9670
0216 2395 3290 5535 7049 8453 9672
1041 2474 3339 5574 7068 8476 9766
1160 2477 3460 5655 7107 8545 9903
1363 2507 3561 5698 7219 8567 9936
1405 2750 3844 5708 7273 8584 9953
1531 2773 4108 5783 7279 9036
1532 2785 4167 5867 7415 9225
1727 2810 4397 5942 7660 9333
1816 2834 4786 5943 7866 9361
1908 2878 4878 6138 7974 9395

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:08/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 246100
2nd Prize Rs.7000/- 68446
3rd Prize Rs.3500/-
23895 25378 26851 28033 36838
37844 47272 78508 80940 89522
4th Prize Rs.200/-
1280 2035 2437 2961 3047 3974 4880
6909 7488 8790
5th Prize Rs.100/-
3001 3488 3776 5820 6599 6952 7334
7886 8343 9618
6th Prize Rs.50/-
0045 1432 2936 4438 6079 7382 8298
0046 1435 2999 4682 6187 7418 8408
0112 1447 3031 4737 6208 7461 8588
0185 1531 3037 5231 6664 7468 8599
0210 1700 3134 5276 6789 7596 8826
0220 1754 3227 5352 6875 7610 8850
0319 1989 3343 5605 6882 7656 8892
0408 2092 3423 5626 6958 7715 9164
0605 2195 3518 5748 7053 7728 9480
0659 2196 3703 5788 7079 7859 9849
0821 2326 3732 5827 7091 7864
1035 2736 4124 5907 7097 7921
1117 2801 4216 5940 7104 8035
1340 2818 4233 5962 7248 8130
1418 2851 4259 6073 7342 8265

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 331950
2nd Prize Rs.7000/- 00921
3rd Prize Rs.3500/-
23631 26013 36832 47434 49958
50050 65069 88307 88365 88547
4th Prize Rs.200/-
1158 1182 1383 1709 3112 3675 4577
5633 6694 9803
5th Prize Rs.100/-
0253 2315 2708 2843 3058 3710 4166
4520 5963 9218
6th Prize Rs.50/-
0046 1313 2832 4378 5900 7288 8687
0069 1424 2922 4443 5906 7513 8793
0293 1444 2933 4500 5961 7579 8850
0300 1450 2969 4692 6008 7593 8912
0351 1713 3114 4737 6024 7687 9246
0433 1716 3275 4805 6074 7791 9385
0526 1893 3309 4985 6364 7842 9514
0742 2060 3375 5025 6419 7888 9520
0788 2084 3494 5152 6454 7950 9599
0865 2172 3521 5270 6588 8046 9693
0949 2281 3794 5318 6616 8116
1098 2300 3856 5460 7079 8279
1208 2364 4110 5672 7091 8395
1247 2747 4165 5729 7267 8474
1276 2770 4224 5882 7269 8479

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:08/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 152328
2nd Prize Rs.7000/- 05771
3rd Prize Rs.3500/-
11103 20681 52619 54287 57775
62079 64610 86043 94881 96764
4th Prize Rs.200/-
1558 1966 2703 4204 4467 4980 5255
8748 9327 9994
5th Prize Rs.100/-
1130 1531 1606 2350 3744 6829 7120
7220 7477 9566
6th Prize Rs.50/-
0215 1795 3364 4982 6626 8425 9402
0223 1861 3368 5044 6655 8503 9440
0344 1866 3380 5483 6841 8528 9541
0452 1943 3435 5621 6929 8766 9619
0488 2027 3541 5749 7032 8813 9665
0539 2192 3613 5945 7336 8988 9691
0596 2234 3638 6012 7498 9080 9710
1123 2287 3777 6111 7628 9112 9825
1211 2406 3984 6275 7633 9115 9843
1240 3104 4002 6324 7643 9140 9947
1409 3168 4383 6326 7716 9142
1447 3178 4598 6469 7780 9153
1484 3189 4607 6563 7813 9188
1567 3190 4614 6568 8000 9341
1651 3355 4924 6571 8036 9372

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 583451
2nd Prize Rs.7000/- 38711
3rd Prize Rs.3500/-
15690 51238 76445 76546 86551
90635 91889 93291 95686 97510
4th Prize Rs.200/-
0068 3857 4874 5491 5907 6127 6131
6711 6816 7051
5th Prize Rs.100/-
1847 2617 4386 4433 4553 7429 7957
8213 8409 9039
6th Prize Rs.50/-
0038 1499 3591 5161 6521 7953 9141
0057 1723 3727 5176 6543 8010 9225
0302 1853 3795 5255 6586 8109 9256
0362 1945 3883 5283 6678 8114 9333
0455 2115 3886 5294 7115 8128 9406
0516 2285 3984 5311 7308 8380 9548
0630 2620 4099 5313 7424 8398 9688
0799 2627 4335 5387 7497 8537 9723
0901 2737 4379 5556 7643 8624 9751
0928 2842 4453 5662 7677 8783 9801
1044 2964 4485 5771 7692 8818
1081 2981 4603 6043 7731 8908
1143 3151 4660 6108 7812 8917
1172 3286 4864 6178 7848 9103
1377 3546 4966 6454 7929 9132

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:08/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 623284
2nd Prize Rs.7000/- 30854
3rd Prize Rs.3500/-
19640 25974 44800 49007 53105
58051 71978 72335 75292 82418
4th Prize Rs.200/-
0734 1073 2229 3081 3267 3829 5154
7920 8896 9207
5th Prize Rs.100/-
0034 0227 0998 2994 3166 4515 4761
6884 7085 7578
6th Prize Rs.50/-
0056 1865 3746 5240 6622 8017 9271
0162 2157 3870 5308 6624 8111 9284
0221 2192 3947 5580 6627 8226 9357
0388 2509 3963 5613 6911 8309 9421
0449 2584 4501 5831 7164 8392 9500
0483 2619 4520 5933 7415 8546 9769
0849 2762 4651 5937 7520 8557 9868
0956 2773 4755 6204 7523 8575 9940
1077 3233 4797 6344 7572 8600 9945
1254 3302 4847 6351 7589 8742 9951
1286 3353 5060 6377 7606 8951
1334 3409 5105 6390 7626 9033
1531 3460 5191 6408 7638 9203
1641 3620 5198 6500 7706 9218
1862 3699 5227 6537 7858 9249

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 494408
2nd Prize Rs.7000/- 61459
3rd Prize Rs.3500/-
04379 34980 46396 49568 50375
52275 55997 65900 69614 96916
4th Prize Rs.200/-
1710 2250 2305 3015 3049 3465 3624
5167 5511 6995
5th Prize Rs.100/-
2733 3266 5455 5650 6101 7767 7937
9313 9508 9538
6th Prize Rs.50/-
0021 1242 2829 4719 6304 7777 9044
0194 1329 2944 4737 6311 7980 9053
0281 1340 3185 4770 6561 8038 9168
0322 1396 3304 4789 6595 8066 9200
0347 1559 3411 4949 6687 8106 9277
0568 1666 3444 5009 6765 8209 9299
0811 1679 3461 5015 6927 8278 9346
0926 1784 3555 5043 6974 8366 9517
0941 1822 3562 5106 7114 8424 9790
0946 1926 3626 5254 7214 8445 9830
1043 2204 3953 5362 7218 8552
1087 2505 4179 5378 7275 8646
1172 2511 4425 5949 7504 8768
1192 2565 4487 6104 7562 8850
1203 2707 4516 6242 7565 8910

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:08/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 926734
2nd Prize Rs.7000/- 68765
3rd Prize Rs.3500/-
05385 17534 23549 46690 49979
51068 54322 58609 90528 93506
4th Prize Rs.200/-
2199 3074 3232 4250 4631 5517 7487
7700 8255 8258
5th Prize Rs.100/-
1305 1755 1824 1983 1986 3310 3864
4003 7829 9486
6th Prize Rs.50/-
0064 1783 3552 4957 6179 7315 8649
0107 1788 3624 5029 6197 7372 8825
0145 1854 3759 5167 6219 7430 8988
0348 1914 4019 5285 6364 7516 9032
0549 2019 4097 5286 6367 7658 9188
0669 2021 4233 5295 6569 7697 9392
0694 2080 4281 5327 6770 7960 9428
0833 2214 4464 5376 6821 7985 9603
0994 2325 4552 5439 6836 8183 9702
1264 2337 4634 5545 6882 8383 9939
1371 2408 4642 5565 6948 8487
1390 2509 4702 5737 7037 8488
1406 2564 4882 5870 7093 8514
1654 3155 4892 6101 7287 8524
1701 3475 4913 6166 7292 8550

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 452859
2nd Prize Rs.7000/- 78252
3rd Prize Rs.3500/-
10188 24321 26660 39400 49234
52324 72732 88465 88700 97622
4th Prize Rs.200/-
1326 2115 2208 3365 5216 6238 6425
7156 8790 9927
5th Prize Rs.100/-
0055 0240 3199 3322 4103 4601 5283
5508 6857 8913
6th Prize Rs.50/-
0371 1992 3289 4715 5517 6961 9044
0493 2050 3483 4740 5519 7246 9280
0503 2072 3525 4805 5640 7295 9357
0621 2105 3530 4836 5643 7540 9438
0870 2321 3549 4896 5758 7580 9497
0982 2349 3791 4906 5765 7873 9596
1020 2395 3826 4915 5856 8141 9602
1081 2526 3889 4947 5918 8210 9713
1088 2541 4010 5048 5953 8313 9773
1113 2770 4039 5241 6278 8473 9976
1177 2875 4177 5303 6476 8646
1189 2887 4212 5369 6556 8656
1217 2960 4289 5455 6634 8703
1331 3131 4331 5474 6678 8760
1669 3276 4414 5506 6871 8868

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:08/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 449147
2nd Prize Rs.7000/- 51243
3rd Prize Rs.3500/-
16722 27565 38572 49398 49765
51639 62663 73129 84304 95230
4th Prize Rs.200/-
0626 3106 3293 3685 5844 7093 7382
7956 8714 9834
5th Prize Rs.100/-
0997 1739 2169 2706 2938 3269 4856
5534 6777 8576
6th Prize Rs.50/-
0355 1712 3038 4536 5711 7404 9086
0469 1834 3064 4591 5988 7442 9102
0490 1846 3462 4741 6012 7730 9175
0542 1899 3724 4813 6212 7841 9233
0605 1973 4059 4936 6320 7983 9344
0617 2007 4082 5096 6539 8061 9357
0743 2040 4119 5130 6544 8236 9510
0763 2414 4151 5174 6583 8299 9698
0852 2455 4182 5200 6765 8353 9768
1042 2523 4213 5225 6785 8623 9790
1054 2555 4318 5241 6812 8750
1083 2736 4390 5248 6829 8765
1334 2786 4466 5381 6831 8772
1430 2840 4470 5558 7019 8987
1543 2926 4509 5675 7400 9050

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 126633
2nd Prize Rs.7000/- 59894
3rd Prize Rs.3500/-
15535 26486 37398 48238 59434
61824 72325 72782 83972 94802
4th Prize Rs.200/-
0670 2158 4312 4487 5474 7127 9411
9591 9607 9818
5th Prize Rs.100/-
1226 4391 4407 5362 5545 5998 6918
7214 8163 8383
6th Prize Rs.50/-
0212 1857 3804 5237 6232 7449 8705
0261 1879 3891 5287 6345 7475 9080
0599 2193 3979 5324 6429 7675 9133
0620 2490 3983 5451 6462 7730 9183
0624 2518 4009 5470 6573 7762 9413
0761 2560 4105 5524 6587 7824 9445
0885 2642 4145 5658 6637 7861 9460
0984 2682 4320 5719 6842 7930 9521
1103 2729 4325 5730 7148 7981 9666
1315 2966 4564 5798 7151 8105 9696
1402 3079 4656 5901 7173 8194
1411 3164 4711 5959 7247 8212
1565 3448 4797 5975 7285 8338
1679 3590 4851 6034 7297 8381
1709 3656 4879 6191 7432 8442

## వారం - వర్జ్యం

**తేది: 09-03-2024,శనివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
చతుర్దశి సా 6:18 , ధనిష్ఠ ఉ 7:54
శతభిషా తె 4:56 వ,మ 02:13 -3:37,
దు:ఉ 06:29 - 08:05,
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ. 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:**కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. బహుమతులు అందుకుంటారు.

**వృషభ:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న, అవసరానికి డబ్బు అందుతుంది.

**మిథునం:**పనులు నిదానంగా సాగుతాయి. దూరప్రయాణాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** పాత బాకీలు వసూలవుతాయి. నూతన ఉద్యోగాలలో ప్రోత్సహం లభిస్తుంది.

**సింహం:** ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.నూతన విద్యావకాశాలు పొందుతారు.

**కన్య:** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**తుల :** ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తొలగును. ఆర్థిక లావాదేవీలు అనుకూలం.

**వృశ్చికం:**వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.సోదరులు కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం :**ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.విందు, వినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు.

**కుంభం:**ప్రముఖులతో పరిచయాలుపెరుగుతాయి.రాజకీయ పైరవీలు లభిస్తాయి .

**మీనం :**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కాం, హైదరాబాద్

# గ్రూప్-2, 3లో పోస్టులు పెరిగే అవకాశం

## వచ్చే యేడాది జరిగే పదవీవిరమణతో ఏర్పడనున్న ఖాళీలు

### పోస్టులను గత నోటిఫికేషన్‌లో చేర్చుతారా?

### కొత్త నోటిఫికేషన్ ఇస్తారా? : తర్జన భర్జనలో రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్- 2, 3 పోస్టుల వివరాలను ప్రభుత్వం సేకరిస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు లేఖలు రాశారు. 2022 ఆగస్టు 30 వరకు గుర్తించిన ఖాళీలను గతంలో గుర్తించారు. వాటికి సంబంధించిన ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్-2, 3 నోటిఫికేషన్లను గత ఏడాదిలోనే జారీ చేశారు. అయితే ఇప్పుడు గత ఏడాది గుర్తించిన 2022 ఆగస్టు 30 తరువాత ఖాళీలను గుర్తించాలని.. అలాగే.. వచ్చే ఏడాది పదవీ విరమణ పొందే పోస్టుల వివరాలను కూడా సేకరించాలని శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. వాటితోపాటు మంజూరై.. గత ఏడాదిగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను కూడా సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ వివరాలను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ప్రభుత్వానికి అందించాలని కోరారు. గత ఏడాదిలో గ్రూప్-2లో 783 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అయితే ఎన్నికల కంటే ముందు మాజీ మంత్రి కేటీఆర్ కొందరు నిరుద్యోగులతో సమావేశాలను నిర్వహించారు. ఆ సందర్భంగా గ్రూప్-2 పోస్టులను పెంచాలని నిరుద్యోగులు కోరారు. దీంతో గ్రూప్-2లో సుమారు 1000 పోస్టుల వరకు ఖాళీలు ఉన్నాయని వాటిలో ఇప్పటికే 783 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేశామని.. ఎన్నికలు పూర్తయిన తరువాత వాటి గురించి ఎలా చేయాలా? అనేది ఆలోచిస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సుమారు 260కి పైగా పోస్టులు అదనంగా చేరనున్నాయి. వాటితోపాటు గ్రూప్-3కి సంబంధించిన పోస్టుల్లో కూడా మరో 200కిపైగా పోస్టులు పెరిగే అవకాశం ఉండనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే గత ఏడాది 1388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేశారు.

పెరగనున్న గ్రూప్-2, 3 పోస్టుల వివరాలను పాత నోటిఫికేషన్లలో చేర్చాలా? లేకపోతే.. వాటి భర్తీకి వేరేగా నోటిఫికేషన్‌ను జారీ చేయాలా? అనే తర్జన భర్జనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకోసం ఆగస్టు 7, 8 తేదిల్లో పరీక్షలను నిర్వహించనున్నట్టు.. అలాగే 1388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి నవంబర్ 17, 18 తేదిల్లో పరీక్షలను నిర్వహించాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) తేదిలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాత నోటిఫికేషన్లకు అదనంగా పోస్టులను చేర్చాలా? కొత్తగా నోటిఫికేషన్‌ను వచ్చే ఏడాది జారీ చేయాలా? అనే అంశాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

# మా పోరాట ఫలితమే

# గ్యాస్ ధరల తగ్గింపు: సునీతారావు

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం వంటగ్యాస్ తగ్గింపు కాంగ్రెస్ పోరాటఫలితమే అని టిపిసిసి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలిసునీతారావు అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా మహిళలు అడ్డుకోవాలని కోరారు. ఎన్నికలలో మహిళ ఓట్లు వేయించుకోవడానికి కుట్రతో ధరలుతగ్గించారనిమళ్ళీ అధికారంలోకి వస్తే మరింత ఎక్కువధరలు పెంచుతారని ఆమె హెచ్చరించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్‌గాంధీనేతృత్వంలో ఏర్పాటు ఖాయమని సామాజిక న్యాయం కల సాకారం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు. మా పోరాటంతో గ్యాస్ ధరలు తగ్గడం హర్షణీయం అని ఆమె తెలిపారు. కేంద్రప్రభుత్వం వందరూపాయలు గ్యాస్ ధరను తగ్గించింది.

# పత్తి ధరల్లో కోత

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి ధరల్లో కోత పడుతోంది. కొందరు దళారులు, మిల్లర్ల వలలో పత్తి రైతులు దోపిడీకి గురవుతున్నారు. జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో కుమ్మకైన దళారులు రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. తక్షణ చెల్లింపుల పేరుతో తక్కువ ధరలకు కొనుగోలు చేసి తమ జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరుగా మిల్లులకు తీసుకెళితే చెల్లింపులు జాప్యం అవుతుండటంతో డబ్బులు అవసరమైన రైతులు విధిలేక దళారులకు పత్తిని అమ్ముకుంటున్నారు. జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని విక్రయించిన రైతులకు రెండు వారాల వరకూ బిల్లులు చెల్లించడం లేదు. సీసీఐ ద్వారా క్వింటాలుకు 7,020 రూపాయల చొప్పున మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ తేమ శాతంలో తేడాలు చూపుతూ మద్దతు ధరల్లో కోత పెడుతున్నట్లు పలవురు చెబుతున్నారు. అది కూడా దాదాపు పది రోజుల వరకూ సమయం పడుతున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని మిల్లుల వద్ద పాగా వేసిన దళారీలు తక్షణమే నగదు చెల్లిస్తామంటూ రైతులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. వెంటనే నగదు ఇస్తున్నామని చెప్పి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా క్వింటాలుకు 6 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. అయితే రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన పత్తిని మిల్లుల వద్ద 7,020 రూపాయలు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## మహిళలు అన్ని రంగాల్లో తమ శక్తి చాటుతున్నారు

### ఎపి డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు అన్ని రంగాల్లోను శక్తి చాటుతున్నారని డిజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. డీఆర్‌డీవో, ఇస్రో వంటి కీలక సంస్థల్లో ప్రాజెక్టు డైరెక్టర్‌లుగా రాణిస్తున్నారన్నారు. అత్యంత శక్తివంతమైన రీతిలో నేర నియంత్రణ చేయగలిగే రీతిలో మహిళా పోలీసులున్నారన్నారు. స్త్రీల రక్షణ, భద్రతకు పోలీసు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డీజీపీ కార్యాల యంలోని ఉన్నతాధికారిణిలతో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో తమకంటూ ఓ ప్రత్యేకతను చాటు కుంటున్నారన్నారు. మహిళ రక్షణలో భాగంగా దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 1.30కోట్ల మం దికిపైగా అందులో నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ప్రధాన కార్యాలయంలో జెఏవోగా విధులు నిర్వర్తిస్తూ ఆరుసార్లు హిమలయ పర్వతాలను అధి రోహిం చిన పద్మావతిని అభినందించారు.

# శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

## తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా శివరాత్రి వేడుకలు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త నెట్‌వర్క్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని తెలుగు రాష్ట్రాల్లో శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే ముక్కంటి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. శివరాత్రి శోభతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ ఆలయాల్లో భోళాశంకరుడి దర్శనానికి మూడు నుంచి ఆరు గంటల సమయం పట్టింది. శ్రీకాళహస్తి, శ్రీశైలం, కోటిపల్లి, ద్రాక్షారామం, కోటప్పకొండ, వేములవాడ, కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వర ఆలయం, కీసర రామలింగేశ్వరస్వామి ఆలయం, కాళేశ్వరం, చెర్వుగట్టు లింగమంతుల ఆలయం, వెయ్యి స్తంభాల గుడి తదితర ఆలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే ముక్కంటి దర్శనం కోసం బారులు తీరి నిలబడ్డారు, శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి.







శివరాత్రి సందర్భంగా శుక్రవారం వరంగల్‌లోని వేయిస్తంభాల గుడిలో రుద్రేశ్వరస్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంథనిలో శివపూజలో మంత్రి శ్రీధర్‌బాబు, వేములవాడలోని శ్రీరాజరాజేశ్వ దేవస్థానంలో భక్తుల రద్దీ

గోదావరి, కృష్ణ నదీతీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు తరలివెళ్లారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత నుంచే భక్తులను దర్శనానికి అనుమతి ఇచ్చారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీశైలంలో పాగాలంకరణ, కల్యాణోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం లోని వరంగల్‌లో వెయ్యి స్తంభాల గుడిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 17 ఏళ్ల తరువాత పునర్నిర్మించిన వేయి స్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. విద్యుత్ దీపాలతో అలంకరించడంతో వెయ్యి స్తంభాల గుడి ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఇక్కడి సిద్ధేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వరసామి అలయాలకు భక్తులు పోటెత్తారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం రాజన్నకు పట్టు వస్త్రాలను సమర్పించింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్సవాల్లో పాల్గొని ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను బహుకరించారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర సామి ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు. అభిషేకాలు నిర్వహించారు. భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేసి కాళేశ్వరుడిని దర్శించుకున్నారు. గోదారిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్గొండలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మారేడు దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళ్ల చెర్వు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో, వాడపల్లి అగస్త్యేశ్వర సామి ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌కు సమీపంలో కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ గుట్టపై 108 శివలింగాలు ఉండటంతో భక్తులు ఆయా లింగాల వద్ద అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో అనుబంధంగా కొనసాగుతున్న శ్రీశ్రీ పర్వతవర్థిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని..

# పల్లె దవాఖాన వైద్యుల ఆందోళన బాట

### మూడు నెలలుగా వేతనాలు లేవని ఆందోళన

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వ పల్లె దవాఖానా వైద్యులు ఆందోళన బాట పట్టారు. దీనిపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు కోఠిలోని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, ఎన్‌హెచ్‌ఎం కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినప్పటికీ ఫలితం లేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పల్లె ప్రభుత్వ దవాఖానా వైద్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1200 మంది పల్లె దవాఖానాల్లో పని చేస్తున్న వైద్యులకు వేతనాలు రావడం లేదని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్‌ఎంపి వ్యవస్థను నిర్మూలించేందుకు పల్లె దవాఖానాలలో వైద్యులుగా తమను నియమించిందని పేర్కొన్నారు. గ్రామాలలో అనేక అవస్తలు పడుతున్నప్పటికీ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామనీ, కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం కలిపి తమకు వేతనాలు చెల్లిస్తున్నారని వెల్లడించారు. కేంద్రం నుంచి నిధులు రాలేదన్న సాకుతో రాష్ట్ర ప్రభుత్వం తమకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే వేతనాలకు సంబంధించిన నిధులు విడుదల చేయాలనీ, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

## 'భీమా'చిత్రం విజయవంతం కావాలి

### శ్రీవారి దర్శనంలో సినీనటుడు గోపీచంద్

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తాను నటించిన భీమా చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రేక్షకులు ,అన్నివర్గాల వారికి నచ్చేలా ఈ చిత్రం నిర్మించామని సినీనటుడు గోపీచంద్ తెలిపారు. ఈ చిత్రం విజయవంతం కావాలని కోరుతూ శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో నటుడు గోపీచంద్, చిత్రం యూనిట్ బృందం తిరుమలకుచేరుకుని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకు న్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అదికారులు వీరికి దర్శనం ఏర్పాట్లుచేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన నటుడు గోపీచంద్‌తో కరచాలనం చేయడానికి, సెల్ఫీలు దిగేందుకు భక్తులు,అభిమానులు ఆసక్తిచూపారు. మహాశివరాత్రి పర్వదినాన దేవదేవుడు శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గోపీచంద్‌తోబాటు చిత్రం దర్శకుడు హర్ష ఉన్నాడు.



# ఏడుకొండల్లో 'ఓం శివోహం' నామస్మరణ

### మహాశివరాత్రిపర్వదినాన క్షేత్రపాలకుడికి విశేష అభిషేకాలు



**తిరుమల,మార్చి 8ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో క్షేత్రపాలకుడుగా రుద్రుడు పూజలందు కుంటున్నాడు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన తిరుమలలో గోగర్భమ్ సమీపంలోని క్షేత్రపాలకుడు రుద్రునికి విశేష అభిషేకాలు, పూజలు, నైవేద్యం సమర్పణ చేస్తారు. శుక్రవారం ఉదయం టిటిడి తిరుమల ఆలయ అర్చకులు, తిరుమల స్థానికులు పెద్దసంఖ్యలో రుద్రునికి పాలు,పెరుగు, చందనం,పన్నీరు, తేనె, విబూది ,కొబ్బరినీళ్ళు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. నిత్యం గోవిందనామంతో మారుమోగే తిరుమల గోగర్భండ్యామ్ పరిసరాలు ఒక్కరోజు "ఓమ్‌శివోహం…నమఃశ్శివాయ"నామంతో మిన్నంటాయి.

## బృహదీశ్వరస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో శైవాయం బృహదీశ్వరస్వామి ఆలయ కలశస్థాపన, కుంబాభిషేకం వేడుకగా జరిపించారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ బృహదీశ్వర స్వామి ఆలయం నిర్మించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. శ్రీవాణిట్రస్ట్ నిదులతో నిర్మితమైన ఈ ఆలయంలో శుక్రవారం ఉదయం దైవానుజ్ఞ, గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యారాధన చేపట్టారు. అనంతరం రుత్విక్‌వరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణం, పర్యజ్ఞీకరణ, శిఖరానికి క్షీరాదివాసం. జలాధివాసం, ధాన్యాధివాసం, శయ్యాదివాసం,నవరత్న, ధాతున్యాసాలుచేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తిహోం, మూలమంత్ర హోమం,కళాహోమాలు, శాంతి హోమాలు నిర్వహించారు. మహాపూర్ణహుతి, కుంబాభిషేకాలు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, సిఎఒ శేషశైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకే నియామకాలు

### పకడ్బందీగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్.. ట్రిబ్ అధికారులు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల నియామకాలలో ఎలాంటి గందరగోళం జరగలేదని.. ప్రభుత్వం నిబంధనల మేరకే నియామకాలు చేపట్టామని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల నియామకాల బోర్డు(ట్రిబ్) అధికారులు తెలిపారు. పారదర్శకంగా నిర్వహించిన పరీక్ష విధానంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. 2018లో గత ప్రభుత్వం రిలింగ్విష్‌మెంట్ పద్ధతిని తొలగించారని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వెయిటింగ్ మరియు రెండవ జాబిత పద్ధతిని 1998లోనే రద్దు చేశారని తెలిపారు. నిజానిజాలు తెలియకుండా పత్రికలో వచ్చిన వార్తా కథనం వాస్తవం కాదన్నారు.

అభ్యర్థులు అవాస్తవాలను నమ్మవద్దని సూచించారు. గత ఏడాది 9210 పోస్టులకు 9 నోటిఫికేషన్లను జారీ చేయగా ఆగస్టులో అన్ని పోసుట్లకు సీబీటీ విధానంలో పరీక్షలు నిర్వహించి ఫలితాలను ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఫలితాలను ప్రకటించినట్టు అధికారులు తెలిపారు. ఏ ఒక్క పోస్టు కూడా అనర్హులకు ఇవ్వకూడదన్న దృడ సంకల్పంతో పనిచేస్తున్నట్టు ట్రిబ్ అధికారులు తెలిపారు.

విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో త్వరగా నియామకాలు పూర్తి చేయాలనే ఉద్దేశంతో 200 మంది సిబ్బందితో రాత్రింబవళ్లు చాలా పకడ్బందీగా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించినట్టు ట్రిబ్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కూరగాయలకు ఇతర రాష్ట్రాలే దిక్కు

### యుపి మిర్చి, జైపూర్ టమోట, మహారాష్ట్ర క్యాలీఫ్లవర్

### ఉద్యాన శాఖ వైఫల్యం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** తెలంగాణలో వినియోగించే కూరగాయలకు సంబంధించి ఉద్యాన శాఖ వైఫల్యంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి న దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కూరగాయల సాగు చేసేందుకు ప్రోత్సాహం లేక, తగిన సమాచారం, సలహాలు ఇచ్చేవారు లేక వాటి సాగు పట్ల రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చివరకు పచ్చిమిర్చికి కూడా ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి న అగత్యం ఏర్పడింది. ఫలితంగా పంటలు అధికంగా పండే తెలంగాణలో ప్రస్తుతం కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్, రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్ నుండి పచ్చిమిర్చి తెలంగాణ రాష్ట్రంలోకి వస్తోంది. శ్రీలంకలో సంక్షోభం కారణంగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆ దేశానికి టమోటాలు, ఇతర కూరగాయలు సరఫరా అవుతుండడంతో తెలంగాణలో కూరగాయల ధరలు భారీగా పెరిగినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్‌లోని సంబాల్ మార్కెట్ నుండి పచ్చిమిర్చి, మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్ హైదరాదాబాద్‌తో సహా తెలంగాణలోని పలు పట్టణాలకు వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఇక క్యాబేజీ విషయానికి వస్తే అన్ని రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు 1,650 క్వింటాళ్లు వస్తోంది. ఇటువంటి కూరగాయలను తెలంగాణలోనే పండించే అవకాశం ఉన్నా ఉద్యాన శాఖ నిర్లక్ష్యం కారణంగా ఇతర రాష్ట్రాలే దిక్కవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# వార్త

ప్రజలను ప్రేమించలేనివాడు
ఎన్నటికీ దేశభక్తుడు కాడు, కాలేడు.

-ప్రకాశం పంతులు

# కప్పదాట్లతో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకం

**కేవలం అధికారంకోసమే పార్టీమార్చే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. రేపు పార్టీకి అధికారం రాకపోతేదుర్భిణీ పెట్టి వెతికినా కన్పించకుండాపోతారు. అధికారాన్ని వెతుక్కుంటూపోతారు. పదవిలేకుండా ఒక్కరోజు కూడా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలోఉంటే కొంతమేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చని కొందరు, వ్యాపారాల రక్షణ, విస్తరణకోసం మరికొందరు, వీరందరి కంటే పైరవీలతో లాభపడాలనే దురాశతో ఇంకొందరు నేతలు ఈ ఫిరాయింపులవైపు అడుగులు వేస్తున్నారు. అలాంటివారు పెరిగిపోతున్నారు. ఇదేదో విమర్శల కోసమో,కించపరిచేందుకో రాయడంలేదు. జరిగిన, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమిది. ఇప్పటికైనా నేతలు మనసు పెట్టిఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం.**

**దామెర్ల సాయిబాబ**

'ఎప్పుడు సంపద గలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్, దెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ అన్నాడు ఏనాడో సుమతీ శతకకారుడు. ఆనాటి కాల, మాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉందేమోకానీ దాన్ని దృష్టిలో ఉంచుకొని సుమతీ శతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు ఇది అద్దం పడుతున్నది.అదేమి దురదృష్టమో ఏమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకు ముందు తాము చేసిన వాగ్దానాలు ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చివేస్తున్నారు. చొక్కాలు మార్చినంత సులభంగా మార్చగలుగుతున్నారు. రాను రాను ఈ సంస్కృతి పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. పార్టీల ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్నో చట్టాలు చేసినా, మరెన్నో నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి లోపాయికారీగా, పార్టీపరంగా ఎన్నో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు చెప్పుకుంటున్నా ఫలితం లేకుండాపోతున్నది. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆసరాగా తీసుకొని నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి పార్టీ ఫిరాయింపులు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వీరు,వారూ అని పేరు పెట్టి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ ఒకనాడు ఉత్తరభారతంలో ఆయారాం,గాయారాంల సంప్రదాయం జోరుగా ఉండేది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌ను ఇందుకు ఉదహరించవచ్చు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పట్టభద్రులైన నితీశ్ కొన్ని రోజులు ఆరాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డులో ఉద్యోగం చేసి రాజకీయాల్లోకి వచ్చారు. రామ్ మనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ వంటి ప్రముఖ నేతల అనుచరుడుగా నైతిక విలువలతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో పదవులు అధిష్టించారు. బీహార్ ముఖ్యమంత్రిగా రెండువేల సంవత్సరంలో మొదటిసారిగా ఎన్నికయ్యారు. కానీ మొత్తం బీహార్ సభలో ఉన్న మూడువందల ఇరవై నాలుగు మందిలో ఆయనకు ఆనాటి బలం నూటయాభై ఒక్కమంది మాత్రమే ఉండడంతో కేవలం ఏడు రోజుల్లోనే బలం నిరూపించలేక ముఖ్యమంత్రి పదవిని వదులుకోవలసి వచ్చింది.ఆ తర్వాత 2010 నుంచి ఎన్నోసార్లు ఆటుపోట్లు ఎదుర్కొంటూ కప్పదాట్లకు పాల్పడుతూ మొత్తం మీద ఇప్పుడు ఆయన తొమ్మిదోసారి బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇక ఉత్తర భారతదేశంలో ఇలా చెప్పుకుంటూపోతే ఎందరో ఉన్నారు. ఏదో కొన్ని సందర్భాల్లో అయితే ఈ పార్టీ మార్పిడిని అర్థం చేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపుల వల్ల అధికారం నిలబెట్టుకోవడమో, లేక అధికారాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలా అని న్యాయం, ధర్మంగా అది నైతికంగా సరైందని చెప్పడం లేదు. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాట తప్పినా, బాట తప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు, వైవాహికములందు, ప్రాణవిత్త మానభంగమందు, జకిత గోకులాగ్ర జన్మరక్షణమందు బొంకవచ్చు, నఘము పొంద దధిప'.అన్న రాక్షస గురువు శుక్రాచార్యుని సూక్తిని ఆచరించవచ్చు. అలాంటి ఆపద సమయంలో గీతదాటినా అర్థం చేసుకోవచ్చు. కానీ దేశంలో కేవలం అధికారం కోసమే ఈఫిరాయింపులు జరుగుతున్నాయనేది కాదనలేని వాస్తవం.తెలుగురాష్ట్రాల్లో కూడా జరుగుతున్న కప్పదాట్లు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఈ సంస్కృతి రాజకీయాల్లో వికృత రూపం దాలుస్తున్నది. అంతకుముందు లేదని చెప్పడంలేదు. ఆనాడు కూడా అంతోఇంతో ఈ కప్పదాట్లు ఉండేవి. గతంలో అంత సులభంగా పార్టీ మార్చేవారు కాదు. ముందు, వెనుక ఎంతో ఆలోచించేవారు. ముఖ్యంగా

## ఒక్క మాట

తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకు ఎలా జవాబు చెప్పుకోవాలోననే జంకుఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీ మారే నేతలు సిద్ధాంతాల పరంగా విభేదించి పార్టీని వదిలివెళ్లి మరో పార్టీలో చేరేవారు. గతంలో ఉన్నపార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలో చేరి ఆపార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తీర్పుకోరేవారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అవతరణ తర్వాత ఈ ఫిరాయింపుల సంప్రదాయం కొంత పెరిగిందని చెప్పొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. అందరి ఊహలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అందులోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఆతర్వాత తెలుగు దేశంపార్టీ అధికారంలోకి రావడంతో ఫిరాయింపులు జోరందుకున్నాయి. తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీ అని తీవ్ర పదజాలాలతో విమర్శించిన పెద్దలెందరో తెలుగుదేశం గూటిలోకి చేరుకున్నారు. తలదూర్చే సందు దొరికితే గుడారమంతా ఆక్రమించుకున్నట్లుగా పార్టీలో ఆదిలో ఉన్నవారి కంటే ఈ ఫిరాయింపుదారులదే పార్టీ అన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ఆవిర్భావం తర్వాత ఫిరాయింపులు కొనసాగాయని చెప్పొచ్చు. కానీ టిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు పార్టీని స్థాపించినప్పుడు తెలుగు దేశం పార్టీ ద్వారా లభించిన డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి ఆయన అభిమానులు ఓట్లు వేసిన ప్రజలతో చర్చించి (టిఆర్ఎస్)బిఆర్ఎస్ జెండా పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయన రాజకీయ జీవితమంతా నేటికీ బిఆర్ఎస్‌తోనే. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ కప్పదాట్లను పెద్దఎత్తున ప్రోత్సహించింది. రకరకాల ఆశలు చూపి బిఆర్ఎస్ తరపున గెలిచిన శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను తమ పార్టీకండువ కప్పి సత్కరించింది.ఒక దశలో టిఆర్ఎస్‌లో ఎవరైనా మిగులుతారా అనే పరిస్థితి ఏర్పడింది.అలాంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా మొక్కవోని ధైర్యంతో తాను పార్టీలో ఉండటమే కాదు పార్టీని బతికించుకునేందుకు, లక్ష్యం సాధించేందుకు ప్రాణాన్నికూడా పణంగాపెట్టారు. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా చరిత్రకెక్కారు. కానీ ఆయనకూడా అధికారానికి వచ్చిన పిదప కప్పదాట్లనుప్రోత్సహించారు.ఎప్పుడూ బెల్లంచుట్టూ వాలే ఈగల్లాగా అధికారం ఎక్కడుంటే అక్కడ చేరుకునేవారు ఉండనే ఉంటారు.టిడిపి, కాంగ్రెస్ నుంచి గెలిచిన వారిలో కొందరిని టిఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారు. రెండోసారి ముఖ్యమంత్రిగా తిరుగులేని మెజార్టీతో గెలిచినా మళ్లీ ఫిరాయింపులనుప్రోత్సహించారు. మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ పరాయజం పాలైన తర్వాత బిఆర్ఎస్ నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయింపులు ప్రారంభమయ్యాయనే చెప్పొచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరింత అగమ్యగోచరంగా ఉంది. ఎవరు ఏ పార్టీలోకి ఎప్పుడు మారుతారో అర్థంకాని అయోమయం నెలకొంటున్నది. నిన్నమొన్నటివరకు వైఎస్సార్‌సిపి నేత జగన్మోహన్‌రెడ్డికి మించిన నేత లేదని పొగడ్తలతోముంచెత్తి, ప్రతిపక్ష పార్టీ నేతను ఇష్టానుసారంగా పత్రికల్లో రాయలేని, రాయరాని భాషలో బూతులు తిట్టిన పెద్దలే తెల్లవారే సరికి తెలుగుదేశం కండువ కప్పుకుంటున్నారు.తెలుగుదేశం నుంచి కొందరు నేతలు అటువైపు దూకేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.మరికొందరి నేతల వ్యవహారాల శైలి విచిత్రంగా ఉంది. వైఎస్సార్‌సిపి కూడా కప్పదాట్లను ప్రోత్సహించిందనే చెప్పొచ్చు.అంతరంగికులుగా ఉన్న నాయకులు కూడా ఏమో ఏ పరిస్థితి వస్తుందో అంటూ ప్రత్యర్థిపార్టీలో చేతిగుడ్డ వేసి రిజర్వు చేసుకునే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇదేదో విమర్శల కోసం రాయడం లేదు. పార్టీల్లో జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నం ఇది. టిక్కెట్లు రాకనో, పదవులు దక్కకనో ఇతర పార్టీల నుంచి వచ్చేవారి విషయంఈ పార్టీఆపార్టీ అనికాదు అందరూ ఆలోచించాల్సిన సమయం. కేవలం అధికారంకోసమే పార్టీమార్చే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. రేపు పార్టీకి అధికారం రాకపోతేదుర్భిణి పెట్టి వెతికినా కన్పించకుండాపోతారు. అధికారాన్ని వెతుక్కుంటూపోతారు. పదవిలేకుండా ఒక్కరోజు కూడా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలోఉంటే కొంతమేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చని కొందరు, వ్యాపారాల రక్షణ, విస్తరణకోసం మరికొందరు,వీరందరి కంటే పైరవీలతో లాభపడాలనే దురాశతో ఇంకొందరు నేతలు ఈ ఫిరాయింపులవైపు అడుగులు వేస్తున్నారు. అలాంటివారు పెరిగిపోతున్నారు. ఇదేదో విమర్శల కోసమో,కించపరిచేందుకో రాయడంలేదు. జరిగిన,జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమిది. ఇప్పటికైనా నేతలు మనసు పెట్టిఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం. ●

# రైతుల జీవితాలతో ఆటలాడొద్దు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు సామెతగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒకశాపంగా పరిణమించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశవ్యాప్తంగా అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఈరోజు, ఆరోజు అని కాదు. దేశంలో ప్రతిరోజూ ఒక్కో దగ్గర రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చి రైతులు ఒకరేమిటి అందరి పరిస్థితి అలానే ఉంది. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, వారి అభ్యున్నతే తమ లక్ష్యమని పాలకులు ఎంత గట్టిగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోట్లాది మంది ప్రజల ఆకలి తీర్చే అన్నదాతలే ఇలా మరణించడం ఆందోళన కలిగించే అంశం. ఒకపక్క ప్రకృతి బీభత్సాలు, మరోక పక్క తోటిమానవుడు చేస్తున్న దగా, దోపిడీలతో రైతు కుంగిపోతున్నాడు. అవగాహన లేకుండా పాలకులు ప్రవేశపెడుతున్న విధానాలు కూడా రైతులను కోలుకోలేకుండా చేస్తున్నాయి. విత్తే దగ్గర నుండి విక్రయించే వరకు రైతులు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీకావు. అనేక ఆటుపోట్లు తట్టుకొని ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని ఉత్పత్తులను ఇంటికి తీసుకువచ్చి ఊపిరి పీల్చుకునే రైతులు అవి అమ్ముకోవడంలోనే కాదు చివరకు డబ్బులు చేతికి వచ్చే వరకు ఎన్నెన్ని మోసాలకు గురవుతున్నారో పరిశీలిస్తే ఆవేదన కలుగుతుంది. రైతుల కోసమే రైతుల నుండి వసూలు చేసిన డబ్బుతోనే ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీలు రాజకీయ జోక్యంతో దళారుల సంక్షేమం కోసం పనిచేసే విధంగా తయారయ్యాయి. మార్కెట్ మాయాజాలంతో రైతులు కుదేలైపోతున్నారు. మద్దతు ధర ఒక మిథ్యగా మారిపోతున్నది. అసలు కనీస మద్దతు ధర ఏయే అంశాల ఆధారంగా నిర్ణయిస్తారో రైతులకు అర్థం కాదు. సాగు అయ్యే ఖర్చులకు కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న ధరలకు పొంతన లేకుండాపోతున్నది. మారిన క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించకుండా, అవగాహన లేకుండా ఎక్కడో ఎసి రూముల్లో కూర్చొని ధరలను నిర్ణయిస్తున్నారు. గిట్టుబాటు కావడం లేదని రైతులు పెడుతున్న ఆర్తనాదాలు అరణ్యరోదనలుగా మిగిలిపోతున్నాయి. ఇప్పుడు తాజాగా కేంద్ర పెద్దలు నిర్ణయించిన మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించమని, మరికొన్ని డిమాండ్లతో పంజాబ్, హర్యానా, తదితర ఉత్తరభారత దేశంలోని రైతులు రోడ్డుపైకి వచ్చారు. ఢిల్లీని చుట్టుముట్టారు. చర్చలు జరుగుతున్నాయి కానీ కొలిక్కిరావడం లేదు. ఒకరిద్దరు రైతులు మరణించారు. ఇలా రైతులు రోడ్డెక్కి దేశరాజధానిని చుట్టుముట్టడం ఇది మొదటిసారి కాదు. రెండేళ్ల క్రితం కూడా కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేశారు. ఎంతో మంది అసువులు బాశారు. యేడాది పాటు జరిగిన ఆ ఉద్యమం దేశమంతా విస్తరించడంతో కేంద్రపెద్దలు తాము చేసిన చట్టాలను ఉపసంహరించుకున్నారు. ఇక అప్పుడప్పుడు రైతులు ఆయా రాష్ట్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూనే ఉన్నారు. అన్నిటి కంటే ముఖ్యంగా రైతుల దగ్గర పంట ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పాతాళంలోకానికి పడిపోతున్నాయి. వారు పూర్తిగా అమ్ముకున్న తర్వాత ఆకాశానికి ఎగబాకుతున్నాయి. ఈ మాయాజాలంలో ఇటు రైతులు, అటు వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ దోపిడీ ఇప్పటికిప్పుడు మొదలైంది కాదు. దశాబ్దాల తరబడి కొనసాగుతూనే ఉంది. మధ్యదళారీ వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించివేస్తామని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే వల్లించే నేతలు ఈ విషయంలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారని చెప్పొచ్చు. కొన్ని ప్రయత్నాలు జరిగాయి. కొత్త కొత్త విధానాలు రూపొందించారు. చట్టాలు తెచ్చారు. ముఖ్యంగా నల్లబజార్లకు సరుకును తరలించి కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచేవారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరికల మీద హెచ్చరికలుజారీ చేశారు. అయినా ఫలితం లేదు. రైతులే తమ పంటలను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే విధంగా రైతు బజార్లకు రూపకల్పన చేశారు.ఆనాడు పెద్ద అట్టహాసంగా ప్రారంభించారు. కనీసం కూరగాయల రైతులకైనా ఇవి కొంతమేరకు ఉపయోగపడతాయని అందరూ ఆశించారు. ప్రకటనలు చేయడం, ప్రారంభోత్సవాలు చేయడంలో ఉన్న శ్రద్ధ వాటిని అమలు చేయడంలో చూపలేకపోయారు. ఫలితంగా అవి కూడా నేడు దళారుల పాలిట కల్పతరువుగా మారిపోయాయి. ఏదో ఒక సమస్య అయితే పోరాడవచ్చు, తట్టుకోవచ్చు, భరించవచ్చు. కానీ విత్తే దగ్గర నుండి విక్రయించేవరకు అన్నీ సమస్యలే. ప్రకృతి సృష్టించే బీభత్సాన్ని కొంతవరకు తట్టుకోగలం. వరదలు, కరవులతో వచ్చే నష్టాలను భరించగలం. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాన్ని దగాను మోయలేకపోతున్నారు. పెట్టుబడి అంతా పెట్టి చేయాల్సిన శ్రమంతా చేసిన తర్వాత పంట వస్తుందన్న దశలో ఆ విత్తనం నకిలీదో, నాసిరకందో అని బయటపడడంతో ఎందరో రైతులు కుప్పకూలిపోతున్నారు. ఆ దశలో ఏమి చేయాలో తెలియక అప్పులవాళ్ల ముందు ఆత్మాభిమానం చంపుకొని జీవించలేక నిస్సహాయంగా ఆత్మహత్యలవైపు మొగ్గు చూపుతున్నారు. ఏదిఏమైనా వ్యవసాయరంగంలో సమగ్రమైన మార్పులు తీసుకువచ్చి లాభదాయకంగా రూపొందించకపోతే అన్నదాతలను ఈచావుల నుండి కాపాడలేం.



పూలకు సూర్యకాంతి ఎంత ముఖ్యమో, మానవాళికి చిరునవ్వు అంత ముఖ్యం.

అడిసన్



కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం కావాలి.

విన్‌స్టన్ చర్చిల్

# ఆరోగ్యాన్ని అంపశయ్యకు చేరుస్తున్న ధూమపానం

**జోస్యుల వేణుగోపాల్**

ప్రపంచవ్యాప్తంగా పొగాకు ఉత్పత్తులైన బీడీలు, సిగరెట్లు, చుట్టల వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య ప్రమాదస్థాయికి చేరుకుంది. ఒకప్పుడు సాంప్రదాయ బద్ధంగా మెలిగిన సమాజంలో ఎక్కడో తప్ప యువత వీటి జోలికి వెళ్లేది కాదు. కానీ నేడు టీనేజీ నుండే సిగరెట్లు, బీడీలు, గంజాయి లాంటి దుర్వ్యసనాలకు బానిసలవుతున్నారు. సిగరెట్లలో వేల సంఖ్యలో హానికరమైన రసాయన క్రిములు ఉంటాయి. ముఖ్యంగా కేన్సర్ కారకమైన రసాయనాలు ఎక్కువగాఉంటాయి. చుట్టలు, బీడీలు, సిగరెట్ల వినియోగంతో కేన్సర్, గుండె జబ్బులే కాకుండా నాన్- కమ్యూనికెబుల్ (ఎన్‌సిడిలు) లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురి అవుతున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా 30 శాతంతో ఉన్న ఈ వాడకం నేటి తరంలో యాభై శాతానికి విస్తరించింది. టీనేజి యువత పెరుగుదలకు తోడ్పడే జన్యువులను ఈ ధూమపానం నాశనం చేస్తుంది. యువతను నిర్వీర్యం చేస్తుంది. మెదడు చురుకుదనాన్ని పోగొడుతుంది. యువతలో కొంత మంది స్త్రీలకు కూడా ఈ ధూమపానం అలవాటు ఉంది. వీటివల్ల గుండె, గొంతుక, మూత్రపిండాలు, లివర్, పొత్తికడుపు, గర్భాశయం, మలద్వారము, బ్లడ్ కేన్సర్లకు, క్షయవ్యాధికి గురై మరణానికి చేరువవుతున్నారు.స్త్రీలకు పీరియడ్స్ సరిగా రాకపోవడం, గర్భవతులకు రక్తస్రావమై పిండం ఎదుగుదల లేక అబార్షన్లకు దారితీయడం జరగవచ్చు. సిగరెట్లలో, బీడీ ఆకుల్లో అందంగా కూర్చబడుతున్న వేస్టు పొగాకు పొడివల్ల జీర్ణ వ్యవస్థలు సమూలంగా నాశనమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసుకునేవారు చాలా మంది చుట్ట కాల్చడమేకాకుండా అదే చుట్టను నిప్పువైపు తిప్పి నోట్లోపెట్టుకుని ఆనందిస్తారు. తమలపాకుతో పొగాకు ఉండ



చుట్టి గంటల తరబడి నోట్లోఉంచి రోడ్డు మీద ఉమ్ముతుంటారు. రోడ్డు మీద ఉమ్ములు, టీస్టాల్స్ వద్ద, స్కూల్స్, దేవాలయాల వద్ద పిల్లలు, పెద్దవాళ్ల వద్ద ధూమపానం చేయడంతో వారితోపాటు అలవాటులేని వారు కూడా పాసివ్ స్మోకింగ్‌తో ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతున్నారు. అందమైన ఆకర్షణీయమైన డిజైన్లతో సిగరెట్ ప్యాకెట్లపైన కేన్సర్ హెచ్చరికలు చేస్తున్నా, పొగాకు ఉత్పత్తుల విభాగాలలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులు జీవనోపాధి కోల్పోతారనే కారణాలు చెబుతున్న ప్రభుత్వాలు వాటి ఆదాయం కోసం కూడా పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. ప్రకటనలతో ప్రజల్లో మార్పువస్తే రకరకాల వైరస్‌లు సమాజంలో ఇంతగా ఉద్భవించి మరణాలు సంభవించేవి కావు.ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఈరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యామ్నాయఉపాధి కల్పించి, ఉత్పత్తిదారులకు మరో మార్గం చూపించి వీటిని పూర్తిగా నిషేధం దిశగా అడుగులు వేయవచ్చు. కరోనా వైరస్ ప్రబలిన సమయంలో కూడా రోడ్లపైన విచ్చలవిడిగా చేసిన ధూమపానం వల్ల అది వ్యాప్తిచెంది అమాయకులైన అనేక మంది రోగాలకు గురయ్యారు. వీటి నిషేధానికి ప్రభుత్వాలు ఎప్పటికీ పూనుకోవనే ధైర్యంతో ఉత్పత్తిదారులు ప్రతి సంవత్సరం కొత్తకొత్త ఉత్పత్తులను ఆకర్షణీయమైన ప్యాకెట్లలో తయారు చేస్తూ వ్యసనపరులను ప్రసార మాధ్యమాల ద్వారా ఆకట్టుకుంటూ, వినియోగదారులను చేజారిపోకుండా చూసుకుంటూ ధనార్జనలో పోటీపడుతున్నారు.ఆ కారణంగా నియంత్రణ లేని ఈ వ్యవస్థను నమ్ముకోకుండా ఎవరికి వారే స్వీయ నియంత్రణ పాటించి పట్టుపట్టి ఒక దమ్ములాగితే స్వర్గానికి ఇది తొలిమెట్టు అని పాత సినిమా పాటలో చేసిన సున్నితమైన హెచ్చరికను గుర్తుచేసుకుని ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి,ధూమపానంవల్ల తన ఆరోగ్యంతోపాటు ఇతరులకు హాని కలగకూడదనే భావనకు వస్తే ఈ కాలుష్య కారకాలకు కొంత కళ్లెం పడి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఆశించవచ్చు. ●

## ప్రజావాక్కు



### వాగ్దానాలు పూర్తి చేయాలి

ఎన్నికల హడావిడిలో గతంలో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఒకదాని వెంట ఒకటి ప్రకటిస్తున్నాయి. ఇది నిరుద్యోగ యువతకుఎంతో ఆనందకరమైన విషయం. అయితే అన్ని పరీక్షలు ఒకసారి ఉండడం, గ్రామీణ ప్రాంతాలలో ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు సరైన వసతులు, శిక్షణ లేకపోవడం, ప్రామాణికమైన మెటీరియల్ కొనడానికి ఆర్థిక పరిస్థితులు సహకరించక నిరుద్యోగులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి జిల్లాల వారీగా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ వసతులు కల్పించి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

-బేగరి రాజేందర్, పరిగి, వికారాబాద్ జిల్లా

### బొర్రా గుహలకు పర్యాటక శోభ

ఎపిలోని తూర్పు కనుమల్లో ఉన్నఅరకులోయ,బొర్రా గుహలు అద్భుత పర్యాటక ప్రదేశాలు.నిరంతరం నీటి ప్రవాహం కారణంగా లక్షల సంవత్సరాల క్రితం సహజ సిద్ధంగా ఏర్పడిన బొర్రా గుహలకు పర్యాటక శోభ తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. స్వదేశీ సందర్శన్ పథకంలో భాగంగా బొర్రా గుహలను రూ.30 కోట్ల వ్యయంతో పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయడానికి కేంద్ర పర్యాటక శాఖ తొలి అడుగు వేసింది. పర్యాటకులను ఆకట్టుకునేలా వివిధ కాంతులు వెదజల్లే బెల్జియం లైట్లు, ఏర్పాటు చేయనున్నారు. 1995 ముందు వరకు స్థానిక గిరిజనులు కాగడాల వెలుగులో బొర్రాగుహలను నిర్వహించేవారు. ఈ గుహ లను యేటామూడు లక్షల వరకు సందర్శిస్తున్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే పర్యాటకులు తాకిడి మరింత పెరిగి స్థానికులకు ఆదాయం కలగనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బిటి రోడ్డు వేయాలి

గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగుకిలోమీటర్ల రోడ్డు గుండా చాలామంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు.కాబట్టి ప్రజా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, ఈ రోడ్డును బిటి రోడ్డుగా మార్చడానికి అధిక నిధులు విడుదల చేయాలి.

-జి.అశోక్, గద్వాల జిల్లా

### మహిళలను గౌరవించండి

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు పురుష ఉద్యోగులు శుభాకాంక్షలు చెప్పడంఒక ఆనవాయితీ అయిపోయింది. ప్రభుత్వ ఉద్యోగం పొందిన మహిళలను అత్తమామలతోసహా ఇంటిల్లిపాది గౌరవిస్తూ ఉన్నారు. ఆ మహిళలే చదువుకున్నప్పటికీ ఉద్యోగం రాకపోయినా చదువుకోకపోయినా గొప్పగా సేవలు చేసినప్పటికీ వారి శ్రమను గుర్తించడం గాని వారికి కనీసం మర్యాదగా పులకరించే పలకరింపు ఇవ్వడం లేదు. ప్రభుత్వ ఉద్యోగమైనా, ప్రైవేట్ ఉద్యోగమైనా ఇద్దరికీ ఒకే రకమైన జీతాలు పొందుతూఉన్నారు. అదే చదువుకోకపోతే మహిళలకు పురుషులకు సమానపని చేస్తున్నప్పటికీ కూలి విషయంలో వ్యత్యాసం కనిపిస్తూ ఉన్నది. బస్సులలోనూ రైళ్లలోనూ మహిళలకు సగం సీట్లు కేటాయిస్తే చదువుకున్న మహిళలు ఇతర మహిళలను గౌరవించడం లేదు. ఇది సబబు కాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ధూమపానాన్ని నిషేధించాలి

ఈ మధ్యకాలంలో ధూమపానం, మద్యం, గుట్కా, గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది.ఈదురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతరమత్తు పదార్థాలను నిషేధించాలి. ప్రభుత్వం నిషేధించినా కొన్ని చోట్ల అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### రేషన్‌కార్డు ఉంటేనే ఉచిత విద్యుత్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ పార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి.

-ఎస్. శ్రీనివాస్, జనగామ జిల్లా

# ఆర్థిక వ్యవస్థ వృద్ధితోనే దేశాభివృద్ధి!

**జుర్రు నారాయణ యాదవ్**

దశాబ్ద కాలంలో ధరలు రెండింతలు అయినాయి. ప్రతి సంవత్సరం ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుతూనే ఉంది. కాని కేంద్రం విధించే ఆదాయపన్ను పరిమితిలో, పన్ను మినహాయింపులలో, పన్ను శ్లాబుల్లో మార్పు లేకపోవడంతో సీనియర్ ఉద్యోగుల వేతనంలో రెండు నెలల వేతనం, జూనియర్ ఉద్యోగుల వేతనంలో ఒక నెల వేతనం ఆదాయ పన్నుకేసరిపోతుంది. 2015-2016 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్లో సేవింగ్‌లో భాగంగా 80సి కింద 1లక్ష 50వేల రూపాయలు మినహాయింపులుగా చూపుటకు అవకాశం ఇవ్వగా సుమారు దశాబ్ద కాలం తరువాత 2023-2024 బడ్జెట్లో కూడా ఏమాత్రం మార్పు లేకుండా సేవింగ్‌లో భాగంగా 80సీ కింద మినహాయింపులు 1లక్ష 50వేల రూపాయలగాను ఉంచారు.2015-2016 ఆర్థిక సంవత్సరంలో ఒక మధ్యస్థాయి ఉద్యోగి ఆదాయపన్ను కిందికి వచ్చే వాడుకాదు.అదే మధ్యస్థాయి ఉద్యోగి 2023-2024 ఆర్థిక సంవత్సంలో కనీసం ఒక నెలవేతనాన్ని ఆదాయ పన్నుగా చెల్లిస్తున్నాడు.గతంలో ఒక సాధారణ ఉద్యోగి నెల వారీ ఖర్చులు జీతంలో 30శాతం ఉండగా ఇప్పుడు నెల వారీ ఖర్చులు 60 శాతానికి పెరిగాయి. ఒక పక్క ధరలు 100% పెరిగితే ఆదాయ పన్నులో సేవింగ్‌లో భాగంగా 80సీ కింద చూపించే పరిమితిని పెంచాల్సిందిపోయి స్థిరంగా ఉంచింది. ఈ దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లని పరిశీలిస్తే ప్రతి బడ్జెట్లో కేంద్రం ఏదో రూపేణా కార్పొరేట్లపై కాసుల వర్షం కురిపిస్తుంది. ఈ సంవత్సరం బడ్జెట్లో కార్పొరేట్లపై విధించే పన్ను 30 శాతం నుంచి 20 శాతానికి తగ్గించింది. కార్పొరేట్లపై కనికరం చూపిన కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి వర్గాలపై మాత్రం సవతి తల్లి ప్రేమను కనబర్చుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మారిన పరిస్థితులకు అనుగుణంగా పీఆర్సీ ప్రకటించి ఉద్యోగుల వేతనాలు కొద్దో గొప్పో పెంచుతుంటే పెరిగిన వేతనం ఆదాయపన్నుకే సరిపోతుంది. 2015లోపీర్సీ ద్వారా వేతనం పెరగగా ఆ ఉద్యోగి 10 శాతం వేతనాన్ని ఆదాయపు పన్నుగా చెల్లించాల్సివచ్చింది. 2021లో ఆదాయపు పన్నుకే 20శాతం వేతనం చెల్లిస్తే ఉద్యోగి సాధారణ, విద్య,వైద్యం, ఖర్చులు భవిష్యత్ కోసం పొదుపు ఎలా చేస్తాడు? రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ద్వరా కొద్దోగొప్పో వేతనం పెంచుతుంటే కేంద్రప్రభుత్వం ఆదాయ పన్ను ద్వారా పెరిగిన వేతనాన్ని ఉద్యోగి నుంచి వసూలు చేస్తుంది.ఆదాయపు పన్ను కట్టేవారిలో మోజార్టీ వేతనజీవులే. ఆదాయపు పన్ను కట్టేవారి సంఖ్య శాతం కట్టే మొత్తంలో వేతన జీవులదే పై చెయ్యి.వేతన జీవులలో పోల్చితే చాలామంది జీవన ప్రమాణాలు ఉన్నతంగా ఉన్న ఆదాయపు పన్ను కిందికి మాత్రం రావడం లేదు. అటు ధనికవర్గం, ఇటు పేదవర్గం ప్రభుత్వం నుంచి ప్రయోజనం పొందుతున్న మధ్యతరగతి వర్గం, ఉద్యోగ వర్గం మాత్రం పన్నులు కట్టే వారీగా ఉంటూ ప్రభుత్వం నుంచి ఏ ప్రయోజనం పొందలేకపోతున్నారు.కొండని తవ్విఎలుకని పట్టినట్లుంది ఆదాయ పన్నుల్లో ప్రవేశపెట్టిన కొత్త,పాత ఆదాయపు పన్ను విధానాలు.ఎటు చూసినా కేంద్రం వేతన జీవుల నుంచి పిండాల్సినంత పిండడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లుంది. పాత ఆదాయపు పన్ను విధానంలో 5 శాతం నుంచి ఏకంగా 20 శాతానికి శ్లాబ్ పెంచడం విచిత్రంగా కనిపిస్తుంది. 5శాతం నుంచి 20శాతానికి శ్లాబు పెంచడంలోనే తెలుస్తుంది.ఆదాయపు పన్ను ద్వారానే సాధ్యమైనంత రాబట్టుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం ఉన్నట్లు. కొత్త పన్ను విధానం ప్రకారం 5%,10%,15%,20%,30%గా ఉన్న శ్లాబులు ఆదాయపు పన్ను సూత్రాల ప్రకారంగానేఉన్నాయి. కాని ఈ నూతన విధానంలో 1961 ఆదాయపు పన్ను చట్టం ద్వారా సమకూరిన అన్నిరకాల మినహాయంపులు రద్దు చేయబడ్డాయి. ఉదాహరణకు అండర్ సెక్షన్ 10, 10(13ఎ),10(14)(1)అండర్ సెక్షన్ 16(11),16(111)అండర్ సెక్షన్ 24(బి) కింద ఉన్న మిహాయింపులన్ని రద్దు కాబడ్డాయి. అంతేకాకుండా చాప్టర్ విఐఎ కింద ఉన్న జీపీఎఫ్, టీఎస్‌జిఎల్ఐ, జీఇఎస్, చిల్డ్రన్ ట్యూషన్ ఫీ, రిపేమెంట్ ఆఫ్ హౌస్‌లో ప్రీమియం,ఎన్ఎస్‌సీ,ఎల్ఐసి,పిఎల్ఐ లాంటివి అన్ని రద్దు చేయబడ్డాయి. ఎనీ అదర్ డిడక్షన్ అండర్ సెక్షన్ 80సీ, సీసీడి(1బి) రద్దు చేయబడ్డాయి.అండర్ అదర్ ప్రొవిజన్ ఆఫ్‌చాప్టర్ విఐఎ కింద 80జీ,80ఈ,80డిడి,80టిటిఏ లాంటి అన్ని రకాలైన మినహాయింపులు నూతన ఆదాయపు పన్నువిధానం ప్రకారం పూర్తిగా రద్దుకాబడ్డాయి. పాతకాల ఆదాయపు పన్నుల్లో శ్లాబులు 5% నుంచి వెంటనే 20%కి పెంచడం ఆదాయపు పన్నుసూత్రాలకు విరుద్ధం.ఎప్పుడైనా ఆదాయపు పన్ను శ్లాబుల పెరుగదల సాధారణంగానే ఉండాలి.5%నుంచి మధ్యలో 10%,15% శ్లాబులు తీసివేసి 20%కి పెంచడం ఆదాయపు పన్ను పేరుతో ఉద్యోగుల ముక్కుపిండి పన్ను వసూలు చేయడమే అవుతుంది. ఆర్థిక శాస్త్ర సూత్రాలప్రకారం అయినా, ఆదాయపు పన్ను సూత్రాల ప్రకారం చెల్లించే సామర్థ్యాన్ని బట్టి పన్ను విధించాలి. అలా కాకుండా ఒక పరిధి దాటిన తర్వాత పెద్ద మొత్తంలో పన్ను విధించడం వేతన జీవులను పీడించడమే అవుతుంది.కార్పొరేట్లకు తగ్గించినట్లు మధ్యతరగతి వర్గానికి, వేతన జీవులకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచి, పన్ను శ్లాబులో మార్పుచేసి ఉంటే ఆ మేరకు కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగేది. గత పది సంవత్సరాల్లో ప్రత్యేక్ష పన్ను వసూళ్లు 6లక్షల కోట్లనుంచి 16 లక్షల కోట్లకు 160%పెరిగాయని,ఆదాయపు పన్ను కట్టే వారి సంఖ్య, శాతం రెండింతలైందనే కేంద్రం పెద్దలు, ఆదాయపు పన్ను పరిమితి, పన్ను శ్లాబులు పెంచకపోవడం వల్లనే ఆ మేరకు పన్నుకట్టే వారి సంఖ్య,శాతం పెరిగిందని ఎందుకు గుర్తించలేకపోతున్నారు.ఆదాయపు పన్నుపరిమితి పెంచకుండాపన్ను కట్టే వారి సంఖ్య పెరిగితే అభివృద్ధి ఎట్లా అవుతుంది.ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు పెరిగితేనే దేశంఅభివృద్ధి చెందుతుంది. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పగ, ప్రతీకారాన్ని తిరస్కరించండి..

## ట్రంప్‌పై విరుచుకుపడ్డ బైడెన్

**వాషింగ్టన్, మార్చి 8:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ముందున్న డొనాల్డ్ ట్రంప్ దేశానికి చాలా ప్రమాదకరమని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. పగ, ప్రతీకారంతో బరిలోకి దిగుతున్న ఆయన్ను రాబోయే ఎన్నికల్లో తిరస్కరించాలని ఓటర్లకు పిలుపుని చ్చారు. కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి యేటా చేసే 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ వార్షిక సమావేశంలో అధ్యక్షుడు తమ ప్రభుత్వ విధానాలు, ప్రాథమ్యాలు, భవిష్యత్తు కార్యాచరణను ప్రజల ముందు ఉంచుతారు. కానీ రెండోసారి అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న బైడెన్ తాజాగా ఈ వేదికను తన అభ్యర్థిత్వాన్ని బలపర్చుకోవడం కోసం ఉపయోగించుకున్నారు. 'జీవితం నాకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని స్వీకరించడం నేర్పింది. నిజాయతీ, మర్యాద, గౌరవం, సమా నత్వం అమెరికాను నిర్వచించిన ఈ



విలువలపైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంది. అందరినీ గౌరవించాలి. అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. ద్వేషానికి ఎక్కడా తావివ్వొద్దు. కానీ ఇప్పుడు కొంత మంది పగ, ప్రతీకారంతో కూడిన అమెరికాను చూస్తున్నారు' అంటూ పరోక్షంగా ట్రంప్‌పై బైడెన్ విరుచుకుపడ్డారు. తయారీ, మౌలిక వసతుల రంగంలో తన హయాంలో జరిగిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌కు మరింత సాయం అందించేందుకు సహకరించాలని కాంగ్రెస్‌ను కోరారు. ఔషధ ధరలను తగ్గించడం, కఠిన వలస విధానాల రూపకల్పనపై కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కరోనా విజృంభిస్తుండడం, ఆర్థిక వృద్ధి క్షీణిస్తున్న సమయంలో 2021లో తాను అధికారంలోకి వచ్చానని బైడెన్ గుర్తు చేశారు. తన హయాంలో తీసుకున్న నిర్ణయాల వల్ల అమెరికా భవిష్యత్తు మెరుగ్గా ఉండనుందని తెలిపారు. కానీ, ట్రంప్ అధికారంలోకి వస్తే మాత్రం అది పూర్తిగా దెబ్బతింటుందన్నారు. మరోవైపు కార్పొరేట్ పన్ను పెంపుపైనా బైడెన్ తన ప్రణాళికలను వివరించారు. అబార్షన్ హక్కులకు మద్దతు పలకడం విశేషం. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధానికి మద్దతుని వ్వడంపై సొంత పార్టీ నుంచే బైడెన్ విమర్శలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. తాజా ప్రసంగంలో వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇరు పక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తు న్నామని ప్రకటించారు. గాజాకు మానవతా సాయం అందించడం కోసం ప్రత్యేకంగా ఓ నౌకాశ్రయాన్నే ఏర్పాటు చేశామని చెప్పారు. మరింత సాయాన్ని అందించేందుకుగానూ కాంగ్రెస్ మద్దతు కోసం చేస్తున్న ప్రయ త్నాలకు రిపబ్లికన్లు అడ్డు నిలుస్తున్నారని ఆరోపించారు. బైడెన్ వయసుపైనా తీవ్ర చర్చ జరుగుతున్న విషయం విదితమే. వయోభారం నేపథ్యంలో మరోసారి అధ్యక్ష పదవికి ఆయన అనర్హుడంటూ విమర్శలు వస్తున్నాయి. తాజా స్పీచ్‌లో వాటికీ బైడెన్ సమాధానం ఇచ్చారు. వయసు ముఖ్యంకాదని, విధానాలపైనే దృష్టి సారించాలని వ్యాఖ్యానించారు. మరో వైపు గాజాలో కాల్పుల విరమణను కోరుతూ అనేక మంది రోడ్లపై నిరసనలు చేపట్టారు. దీంతో బైడెన్ కాన్వా య్ మరో మార్గంలో కేపిటల్ హిల్‌కు చేరు కోవాల్సి వచ్చింది.

## రాజ్యసభకు సుధామూర్తిని నామినేట్ చేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, మార్చి 8:** ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమెను ఎగువ సభకు నామినేట్ చేసినట్లు ప్రధాని నరేంద్రమోడీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన వెలువడడం విశేషం. ఈ సందర్భంగా పలు రంగాల్లో సుధామూర్తి విశేష కృషిని ప్రధాని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో పాటు విభిన్న రంగాల్లో ఆమె చేసిన కృషి అపారం, స్ఫూర్తిదాయకం. ఆమె రాజసభకు నామినేట్ అవడం 'నారీశక్తి'కి బలమైన నిదర్శనం. దేశ నిర్మాణంలో మన మహిళల శక్తి సామర్థ్యాలను చాటిచెప్పడానికి చక్కటి ఉదాహరణ. ఆమె పార్లమెంటరీ పదవీకాలం ఫలప్రదమవ్వాలి' అని మోడీ ఆకాంక్షించారు. 73యేళ్ల సుధామూర్తి ప్రస్తుతం 'మూర్తి ట్రస్ట్'కు ఛైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. రచయిత్రిగా, విద్యావేత్తగా, వితరణశీలిగా దేశవ్యాప్తంగా సుపరిచతమే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆమె, పలు అనాథాశ్రయాలను నెలకొల్పారు. గ్రామీణా భివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూ టర్, గ్రంథాలయ వసతులు కల్పించారు. ఆమె సేవలకు గుర్తింపుగా 2006లో కేంద్రం పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

# చైనా సరిహద్దుల్లో హై అలర్ట్..

## 10వేల మంది సైన్యాన్ని మోహరించిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 8:** చైనాతో సుదీర్ఘకాలం భారత్‌కు సరిహద్దు సమస్య కొనసాగుతోంది. ఈ క్రమంలోనే 2020 జూన్‌లో తూర్పు లడఖ్‌లో గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య జరిగిన భీకర సంఘర్షణతో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు రాజుకున్నాయి. దీంతో అప్పటి నుంచి భారత్ చైనా మధ్య సరిహద్దు ఘర్షణలు మరింత తీవ్రం అయ్యాయి. ఈ ఘటనతో రెండు దేశాలు సరిహద్దుల్లో భారీగా సైన్యం, ఆయుధాల మోహరింపు, సైనిక చెక్‌పోస్టుల ఏర్పాటు, భారీగా నిర్మాణాలు చేపట్టడంతో పరిస్థితులు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలోనే గతంలో పశ్చిమ సరిహద్దుల్లో మోహరించిన 10 వేల మంది సైనికులతో కూడిన బృందాన్ని ఉత్తరాది రాష్ట్రాల్లోని సరిహద్దుల్లో మోహరించనుంది. ఈ మేరకు భారత సైనిక ఉన్నతాధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ ఒక కథనాన్ని వెలువరించింది. ఇప్పటికే చైనా బోర్డర్‌లో 9 వేల మంది సైనికులు ఉండగా వారికి అదనంగా ఈ కొత్త 10వేల మందితో



కూడిన సైన్యాన్ని మోహరించింది. చైనాతో సరిహద్దుల్లో ఉన్న ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ సైన్యాన్ని మోహరించింది. చైనాతో సరిహద్దును పంచుకుంటున్న 532 కిలోమీటర్ల పొడవునా వీరు గస్తీ చేయనున్నారు. అయితే దీనిపై స్పందించేందుకు భారత సైన్యం, రక్షణశాఖ నిరాకరించినట్లు బ్లూమ్ బర్గ్ వెల్లడించింది.

# జూనియర్ కమాండింగ్ ఆర్మీ అధికారి కిడ్నాప్



**ఇంఫాల్, మార్చి 8:** మణిపూర్‌లో విధులునిర్వర్తించే జూనియర్ కమిషన్డ్ ఆర్మీ అధికారిని గుర్తుతెలీని దుండగులు కిడ్నాప్‌చేసారు. తౌబాల్ జిల్లాలోనివసిస్తున్న జెసిఒను ఉదయం తొమ్మిది గంటలకు గుర్తుతెలీని దుండగులు వాహనంలో తరలించుకుపోయినట్లు తేలింది. ఇటీవలికాలంలో ఆర్మీ సిబ్బందిని కిడ్నాప్‌చేయడం పరిపాటిగా మారింది. వరుసగా నాలుగో సంఘటన చోటుచేసుకోవడంపై మణిపూర్ ప్రభుత్వం అప్రమత్తం అయింది. జెసిఒ కోన్సామ్ ఖేడా సింగ్‌ను తాజాగా కిడ్నాప్‌చేసారు. సమాచారం తెలిసిన వెంటనే అన్ని భద్రతా ఏజెన్సీలు సమిష్టి ఆపరేషన్‌ను ప్రారంభించాయి. 102వ జాతీయ రహదారిపై అన్ని వాహనాలను తనిఖీచేస్తున్నారు. మేనెలనుంచి చూస్తే వరుసగా నాలుగో వ్యక్తిని కిడ్నాప్‌చేసినట్లు ఆర్మీ అధికారులు చెపుతున్నారు. కొందరు చట్టవ్యతిరేక శక్తులే ఈ దురాగతానికి పాల్పడుతున్నట్లు తేలింది. గత ఏడాదిసెప్టెంబరులో అస్సాం రెజిమెంట్ సైనికుడు సెర్టో తంగ్‌థంగ్‌కామ్‌ను కిడ్నాప్‌చేసి చంపివేసారు. మణిపూర్‌లోని లేమాఖాంగ్‌వద్ద డిఎస్‌సిలో ఆయన్నే నియమించారు. ఇంఫాల్‌వెస్ట్‌లో ఉన్న ఆతని ఇంటికి శెలవుపై వచ్చిన ఆతడిని కిడ్నాప్‌చేసి చంపేసారు. రెండునెలల తర్వాత నలుగురు వ్యక్తుల్ని కిడ్నాప్‌చేసారు. సాయుధ దుండగులు ఎస్‌యువిలో ప్రయాణిస్తున్న నలుగురిని చుర్‌చందాపూర్ నుంచి లీమకాంగ్ వెళుతుండగా వారిని కిడ్నాప్ చేసి చంపివేసారు. వీరు నలుగురు కూడా సైనికుడి కుటుంబసభ్యులే. తీవ్రంగా గాయపడిన ఐదో వ్యక్తి సైనికుడి తండ్రి తప్పించుకోగలిగారు. తర్వాత ఆతడిని దిమాపూర్‌కు విమానంలో చికిత్సకోసం తరలించారు. సైనికుడి తల్లి మృతదేహాన్ని కూడా గుర్తించి లీమకాంగ్‌కు తరలించారు. ఆతర్వాతచుర్‌చందాపూర్‌కు అంత్యక్రియలకోసం అప్పగించారు. ఆతర్వాత కొన్నాళ్లకు అదనపు ఎస్‌పిని ఇంఫాల్‌లోనే గత ఫిబ్రవరి 27వ తేదీ కిడ్నాప్‌చేసారు. ఈకేసులో కిడ్నాపర్లు అరాంబాయ్ టెంగోల్(ఎటి)గా పోలీసులు గుర్తించారు. ఇందుకు నిరసనగా మణిపూర్‌పోలీస్ కమాండోలు ఆయుధాలను త్యజించి నిరసన తెలిపారు. ఇలాంటిసంఘటనలవల్లనే మణిపూర్‌లో మళ్లీ తిరిగి ప్రత్యే ఆయుధ శక్తుల అధికారాల చట్టాన్ని ప్రయోగించాల్సి ఉంటుందని హెచ్చరించింది. పోలీసులు ఇతర భద్రతా బలగాలు శాంతి స్థాపనకోసం రేయింబవళ్లు కృషిచేస్తున్నారని వారి విధులను టార్గెట్‌చేస్తే ఉపేక్షించేది లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరించాయి.

## రూ.100 తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర



**న్యూఢిల్లీ, మార్చి 8:** కేంద్రం దేశ ప్రజలకు శుభవార్త చెప్పింది. ముఖ్యంగా పేదవారికి ఇది గుడ్‌న్యూస్. కేంద్రం వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.100 తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. శుక్రవారం మహిళా దినోత్సవం రోజు కూడా కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాము మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని కేంద్రం స్పష్టం చేసింది. అందుకే వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గిస్తున్నట్లు పేర్కొంది. మార్చి 7న జరిగిన కేబినెట్‌లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన సబ్సిడీని దాని లబ్ధిదారులకు మార్చి 2025 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీరికి 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్‌పై 300 రూపాయల సబ్సిడీ కొనసాగుతుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఉజ్జల యోజన కింద పేద కుటుంబాలకు అందించే వంటగ్యాస్ సబ్సిడీని 14.2 కిలోల సిలిండర్‌కు కేంద్రం 2023 అక్టోబర్‌లో 300 రూపాయలకి పెంచిన విషయం విదితమే. అయితే ఒక సంవత్సరంలో 12 సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ వర్తిస్తుంది. తాజాగా మిగతా వినియోగదారులకు కేంద్రం రూ.100 తగ్గించింది. అయితే తెలంగాణలో ఇప్పటికే రు.500లకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు.ప్రస్తుతం గ్యాస్‌సిలిండర్ రూ.1000 ఉండగా, అందులో రూ.500 రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.అయితే తాజాగా వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.900 తగ్గడంతో రాష్ట్రం ప్రభుత్వం రూ.500 సబ్సిడీ కొనసా గిస్తుందా..లేదా.. రూ.400చెల్లించి, మిగతా రూ.500 వినియోగదారులు చెల్లించేలా నిర్ణయం తీసుకుంటుందా చూడాలి. వంట గ్యాస్ సిలిండర్ తగ్గడం సామాన్యుకు ఊరనిచ్చే అంశంగా చెప్పవచ్చు.

# బ్యాంకు ఖాతాల స్తంభన ఉత్తర్వులపై అప్పీలు కొట్టివేత

## కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో భారీ షాక్

**న్యూఢిల్లీ, మార్చి 8:** బ్యాంకుఖాతాలను జప్తుచేయడం వాయిదా వేయాలని కోరిన కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తిని ఆదాయపు పన్నుశాఖ అప్పిలేట్‌ట్రిబ్యునల్ తిరస్కరించింది. ట్రిబ్యునల్‌లో కాంగ్రెస్ పార్టీ తరపున వాదించిన న్యాయవాది వివేక్ ఠంకా ఉత్తర్వులను పదిరోజులపాటు అమలు నిలిపివేయాలని కోరారు. దీనితో తాము ఢిల్లీ హైకోర్టులో అప్పీలుచేయగలమని వివరించారు. గతనెల 16వ తేదీ కాంగ్రెస్ పార్టీతరపున ఆదాయపు పన్నుశాఖకు అప్పీలుచేసింది. ఐటిశాఖ 115 కోట్ల రూపాయలవరకూ ఉన్న పార్టీబ్యాంకు ఖాతాలను స్తంభింపచేసింది. 210 కోట్లరూపాయల పన్నులు చెల్లించాలని, జరిమానాలరూపంలో భారీ మొత్తం బకాయిపడి ఉందని 2018-19 సంవత్సరానికి ఈ మొత్తం బకాయి ఉన్నట్లు వెల్లడించింది. కొన్ని రోజుల తర్వాత కాంగ్రెస్‌నేత అజయ్‌మాకెన్ మాట్లాడుతూ పార్టీకి చెందినమూడు బ్యాంకు ఖాతాలనుంచి ఐటిశాఖ 65 కోట్లు విత్‌డ్రాచేసిందని, తాము క్లెయిమ్‌లపై పిటిషన్ దాఖలుచేసినా కూడా ఐటిశాఖ ఏకపక్షంగా విత్‌డ్రాచేసిందని వాదించారు. ప్రతిపక్ష పార్టీల ఆర్థికవనరులనుసైతం దెబ్బతీసేందుకు బిజెపి కేంద్ర ఏజెన్సీలను



దుర్వినియోగంచేస్తోందని తెలిపారు. ఈ పన్ను డిమాండ్ రాజకీయ ప్రతీకారేచ్ఛలో భాగమేనని అజయ్‌మాకెన్ ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఆర్థిక ఉగ్రవాదంతో పేట్రేగి పోతోందని ప్రధాన ప్రతిపక్షాన్ని ఎన్నికల ముందు నిర్వీర్యం చేయాలన్న కుట్రతోనే ఇలాచేస్తోందని వివరించారు. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఆదాయపు పన్నుశాఖ వైఖరిపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ వ్యతిరేకంగా బిజెపి వసూలుచేస్తున్న సొమ్మును ఎన్నికల్లో ఖర్చుచేస్తోందని ఆరోపించారు. క్రౌడ్‌ఫండింగ్ ద్వారా తాము సేకరించిన సొమ్మును ఇపుడు ఐటి శాఖ సీల్ చేస్తోందని, అందువల్లనే ఇకపై భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు ఉండకపోవచ్చుని ఖర్గే అన్నారు. బహుళపార్టీ వ్యవస్థను ఇకపై పరిరక్షించగలిగేది న్యాయవ్యవస్థ ఒక్కటేనని అన్నారు. ఈ నియం తృత్వంపైనా, ఏకపక్ష పోకడలపైనే నిరవధిక ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# నమాజ్‌లో ఉన్న పోలీసులను కాలితో తన్నిన పోలీస్

## విధులనుంచి సస్పెన్షన్, శాఖాపరమైన విచారణకు ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 8:** రద్దీగా ఉన్న రోడ్డుపక్కన శుక్రవారం నమాజ్ నిర్వహించుకుంటున్న ముస్లింలపై పోలీస్ అధికారి ఒకరు అనుచితంగా ప్రవర్తించినందుకుగాను సస్పెన్షన్ వేటుపడింది. అంతేకాకుండా శాఖాపరంగా క్రమశిక్షణ విచారణకు ఆదేశించారు. ఇందుకు సంబంధించి పోలీస్ అధికారి నమాజ్‌చేస్తున్న ముస్లింలను కాలితో తన్నుతుండటం, వారు వేసుకున్న చిన్నపాటి చాపలను కాలితో లాగిపడేస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. 34 సెకన్లపాటు ఉన్న ఈ విడియో సోషల్ మీడియాలోవైరల్ కావడంతో అధికారులు వెంటనే అప్రమత్తం అయ్యారు. ఢిల్లీలోని ఇందర్‌లోక్‌ప్రాంతంలో మసీదు సమీపంలోని రోడ్డుపక్కనే కొందరు ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు నిర్వహించుకుంటున్నారు. రోడ్డుపక్కన ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నదంటూ వచ్చిన పోలీస్ అధికారి ఒక్కసారిగా అక్కడి మత ప్రతినిధులతో వాగ్వాదానికి దిగాడు. అంతేకాకుండా మాటామాటా పెరగడంతో ప్రార్థనల్లో ఉన్న ముస్లింలను కూడా కాలితో తన్నడం కనిపించింది. ఇద్దరి వెనకనించి తోసివేయడం, మరొకరిని పీక పట్టుకున్న దృశ్యాలు వైరల్ కావడంతో ముస్లింలు



ఆగ్రహావేశాలతో తిరగబడ్డారు. ఈ విడియోవైరల్ అయిన వెంటనే పోలీస్‌పోస్టు ఇన్‌ఛార్జి అయిన ఆ అధికారిని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు డిసిపినార్త్ ఎంకె మీనా వెల్లడించారు. అంతేకాకుండా శాఖాపరమైన విచారణకు ఆదేశించామన్నారు. కాగా ఘర్షణకు దౌర్జ న్యానికి దిగిన పోలీస్ అధికారిపైనా ప్రార్థనలు చేస్తున్న ముస్లింల వైపునుంచి తీవ్రప్రతిఘటన ఎదురయింది. తీవ్ర ఆగ్రహంతో నిరసనకారులు తక్షణ చర్యలు తీసుకోవాని రోడ్డును బ్లాక్ చేసారు. దీనితో శాతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు అదనపు బలగాలను మొహరింపచేసారు.

# కేన్సర్‌బారినపడి బాలివుడ్ నటి డాల్లిసోహి కన్నుమూత



**ముంబయి, మార్చి 8:** చలనచిత్రనటి డాల్లి సోహి సర్వైకల్ కేన్సర్‌తోపోరాడుతూ తనువు చాలించింది. 48 ఏళ్ల సోహి సోదరి అమన్‌దీప్‌సోహి కూడా ముందురోజే చనిపోయింది. ఆమె జాండిస్ కారణంగా చనిపో యి నట్లు తేలింది. నెలరోజులుగా డాల్లిసోహి అస్వస్థతతో సత మ తం అవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె సోద రుడు మన్నుసోహి ఆమె మరణ వార్తను ధృవీకరించారు. తన ఇద్దరు సోదరీమణులు కేవలం గంటల తేడాతోనే తనను విడి చివెళ్లిపోయారని ఆయన ఉద్వేగభరితమయ్యారు. గత ఏడాదే కేన్సర్ చికిత్సలో భాగంగా కీమోథెరపీ చేయించుకున్న ఫోటోను డాల్లి విడుదలచేసింది. తనపట్ల ప్రతి ఒక్కరూ చూపిస్తున్న ఆద రాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఝునక్, మేరీ ఆషికితుమ్‌సేహీ, ఖూబ్ లడీమర్దాని, ఝాన్సీకీ రాణివంటి వాటిలో తననటనాపటిమను ప్రదర్శించింది.

# పాఠశాలలపై బందిపోట్ల దాడి 280 మందికిపైగా చిన్నారుల కిడ్నాప్

**అబుజా, మార్చి 8:** నైజీరియాలోని పాఠశాలలపై సాయుధ మూకలు దాడి చేసి, భారీ సంఖ్యలో విద్యార్థులను అపహరించు కెళ్లారు. ఏకంగా 280మందికి పైగా చిన్నారులను కిడ్నాప్ చేసినట్లు అంచనా. కడునా రాష్ట్రంలోని చికున్ జిల్లాలలోని పాఠశాలల్లో ఈ ఘటన చోటు చేసుకుంది. నైజీరియాలో ఇటువంటి ఘటనలు సాధారణమే అయినప్పటికీ.. ఇంతక భారీ సంఖ్యలో విద్యార్థులను కిడ్నాప్ చేయడం సంచలనం రేపుతోంది. కురిగా పాఠశాల ప్రాంగణంలోకి ముష్కరుల గుంపు ప్రవేశించింది. గాల్లోకి కాల్పులు జరుపుతూ అందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. పలువురు విద్యార్థులతోపాటు సిబ్బంది చాకచక్యంగా తప్పించుకున్నప్పటికీ ..ఓటీచర్‌తోపాటు దాదాపు 187 మంది అపహరించుకెళ్లారు. మరో ప్రైమరీ పాఠశాల నుంచి 125 మందికి కిడ్నాప్ చేయగా, వారిలో 25 మంది తప్పించుకున్నారు.

ఇలా మొత్తంగా 280మందికి పైగా చిన్నారులను ఎత్తుకెళ్లినట్లు అంచనా, దీనిని ధ్రువీకరించిన స్థానిక గవర్నర్.. విద్యార్థులంతా 8 నుంచి 15 ఏళ్ల వయసులోపు వారేనని పేర్కొన్నారు. వారిని కాపాడేందుకు సాయుధ బలగాలు ప్రేత్యక ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించారు

# 93 యేళ్ల వయసులో 'ఐదో' పెళ్లికి..

**వాషింగ్టన్, మార్చి :** ప్రముఖ ఆస్ట్రేలియన్-అమెరికన్ వ్యాపావేత్త రూపర్ట్ మర్డోక్ మళ్లీ వార్తల్లో నిలిచారు. 93 యేళ్ల వయసులో ఆయన ఐదోసారి పెళ్లికి సిద్ధమయ్యారు. మర్డోక్ ఇటీవలే తన ప్రియురాలు 67 యేళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఈయేడాది జూన్‌లో కాలిఫోర్నియాలోని మర్డోక్ ఎస్టేట్‌లో వీరి వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పఇటకే ఆహ్వానాలు కూడా పంపించినట్లు తెలిసింది. ఈ బిలియనీర్‌కు ఇది ఐదో వివాహం కాగా, ఆరోసారి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. గతేడాది ఆన్ లెస్లీ స్మీత్‌తో ఎంగేజ్‌మెంట్ జరగ్గా, నెల వ్యవధిలోనే ఆ బంధానికి ముగింపు పలికారు. ఆ తర్వాత కొన్ని నెలలకు తన మాజీ భార్యల్లో ఒకరైన విన్‌డీ డెంగ్ ఇచ్చిన పార్టీలో మర్డోక్‌కు జుకోవా పరిచయమయ్యారు. అప్పటి నుంచి డేటింగ్‌లో ఉన్న వీరు, త్వరలోనే వివాహం చేసుకోనున్నారు. రష్యాకు చెందిన జుకోవా అమెరికాకు వలస వచ్చారు. గతంలో ఆమెకు మాస్కో ఆయిల్ బిలియనీర్ అలెగ్జాండర్‌తో వివాహమైంది. వీరి కుమార్తె దాషా, రష్యన్ ఒలిగార్క్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు. మర్డోక్ మొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్‌ను వివాహమాడారు. 1960ల్లో వీరి బంధం ముగిసిపోయింది. ఆ తర్వాత జర్నలిస్ట్ అన్నా మరియా మన్, చైనా




వ్యాపారవేత్త విన్‌డి డెంగ్, అమెరికా మోడల్ జెర్రీ హాల్‌తో విడాకులు తీసుకున్నారు. తన రెండో భార్య నుంచి విడిపోయిన సందర్భంలో ఆయన చెల్లించిన భరణం, అత్యంత ఖరీదైన భరణాల్లో ఒకటిగా నిలి చింది. ఆ సమయంలో ఆమెకు 1.7 బిలియన్ డాలర్ల ఆస్తి ఇచ్చినట్లు తెలిసింది. 1950ల్లో మీడియా కెరీర్‌ను ఆరంభించిన మర్డోక్, న్యూస్ ఆఫ్ ది వరల్డ్, ది సన్ వార్తా పత్రికలను ప్రారంభించారు. ఆ తర్వాత అమెరి కాలో స్థిరపడి న్యూయార్క్ పోస్ట్ వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పబ్లికేషన్స్‌ను కొనుగోలు చేశారు. 1996లో ఫాక్స్ న్యూస్‌ను ప్రారంభించారు. 2013లో న్యూస్ కార్ప్‌ను స్థాపించారు.

మర్డోక్ తన కెరీర్‌లో అనేక వివా దాలు ఎదుర్కొన్నాయి. 2011లో ఫోన్ హ్యాకింగ్ కుం భకోణం కారణంగా న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికను మూసివేయాల్సి వచ్చింది. గతేడాది సెప్టెంబరులో తన వ్యాపార సామ్రాజ్యాన్ని కుమారులకు అప్పగించారు. ప్రస్తుతం తన సంస్థలకు గౌరవ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

# విమానం గాల్లో ఉండగా ఊడిన టైరు..

**వాషింగ్టన్, మార్చి 8:** అమెరికాలోని ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానం గాల్లో ఉండగా దాని టైరు ఊడిపడింది. అప్రమత్తమైన పైలట్లు వెంటనే దారిమళ్లించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. వివరాల్లోకి వెళితే, యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777-200 విమానం అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. అయితే టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనక వైపున ల్యాండింగ్ గేర్‌లోని ఓ టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడింది. దీంతో వాహనం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. టైరు ఊడిన విషయాన్ని గుర్తించిన పైలటర్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించి లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దించేశారు. అది




సురక్షితంగా ల్యాండ్ అయిందని అందులోని ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి పంపించామని ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయంలో విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ మోడల్‌ను డిజైన్ చేశారు. తాజా ఘట నపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# ఎన్నికల బాండ్ల గడువుపై 11న సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు గడువు పొడిగించాలన్న ఎస్‌బీఐ పిటిషన్‌పై సుప్రీం కోర్టు మార్చి 11న విచారణ జరపనుంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో ఐదుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై ఈ నెల11న విచారణ జరపనుంది. మరోవైపు, ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6లోపు ఈసీకి సమర్పించాలంటూ గత నెలలో సర్వోన్న న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించడంలో విఫలమైన ఎస్‌బీఐపై ఏడీఆర్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పైనా అదే రోజు వాదనలు విననుంది. దేశంలో ఎన్నికల బాండ్లను రద్దు చేయడంతోపాటు 2019 ఏప్రిల్ 12 నుంచి కొనుగోలు చేసిన బాండ్ల వివరాలను ఈ నెల 6వ తేదీ లోపు ఎన్నికల సంఘానికి సమర్పించాలని ఎస్‌బిఐని ఆదేశిస్తూ ఫిబ్రవరి 15న సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అలాగే, మార్చి 13నాటికి ఎన్నికల బాండ్లు ఇచ్చినవారి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బాండ్ల వివరాలను వెల్లడించేందుకు జూన్ 30 వరకు గడువు ఇవ్వాలంటూ ఈ నెల 4న ఎస్‌బీఐ సుప్రీం కోర్టును అభ్యర్థించింది. దీనిపై తీవ్ర అభ్యంతరం తెలిపిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఎన్నికల బాండ్ల వివరాలు సమర్పించడంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించలేదని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ..సుప్రీం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు దాతల వివరాలు, విరాళాలు మొత్తాన్ని ప్రజలకు వెల్లడించకూడదనే ఉద్దేశంతోనే బ్యాంకు అధికారులు గడువు కోరుతున్నారని ఆరోపిస్తోంది.

# పెళ్లికి రెండు గంటలముందే జిమ్ ఓనర్ హత్య

**న్యూఢిల్లీ, మార్చి 8:** కొద్దిగంటల్లో పెళ్లిచేసుకోబోతున్న నవవరుడిని కన్న తండ్రే స్వయంగా కత్తితో పొడిచి హత్యచేసిన ఉదంతం దక్షిణ ఢిల్లీలో చోటుచేసుకుంది. జిమ్‌ఓనర్ గౌరవ్ సింఘాల్‌ను ఆతని తండ్రి రంగాలాల్ హత్యచేసినట్లు అరెస్టుచేసి పోలీసులు తెలిపారు. కొడుకు తనను పదేపదే కించపరచడం, అవమానకరంగా మాట్లాడుతుండటంతో సహించలేకపోయానని అందుకే ఆతడిని హత్యచేసినట్లు పోలీసులకు వివరించాడు. ఫిట్‌బాక్స్ జిమ్‌ను నడుపుతున్న గౌరవ్ ముఖంపైనా, ఛాతిలోను 15కుపైగా కత్తిపోట్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దక్షిణ ఢిఇలీఓలలోని దేవ్లి ఎక్స్‌టెన్షన్‌లోని తన ఇంట్లోనే ఈ ఘాతుకం జరిగినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. అందులోనూ మరికొద్దిగంటల్లోనే ఆతడు పెళ్లిచేసుకోబోతున్నాడు. సరిగ్గా ఈసమయంలో ఆతడిని కన్నతండ్రే హత్యచేయడం అందరినీవిస్తుపోయేలా చేసింది. అతిథులందరూ వచ్చి వివాహ ఊరేగింపుకోసం సిద్ధంగా ఉన్నారు. భారీ ఎత్తున సంగీతాన్ని కూడా ఏర్పాటుచేసారు. అయితే ఈవేడుకలకు ఎంతకూ గౌరవ్ రాకపోవడంతో అందరికీ అనుమానం వచ్చింది. అందరూ గాలింపుచేయగా ఆతని



మృతదేహం పార్కులో రక్తపు మడుగులో పడి ఉండగా గుర్తించారు. గురువారం ఉదయాన్నే ఆతడి మృతదేహం రాజుపార్క్‌లో తేలడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారని, అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారని డిసిపి అంకిత్‌చౌహాన్ తెలిపారు. హత్యజరిగిన తర్వాత ఆతడి తండ్రి కనిపించకుండా పోవడంతో అనుమానించి పోలీసులు గాలింపు చేపట్టారు.

# ఎలక్ట్రిక్ బైక్‌ట్యాక్సీలపై కర్ణాటక నిషేధం

**బెంగళూరు, మార్చి 8:** ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీలపై కర్ణాటక ప్రభుత్వం నిషేధం విధించింది. ఇవి మహిళలకు సురక్షితంగా లేవని చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. మహిళాదినోత్సవం రోజున కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీల నిర్వహణపై నిషేధం విధించింది. ఇవి మహిళలకు సరక్షితంగా లేకపోవడంతో పాటు మోటారు వాహనాల చట్టాన్ని ఉల్లంగిస్తున్నట్లు తాము గుర్తించామని వెల్లడించింది. ఈ మేరకు 2021 నాటి ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీ స్కీమ్‌ను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని యాప్ ఆధారిత ప్రైవేటు సంస్థలు మోటారు వాహనాల చట్టం నిబంధనలను ఉల్లంఘించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ప్రయాణాలకు అనువు గాని ఈ ద్విచక్ర వాహనాలను ట్రాన్స్‌పోర్టు వాహనా లుగా ఉపయోగిస్తున్నట్లు తేలింది. ఇక, ఈ స్కీమ్ వల్ల పన్నులు వసూలు చేయడం కూడా కష్టంగా మారింది.

# తెలంగాణను హెల్త్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతాం



## జాతీయ స్థాయిలో నిమ్స్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతాం

### వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** తెలంగాణను హెల్త్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. నిమ్స్ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ ఉందనీ, దానిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం నిమ్స్‌లో రూ.12 కోట్లతో నూతనంగా నిర్మించిన డిఎస్‌ఏ ల్యాబ్, రూ.5 కోట్లతో నిర్మించిన సిపిఆర్ స్కిల్ ల్యాబ్‌లను మంత్రి దామోదర ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, యుఎస్ కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉస్మానియా, గాంధీ, కాకతీయ ఆసుపత్రితో పాటు నిమ్స్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు నిరంతరం సేవలు అందించడం ద్వారా రాష్ట్రానికి హెల్త్ డెస్టినేషన్‌గా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మెడికల్ టూరిజంతో పాటు హెల్త్ ఎడ్యుకేషన్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు కార్యాచరణను రూపొందిస్తు న్నట్లు తెలిపారు. వచ్చే 20 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, వైద్యరంగాలలో మరింత అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం తగిన ప్రణాళికను రూపొందిస్తుందన్నారు.

అనంతరం నిమ్స్ ఆసుపత్రి విస్తరణ పనులను పరిశీలిం చారు, విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా నిమ్స్ డైరెక్టర్‌తో చర్చించారు. అడ్వాన్స్‌డ్ హై పిడిలిటీ టెక్ ఎనేబుల్డ్ క్రిటికల్ కేర్ సిమ్యులేషన్ స్కిల్ ల్యాబ్‌ను దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా నిమ్స్‌లో ప్రారంభించినందుకు డైరెక్టర్ డా.బీరప్పను అభినందించారు.

కాగా, నిమ్స్ ఆసుపత్రిలో కొత్తగా 39 మంది అసోసియేట్ ప్రొఫెసర్లతో పాటు 300 మంది స్టాఫ్ నర్స్‌లకు నియామక పత్రాలను మంత్రి రాజనర్సింహ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ డా.నిమ్మ సత్యనారాయణ, కార్డియాలజీ విభాగాధిపతి సాయి సతీష్‌తో పాటు నిమ్స్‌కు చెందిన వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం

## మాజీ మంత్రి, హరీశ్‌రావు



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమ స్యలను గాలికి వదిలేసి.. అనాలోచితంగా వ్యవహ రిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మండిపడ్డారు. సిద్ధిపేట నియోజక వర్గంలోని నారాయణరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 300 మంది మహిళలకు శుక్రవారం ఆయన కుట్టు మిషన్లు పంపిణీ చేసి మాట్లాడారు. గత ఎండాకాలం కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయించి చెరువులు, కుంటలు,చెక్ డ్యాంలను నింపుకున్నామని తెలిపారు. నిండు ఎండా కాలంలో పంటలు ఎండిపోకుండా కాపాడుకున్నామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయమే ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ప్రచారం చేస్తూ నీళ్ల విడువడం లేదన్నారు. నీళ్లఅందక రైతులు కష్టాలు పడుతున్నా ప్రభు త్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభు త్వంపై పోరాటం సాగిస్తామన్నారు. సిద్ధిపేట ప్రజలు నాపై చూపిన ప్రేమను ఎన్నడూ మరిచిపోనన్నారు. సిద్ధిపేట అభివృద్ధితోపాటు ప్రజలను కాపాడు కోవడం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, మారెడ్డి రవీందర్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 461 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట), మార్చి 8, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతీబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి పలు సమస్యలపై వచ్చిన ప్రజలు వినతిపత్రాలను అధికారు లకు అందజేసారు. శుక్రవారం ప్రజావాణిలో 461 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 74,రేషన్ కార్డుల కోసం 54,ఇందిరమ్మ ఇండ్ల కోసం 139,మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 105 దరఖాస్తులతో పాటు ధరణీ,పెన్షన్లు, ఇతర సమస్యలపై సైతం పలు దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి,ప్రజావాణీ నోడల్ అధికారి దివ్య దేవరాజన్,ఇతర అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వాణి కార్యక్రమం నిర్వహిస్తుందని, ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ లోనమోదు చేయడంతోపాటు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని డా.చిన్నారెడ్డి దరఖాస్తుదారులకు భరోసా ఇచ్చారు.వచ్చిన దరఖాస్తు దారులను చిన్నారెడ్డి పలుకరిస్తూ దరఖాస్తులను స్వీకరించడంతో దరఖాస్తు దారులు సంతోషం వ్యక్తం చేసారు.

# మహిళలకు ప్రధాని మోడీ పెద్దపీట

## బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశంలోని మహిళలకు అశేష గౌరవం ఇస్తూ పెద్ద పీట వేస్తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ లకు బహుమతిగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌పై ఉన్నటువంటి రూ.300రూపాయల సబ్సిడీనికి మార్చి 2025 సంవత్సరం వరకు పొడగిస్తు న్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందని, అంతేకాకుండా ఉజ్వలేతర గ్యాస్ సిలిండర్‌పై కూడా రూ.100లు తగ్గిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి దన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సతీమణి పద్మశ్రీ సుధామూర్తికి రాష్ట్రపతి కోటాలో ప్రధాని నరేంద్రమోడీ రాజ్యసభకు నామినేట్ చేయడం మహిళలంతా గర్వించదగిన విషయం అన్నారు. సుధామూర్తి సేవలు దేశానికి మరింత అవసరం అని భావించిన ప్రధానిమోడి స్త్రీ శక్తికి ఇచ్చిన ప్రోత్సాహం ఇది అన్నారు. సుధామూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్, గేట్స్ ఫౌండేషన్ ప్రజాఆరోగ్య విభాగాలలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సంఘసేవకురాలుగా, కంప్యూటర్ ఇంజనీర్‌గా జీవితాన్ని ప్రారంభించి అనేక అనాధ ఆశ్రయా లను స్థాపించి అభాగ్యులను ఆదుకుంటు న్నారన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

## రామగుండం సోలార్ ప్లాంట్

### 176 మెగావాట్లకు విస్తరణ

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)కి చెందిన ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను 176 మెగావాట్లకు విస్తరింప చేయాలని ఆ సంస్థ యాజమాన్యం ఆలోచన చేస్తోంది. దీనికి సంబంధించి ప్రణాళికల రూపకల్పనలో నిమగ్నమైంది. ఇప్పటికే 100 మెగావాట్ల సామర్థ్యంతో దేశంలోనే అతి పెద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్టీపీసీ ఇప్పటికే రికార్డు సృష్టించింది. ఎన్టీపీసీ రామగుండం తదితర 4,200 మెగావాట్ల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఎన్టీపీసీ ప్రధాన లక్ష్యం విద్యుత్ ఉత్పత్తికి అదనంగా, గ్రీన్ బెల్ట్, మియావాకీ అడవుల పెంపకం, రూఫ్ టాప్, టౌన్‌షిప్‌లో గ్రౌండ్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌లు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులను అభివృద్ధి చేయడం ద్వారా పరాయవరణ పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటోందని సంస్థ యాజమాన్యం వెల్లడించింది.

# ఆసుపత్రిలో అన్నను పరామర్శించిన రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 8:** గుండెపోటుతో మాదాపూర్ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన సోదరుడు తిరుపతిరెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. తిరుపతిరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. గురువారం తిరుపతిరెడ్డికి గుండెపోటు రావడంతో చికిత్స కోసం మాదాపూర్ మెడికవల్ ఆసుపత్రికి తరలించారు. తిరుపతిరెడ్డికి యాంజియోగ్రామ్ చేసిన వైద్యులు... గుండె రక్తనాళాల్లో బ్లాక్స్ ఉన్నాయని గుర్తించారు. వెంటనే ఆయనకు స్టెంట్స్ వేశారు. ప్రస్తుతం తిరుపతిరెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు. రానున్న రోజుల్లో లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థిగా సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడు అయిన తిరుపతిరెడ్డి పోటీ చేస్తారని గత కొన్ని రోజులుగా ప్రచారం సాగుతోంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ తిరుపతిరెడ్డి పేరుతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఈ ప్రచారం ఊపందుకుంది. ప్రస్తుతం సిఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ బాధ్యతలను తిరుపతి రెడ్డి చూసుకుంటున్నారు. అయితే తమ కుటుంబం నుంచి ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయడం లేదని సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల మీడియా చిట్‌చాట్‌లో తెలిపారు.

# జిఓ 3ని తక్షణమే రద్దు చేయాలి

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి

### భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత డిమాండ్



ధర్నా చేపట్టిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 8, ప్రభాతవార్త:** ఉద్యోగ నియామకాలలో ఆడ బిడ్డలకు అన్యాయంచేసే జిఓ నంబర్ 3ను తక్షణమే రద్దు చేయాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో జిఓ నంబర్ 3ను రద్దు చేయాలని, మహిళలకు ఉద్యోగాల్లో 33శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత జాగృతి ఆధ్వర్యంలో ఆమె ధర్నా చేపట్టారు. ప్రభుత్వం మారితే పాత ప్రభుత్వంలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేస్తూ మంచిపాలన అందిస్తారని ప్రజలు ఆశిస్తూ ఉంటారని, కానీ కొత్త ప్రభుత్వం మహిళల హక్కులను కాలరాస్తూ అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. 2022లో అప్పటి సిఎం కేసీఆర్ మహిళా రిజర్వేషన్ల కోసం కోర్టులో కేసు వేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కేసును ఉపసంహరించుకుని జీవో నెంబర్ 3ను ఇచ్చిందని మండిపడ్డారు.

పదేళ్లుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎంతో ఆనందంగా జరుపు కుంటూ ఉంటే ఈసారి ఇందిరాపార్కు వద్ద ధర్నా చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలమంతా చాకలి ఐలమ్మ వారసులమని,న్యాయం జరిగేవరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జీవో నెంబర్ 3పై రివ్యూ చేసి, దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ధర్నాకు మద్దతు తెలుపుతూ ఆడబిడ్డలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా భారత జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్న కవితకు ఉద్యమాభినందనలు తెలియచేశారు. మేడిగడ్డను బూచిగా చూపిస్తూ నీళ్లను ఆపేశారని ఆరోపించారు. మాజీ ఉద్యోగ సంఘాల నేత, తెలంగాణ బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ దేవీ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అన్యాయం ప్రజలకు తెలియచేస్తూ, ఉద్యోగ నియామకాలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టటం అభినందనీయమని అన్నారు.

## ఆర్టీసి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఎస్‌డబ్ల్యు, ఐఎన్‌టియుసి డిమాండ్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆర్టీసీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యుయు,ఐఎన్టీయూసీ డిమాండ్ చేసింది. గత బీఆర్ఎస్ హయాంలో బకాయి ఉన్న రెండు పే స్కేల్‌లతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిందని గుర్తు చేశారు. ఈమేరకు ఎస్‌డబ్ల్యు, ఐఎన్‌టీయూసి రాష్ట్ర సెక్రటరీ జనరల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి ఒక ప్రకటనలో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలసి అనేక దఫాలు విన్నవించడం జరిగిందన్నారు.

గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఆర్టీసీ కార్మికులను మోసం చేసిందన్న కారణంతో కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గెలిపించారనీ, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్లమెంట్ ఎన్నికల కోడ్ వెలువడే ముందే సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించానలి ఈ సందర్భగా వారు డిమాండ్ చేశారు.

# ఎస్సారెస్పీ కాలువలోపడి ముగ్గురు యువకులు గల్లంతు

**నిజామాబాద్, మార్చి 8, ప్రభాతవార్త నెట్‌వర్క్:** మహాశివరాత్రి పండుగ దినాన నిజామాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ లక్ష్మీ కాలువలో పడి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. గల్లంతైన వారు నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం గన్యాతండాకు చెందిన యువకులు సాయినాథ్, లోకేష్, మున్నాగా గుర్తించారు. వీరు ముప్కాల్ మండల పరిధిలోని ఎస్సారెస్పీ లక్ష్మీకాలువలో ఈతకొట్టేందుకు దిగడంతో అందులో జారిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా జక్రాన్‌పల్లి గణ్య తండాకు చెందిన ఆరుగురు యువకులు అద్దెకు వాహనం తీసుకుని పోచంపాడ్ ప్రాజెక్ట్ వద్దకు వెళ్లారు. వారిలో ముగ్గురు నీటిలో కొట్టుకు పోయారు. ఒకరిని కాపాడబోయి మరొకరు నీటమునిగినట్లు స్నేహితులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, అధికా రులు అక్కడికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం లక్ష్మీకాలువకు నీరు విడుదల అవుతుండటంతో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది. దీనితో నీటి విడుదలను నిలుపుదల చేసి గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టారు. సమాచారం అందుకు యువకులు తల్లిదండ్రులు లక్ష్మీకాలువ వద్దకు చేరుకుని కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

# లిక్కర్ స్కామ్ డైవర్ట్ కోసం కవిత ఉపవాస పాట్లు

## టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత

**హైదరాబాద్,మార్చి8,ప్రభాతవార్త:** లిక్కర్ స్కామ్ డైవర్ట్ చేయడానికి కవిత శివరాత్రి నిరాహారదీక్షలు చేస్తున్నారని టిపిసిసి అధికారప్రతినిధి కల్వసుజాత విమర్శించారు. శుక్రవారం గాంధీభవన్ లో విలేఖరులతో మాట్లాడుతూ కవిత స్వలాభం కోసమే డ్రామాలు చేస్తుందని ఆరోపించారు. మహిళలకు ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె అన్నారు. కాంగ్రెస్ మహిళా పక్షపాతి అని చెప్పారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన దూసుకుపోతుందని డికె అరుణ రాజకీయా భవిష్యత్ కోసం పనిచేసింది కానీ మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల అభివృద్ధి కోసం పనిచేయలేదని ఆమె ఆరోపించారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు స్థానిక డికె అరుణ ఎందుకు జాతీయ హోదా అడగలేదని ఆమె నిలదీశారు. కాళేశ్వరం కెసిఆర్‌కు ఏటిఎం అని నిందించింది బిజెపి అని ఆమె గుర్తుచేశారు. కేంద్రమంత్రిని కెసిఆర్ రండా అని సంభోధించినపుడు కెటిఆర్ ఎందుకు మాట్లాడలేదని ఆమె గతం నెమరేసుకున్నారు.

# రూ.372 కోట్ల గొర్రెల సొమ్ము ఎక్కడ?

## దయనీయంగా 85 వేల మంది లబ్ధిదారులు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రభుత్వ గొర్రెలు కోసం బడుగు వర్గాలు చెల్లించిన 372 కోట్ల రూపాయల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకమైంది. ప్రభుత్వ గొర్రెలు వస్తాయనే ఆశతో అందిన కాడల్లా అప్పులు చేసి తమ వాటా సొమ్మను చెల్లించిన లబ్దిదారుల పరిస్థితి దయనీయంగా మారింది. గొర్రెల రాక, తాము కట్టిన సొమ్ము బ్యాంకుల్లో స్థంభించిపోవడంతో గొల్ల, కురుమలు ఆందోళన చెందుతున్నారు. ఈ విధంగా తెలంగాణ వ్యప్తంగా దాదాపు 85 వేల మంది రెంటికీ చెడిన రేవడిలా తయారైందని వాపోతున్నారు. మరోపక్క తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గొల్లలు, కురుమలకు సబ్సిడీపై 21 గొర్రెలు (యూనిట్) పంపిణీ పథకాన్ని చేపట్టారు. యూనిట్ ధర 1.75 లక్షల రూపాయల్లో ప్రభుత్వ వాటాగా 1,31,250 రూపాయలు భరించగా, లబ్దిదారుని వాటా కింద ఒక్కొక్కరూ 43,750 రూపాయల మొత్తాన్ని డిడిలు తీసి చెల్లించారు. సుమారు 32 వేల మందికి అప్పటి ప్రభుత్వం సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేసినా తదుపరి దీన్ని అమలు చేయడంలో జాప్యం చేసింది. ఎన్నికల ముందు మళ్లీ అమలు చేసేందుకు యత్నం చేసినా అది సాధ్యం కాలేదు. దీంతో దాదాపు 85 వేల మందికి గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాల్సి ఉంది. ఈ విధంగా 85 వేల మంది ఒక్కొక్కరూ తమ వాటా సొమ్ము 43,750 రూపాయల చొప్పున మొత్తం 372 కోట్ల రూపాయలు బ్యాంకుల్లో డిడిల రూపంలో జమ చేశారు. అయితే ఎన్నికలు రావడం తదపరి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టడంతో ఈ పథకం అమలుపై ఒకింత సందిగ్ధం ఏర్పడింది. దీనికి తగినట్లుగా గొర్రెల పంపిణీలో కుంభకోణాలు ఇటీవల వెలుగులోకి రావడంతో అసలు ఈ పథకం అమలు చేస్తారా లేదా అనేది సందిగ్ధంగా తయారైంది.

## ఎన్‌హెచ్‌ఎం నిధులు విడుదల చేయకుంటే

# బిజెపి కార్యాలయాలు ముట్టడిస్తాం

### ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు నర్సింహ

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పని చేస్తున్న 17 వేల మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ డిమాండ్ చేశారు. కేంద్రం ఈ నిధులను వెంటనే విడుదల చేయని పక్షంలో బీజేపీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేసిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై బీజేపీ నేతలు విమర్శలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ విషయంపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందనీ, అదే విధంగా వేతనాలు చెల్లించాలన్న డిమాండ్‌తో ధర్నా చేసిన ఉద్యోగులు ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్‌ను కలవగా ఆయన కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల నిధులు రావాల్సి ఉందన్న విషయాన్ని తెలిపారన్నారు. మూడు నెలలుగా 17 వేల మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆకలితో అలమటిస్తున్నారనీ, ఈ విషయంపై బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు రాజకీయ విమర్శలు మాని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు వేతనాలు మంజూరు చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని నర్సింహ డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల పట్ల హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికాదు

## తీవ్రంగా ఖండించిన పిఆర్‌టియు టిఎస్

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగుల పట్ల మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై పీఆర్‌టీయూ టీఎస్ నేతలు మండిపడ్డారు. ఉద్యోగుల వేతనాల పట్ల మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని.. వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు డిమాండ్ చేశారు. భారతదేశ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రీతిలో 35 రోజులు తమ వేతనాలను, ఉద్యోగాలను సైతం ఫణంగా పెట్టి నిర్వహించిన సకల జనుల సమ్మె భారత పార్లమెంట్‌ను సైతం కుదిపేయడం ద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని వారు గుర్తు చేశారు. ఇట్టి విషయాలను మరిచిపోయి ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు.

# 12న లక్ష మంది మహిళలచే రాష్ట్ర స్థాయి మహిళా సదస్సు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 12వ తేదిన సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో దాదాపు లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలచే రాష్ట్ర మహిళా సదస్సు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న మహిళా సదస్సు ఏర్పాటపై జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. డిజిపి రవిగుప్తా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రహదారులు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరాజు, హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావులు ఈ టెలికాన్ఫరెన్సులో పాల్గొన్నారు. లక్ష మంది మహిళలచే ఈనెల 12వ తేదిన నిర్వహించే రాష్ట్ర మహిళా సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అవుతారాని తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయ బృందాల సభ్యులు పాల్గొనే అన్ని విధానాలు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాట్లు, పార్కింగ్, హాజరయ్యే మహిళలకు అన్ని ఏర్పాట్లపై సిఎస్ సమీక్షించారు.

# క్రెడాయ్ ప్రాపర్టీ షోలో 100కు పైగా ప్రాజెక్టుల ప్రదర్శన

## ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 13వ ఎడిషన్‌ను రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభం అయింది. ఈనెల 10వ తేది వరకు ఈ ప్రాపర్టీ షో ఉంటుందని, 100 కంటే ఎక్కువ రేరా ఆమోదించబడిన ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ ప్రసిడెంట్ వి.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ప్రొత్సాహకరంగా ఉందని, నివాస, వాణిజ్య, రిటైల్ రియల్ ఎస్టేట్‌లో నిరంతర వృద్ధిని సాధిస్తోందన్నారు.

ఫిబ్రవరిలో, రాష్ట్రం నమోదైన ఆస్తుల పరంగా 21శాతం పెరుగుదలను నమోదు చేసిందన్నారు. గత యేడాదితో పోలిస్తే నమోదైన ఆస్తుల విలువలో 42శాతం పెరుగుదల కనిపించిందన్నారు. ఇది సెగ్మెంట్‌ల వారీగా రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా సూచిస్తుందన్నారు. రూ.25 నుంచి 50లక్షల ధరల శ్రేణి గృహాలకు డిమాండ్ బాగుందన్నారు. మార్చి 10వ తేది వరకు హైటెక్స్‌లో జరిగే ప్రాపర్టీ షోను సందర్శించి తమ అవసరాలకు సరిపోయే ప్రాజెక్టును ఎంచుకోవాలని, డెవలప్స్ నుంచి ప్రత్యేక స్కీమ్‌లను పొందాలని సూచించారు. నగరంలో ప్రాపర్టీ ధర వేగంగా పెరుగుతుందన్నారు. డెవలపర్లు, మెటీరియల్ విక్రేతలు, నిపుణులు, ఆర్థిక సంస్థలతో సహా నిర్మాణ పరిశ్రమలోని వాటాదారులకు సమగ్ర వేదికగా ప్రాపర్టీ షో సేవలు అందిస్తుందన్నారు. ఎలక్ట్ క్రెడాయ్ ప్రసిడెంట్ ఎన్.జైదీప్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఒక ఆశాదీపంగా నిలుస్తుందన్నారు. కొను గోలుదారులు, అమ్మకందారులు అభివృద్ధి చెందడానికి ఒక ఆశాదీపంలా నిలుస్తుందన్నారు. కొనుగోలు దారులు, అమ్మకందారులు అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఇక్కడ ఉందన్నారు. జనరల్ సెక్రటరీ జగన్నాథరావు మాట్లాడుతూ క్రెడాయ్ ప్రాపర్టీ షో హైదరాబాద్‌లో మరిన్ని అవకాశాలకు తలుపులు తెరుస్తుందన్నారు. నగరం స్థిరమైన వ్యాపార దృశ్యం, ప్రపంచ వ్యాప్తంగా పలు సంస్థలను ఆకర్షిస్తూనే ఉంద న్నారు. దాని ఆర్థిక వృద్ధికి తోడ్పాటుని అందిస్తుందన్నారు. ప్రభుత్వం చురుకైన వైఖరి, గణనీయమైన పెట్టుబడిని ఆకర్షించడంలో వారి విజయ వంతమైన ప్రయత్నాలు చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ



కొత్తపల్లిరాంబాబు, వైఎస్ ప్రసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, మురళీమోహన్, శ్రీకాంత్, ఉపాధ్యక్షులు మనోజ్‌కుమార్ అగర్వాల్, కోశాధికారి, సంయుక్త కార్యదర్శులు క్రాంతికిరణ్‌రెడ్డి, నితీష్‌రెడ్డి, ప్రాపర్టీ షో నిర్వహణ కమిటీ సభ్యులు, కన్వీనర్లు ఎం.శ్రీరాం, వంశీచందర్‌రెడ్డి, యూత్ వింగ్ కో ఆర్డినేటర్ ఎం.అరవింద్, ఆనందరావు,పవీన్, సెక్రటరీ సివైడబ్ల్యు ధీరజ్‌లు ఉన్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

## మహిళలకు సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో మహిళల ప్రాతినిథ్యం,భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. మహిళల సాధికారితతో పాటు ఆర్థిక స్వావలంబనకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికి రూ.500 గ్యాస్ సిలిండర్ గ్యారంటీలను కొత్త ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు,సమాన హక్కులు దక్కాలని సిఎం ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరలోనే మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపడుతామన్నారు. మహిళలకు అండగా ఉండేలా తమ ప్రభుత్వం మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తుందని అన్నారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం తప్పకుండా దేశ మందరి దృష్టిని ఆకర్షిస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

## ఫోన్ టాపింగ్‌లపై విచారణ చేయండి

### పంజాగుట్ట పిఎస్‌లో న్యాయవాది అరుణ్‌కుమార్ ఫిర్యాదు

**హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్‌టాపింగ్‌లపై సమగ్రమైన విచారణ జరిపించాలని న్యాయవాది అరుణ్‌కుమార్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు శుక్రవారం రాత్రి పంజాగుట్ట సిఐని కలిసి ఫిర్యాదు కాపీ అందజేశారు. ఈసందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఫోన్ టాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కెసిఆరే ప్రధాన నిందితుడని ఆయనను ఏ1గా చేర్చి కేసు దర్యాప్తు చేయాలన్నారు. కేంద్రహోంశాఖ ప్రత్యేక అదేశాలతో మాత్రమే ఫోన్ సంభాషణలు వినే అవకాశం ఉంటుందని అందుకు విరుద్ధంగా అధికారులపై ఒత్తిడి చేసి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఈమొత్తం వ్యవహారంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ లబ్ధి కోసమే జరిగినందున తక్షణమే విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఒకేఒక్క పరుగుతో గెలిచిన యుపి వారియర్స్

### చివరి వరకూ పోరాడి ఓడిన ఢిల్లీ కేపిటల్స్

**న్యూఢిల్లీ, మార్చి 8 :** మహిళల ప్రీమియర్‌లీగ్‌లో భాగంగా ఢిల్లీకేపిటల్స్‌తోజరిగిన ఉత్కంఠపోరులో యూపి వారియర్స్ ఒకే ఒక్కపరుగు తేడాతో విజయం సాధించింది. 1390 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌చేసిన ఢిల్లీ 19.5 ఓవర్లలో 137 పరుగులకు ఆలౌట్ అయింది. స్వల్ప లక్ష్యమే అయినప్పటికీ యూపి బౌలర్లు అద్భుతంగా రాణించి చివరి ఓవర్లలో వరుసగా వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును వణికించారు. ఢిల్లీజట్టులో కెప్టెన్ లానింగ్ 60 పరుగులుచేసింది. మిగిలినవారంతా విఫలం అయ్యారు. యూపి బౌలర్లలో దీప్తిశర్మ నాలుగు వికెట్లు తీయగా గ్రేస్ హ్యారిస్ సైమాఠాకూర్‌చెరొక రెండు వికెట్లు తీసారు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన యూపి నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు నష్టపోయి 138 పరుగులుచేసింది. దీప్తిశర్మ 59, ఎలీసా హీలే 29 పరుగులతో రాణిస్తే మిగిలిన బ్యాటర్లు నిరాశపరిచారు. యూపి బౌలర్లలో టిటాస్ సధు రాధాయాదవ్ చెరో రెండు వికెట్లు తీస్తే శికాపాండే,అరుంధతిరెడ్డి, జెఎస్‌జొనాసెన్ ఎలిస్ కాప్సీలు చెరొకవికెట్ తీసారు. యూపి వారియర్స్‌లో ఆలీసా హీలి తప్ప మిగిలినవారంతా నిరాశపరిచారు. తహిలా మెక్‌గ్రాత్ మూడే పరుగులుచేసింది. వన్‌డౌన్‌లో వచ్చిన దీప్తిశర్మ గ్రేస్ హ్యారిస్‌లు నాలుగో వికెట్‌కు 33 పరుగులు జోడించారు. తర్వాత బ్యాటర్లలో ఒక్కరుకూడా డబుల్ డిజిట్‌సాధించలేదు. శ్వేతా సెహ్రావత్ నాలుగు, పూనమ్ ఖమ్నర్ ఒకటి, సోఫీ ఎకిల్‌స్టోన్ ఎనిమిదిలు అలావచ్చి ఇలా వెళ్లారు. దీప్తిశర్మ అర్థసెంచరీ చేయడంతో యూపి ఆమాత్రం స్కోరైనాచేయగలిగింది.



# కానిస్టేబుల్ ఉద్యోగాల్లో నకిలీ బోనఫైడ్ సర్టిఫికెట్ల కలకలం

### వంద మంది శిక్షణా కేంద్రాల నుంచి వెనక్కి..క్రిమినల్ చర్యలకు సిఫార్సు

### అడ్డగోలుగా బోనఫైడ్ సర్టిఫికెట్లు ఇచ్చిన పాఠశాలలపైనా చర్యలు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు కొలువుల్లో చేరిన యువకుల్లో కొందరు నకిలీ బొనాఫైడ్ సర్టిఫికేట్లు సమర్పించినట్లు తేలడంతో వీరిని శిక్షణా కే ంద్రాల నుంచి ఉన్నపళంగా ఇళ్లకు పంపించారు. ఇలా శిక్షణా కేంద్రాల నుంచి వెనక్కు వెళ్లిన వారు వంద మంది వరకు వున్నట్లుగా తెలిసింది. వీరిపై క్రిమినల్ చర్యలకు పోలీసు నియామక మండలి సిఫార్సు చేసినట్లు సమాచారం. మరోవైపు నకిలీ బొనాఫైడ్ సర్టిఫికేట్లను జారీచేసిన పాఠశాలలపై పోలీసు శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ఈ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకుని, వాటి లైసెన్స్‌లను రద్దు చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు సన్నద్ధమవుతున్నారు.

పోలీసు శాఖలో రెండేళ్ల క్రితం చేబట్టిన నియామకాల్లో ఎంపికైన 13,944 మంది కానిస్టేబుళ్ల అభ్యర్థుల్లో కొందరు నకిలీ బోనాఫైడ్ సర్టిఫిరేట్లు ఇచ్చినట్లు తాజాగా తే లడం కలకలం రేపింది. కానిస్టేబుల్ కొలువుల్లో తెలంగాణ ప్రత్యేక పోలీసు విభాగం (టిఎస్ఎస్‌పి) మినహా సివిల్, సాయుధ బలగం తదితర విభాగాల్లో గత ఫిబ్రవరి నెల 21వ తేదీ నుంచి శిక్షణ మొదలయ్యింది. అంతకు ముందు పోలీసు కొలువులు సాధించిన అభ్యర్థులకు సిఎం రేవంత్ రెడ్డి ఎల్‌బి స్టేడియంలో నియామక పత్రాలు ఇవ్వడం తెలిసిందే. కాగా ఈ కొలువులకు ఎంపికైన వారిలో పది శాతం మంది గైర్హాజర్ కావడం ఒక ఎత్తయితే శిక్షణలో చేరిన వారిలో పలువురు నకిలీ బొనాఫైడ్ ప త్రాలు సమర్పించినట్లు తాజాగా వెలుగు చూసింది. పోలీసు కొలువుల్లో స్థానికులకు పెద్దపీట వేయడం తెలిసిందే. స్థానికత కోసం ఒకటవ తరగతి నుంచి ఏడవత తరగ తి వరకు వరుసగా నాలుగేళ్ల పాటు చదివిన వారికి ఆయా జిల్లాలలో రిజర్వేషన్ కోటా లభిస్తుంది. ఇతర జిల్లాలతో పోలిస్తే హైదరాబాద్‌లో పోలీసు కొలువుల సంఖ్య ఎక్కువగా వుండడం, దీని తరువాత సైబరాబాద్, రాచకొండలో కూడా ఎక్కువగానే ఖాళీలు వుండడంతో అనేక మంది అభ్యర్థులు తాము ఈ ప్రాంతంలో చదువుకునట్లు నకిలీ బొనాఫైడ్ సర్టిఫికేట్లను పోలీసు నియామక మండలికి సమర్పించారు. మొదట్లో ఈ విషయాన్ని పోలీసు శాఖ పెద్దగా పట్టించుకోకున్నా హైదరాబాద్‌లోని కొన్ని పా ఠశాలల నుంచే పదుల సంఖ్యలో బొనాఫైడ్ సర్టిఫికేట్లు రావడంతో దీనిపై దృష్టి సారించగా నకిలీల వ్యవహారం బట్టబయలయ్యింది. దీంతో నకిలీ బొనాఫైడ్ సర్టిఫికేట్ల ను సమర్పించిన వారిని గుర్తించిన పోలీసు శాఖ ఇందులో మొదటగా కొందరిని శిక్షణా కేంద్రాల నుంచి ఉన్నపళంగా ఇళ్లకు పంపించి వేసింది. మిగతా వారిని గుర్తించేం దుకు స్పెషల్ బ్రాంచి అధికారులు రంగంలో దిగారు. పోలీసు కొలువులకు ఎంపికైన వారు సమర్పించిన అన్ని సర్టిఫికేట్లను స్పెషల్ బ్రాంచి అధికారులు పరిశీలించసాగా రు. ఇందులో నకిలీ సర్టిఫికేట్లను సమర్పించిన వారిని గుర్తించి, వెంటనే శిక్షణా కేంద్రాల నుంచి తప్పించేందుకు చర్యలు తీసుకోసాగారు.

**అభ్యర్థులపై క్రిమినల్ చర్యలు, పాఠశాలపైనా చర్యలు**

ఇదిలావుండగా పోలీసు కొలువుల్లో నకిలీ బొనాఫైడ్ సర్టిఫికేట్లను ఇచ్చిన అభ్యర్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇలా చేయడం చ ట్ట ప్రకారం నేరం అయినందున, ఇలాంటి పనులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడమే సరైందని పోలీసు శాఖ భావిస్తోంది. నకిలీ బొనాఫైడ్ సర్టిఫికేట్లను ఇచ్చిన వారిని మొదట శిక్షణా కేంద్రాల నుంచి తప్పించి, ఆ తరువాత వారిపై క్రిమినల్ చర్యలకు ఆయా ప్రాంతాల పోలీసు స్టేషన్ల అధికారులను ఆదేశించాలని సర్కారు నిర్ణ యించినట్లుగా తెలిసింది. దీంతో పాటు ఈ నకిలీ బొనాఫైడ్ సర్టిఫికేట్లను జారీ చేసిన పాఠశాలల యాజమాన్యాలపైనా క్రిమినల్ చర్యలు తీసుకుని, వాటి లైసెన్స్‌లను రద్దు చేసేలా విద్యా శాఖను పోలీసు శాఖ కోరనుంది.

# శివనామస్మరణతో మార్మోగిన కీసరగుట్ట

### మహాశివరాత్రికి పెద్దఎత్తున భక్తజనం

### పాల్గొన్న రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్





కీసరగుట్టలో పూజలు చేస్తున్న రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, పూజలో పాల్గొన్న మాజీ మంత్రి ఈటల రాజేందర్ తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 8, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి దర్శించుకున్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగ భక్తులతో అంతా శివనామస్మరణతో మారుమోగింది. కీసరగుట్ట బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు విచ్చేసి శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్థానిక ఆర్డీఓ ఉపేందర్, తహసీల్దార్ అశోక్ ఆలయ ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో ఆయన ప్రత్యేకంగ దర్శనం ఏర్పాట్లను చేశారు. ఆ తరువాత అర్చక స్వాములు వేదపండితులు ఆయనను సన్మానించి ఆశీర్వచనం అందజేసి స్వామి వారి లడ్డూ ప్రసాదంలు అందజేశారు. ఈ సందర్భంగ విలేకరులతో బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు మాట్లాడుతూ కీసరగుట్టలో శ్రీస్వామి వారి దర్శనం గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సామాజిక ఆర్థిక కుల సర్వే ఎలాంటి విఘ్నాలు లేకుండ కొనసాగాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగ మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు ఈటల రాజేందర్‌ను సన్మానించి తీర్థ ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఈ కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగ పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఆలయ నిర్వాహకులు, పాలకవర్గం, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సూపర్ ఎల్‌నినో ఎఫెక్ట్?

### వర్షాలు, ఎండల్లో తీవ్ర వ్యత్యాసాలు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాల్లోను, ఎండల్లోనూ తీవ్ర వ్యత్యాసాలు చోటు చేసుకుంటున్నాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ సూపర్ ఎల్‌నినో పర్యవసానంగా ఈ సారి ఎండాకాలం కూడా త్వరితగతిన ప్రారంభమైందని చెబుతున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో నవంబరు, జనవరి నెలల మధ్య ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2 డిగ్రీలు ఎక్కువగా నమోదు కావడం విశేషం. ఈ నేపథ్యంలోనే ఫిబవరి నాలుగోవారం నుండి ఎండలు మంటపెట్టడం ప్రారంభించాయి. ఇక ఈ ఏడాది వానాకాలంలో సగటు కన్నా ఎక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ ఆ వర్షపాతం అంతా కేవలం వారం పది రోజుల్లోనే రికార్డు కావడం, ఆ తర్వాత వర్షాలే లేకపోవడం లాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందువల్లే గత ఏడాది అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో కలిపి 113.20 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 52.70 మిల్లీమీటర్లున మాత్రమే కురిసింది. దీంతో 53.45 మిల్లీ మీటర్ల లోటు ఏర్పడింది. అలాగే ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో కలిపి 12 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 100 శాతం లోటు నమోదైంది. ఈ తేడాల వల్లే నీటి వనరులు, భూగర్భజలాలు వేగంగా పడిపోతున్నాయి.

## బిసి గురుకుల సొసైటీ కార్యదర్శిగా సైదులు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శిగా బి సైదులను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. 2005 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం చార్మినార్ సర్కిల్ సీసీఎఫ్‌గా పనిచేస్తున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గురుకుల నియామక బోర్డులో సీనియర్ అధికారిగా సైదులు ఉండటంతో బోర్డు చైర్మన్‌గాను వ్యవహరించే అవకాశాలు ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

## కెటిఆర్‌కు మరో ప్రతిష్టాత్మక ఆహ్వానం

### ఐఐటి మద్రాస్‌లో ఎంట్రప్రెన్యూరల్ ఫెస్టివల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 8:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు మరో ప్రతిష్టాత్మక ఆహ్వానం అందింది. దేశంలోనే అత్యుత్తమ ఇంజినీరింగ్ విద్యా సంస్థల్లో మొదటి వరుసలో నిలిచే ఐఐటీ మద్రాస్ తమ విద్య సంస్థలో జరిగే ఎంట్రపెన్యూర్ సమ్మిట్ అనే కార్యక్రమంలో ప్రసంగించాల్సిందిగా కెటిఆర్‌ను ఆహ్వానించింది. ప్రతి ఏటా ఐఐటి మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎంట్రప్రెన్యూరల్ ఫెస్టివల్(ఈ-సమ్మిట్)లో కీలకోపన్యాసం చేయాలని కోరింది. ఐఐటి మద్రాస్‌లో ప్రతి ఏటా నిర్వహించే ఈ-సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి ఎంట్రపెన్యురల్ రంగంలో కీలకమైన వ్యక్తులను, సంస్థల అధిపతులను, పాలసీ మేకర్లను,ప్రముఖ వ్యక్తులను ఆహ్వానిస్తుంది.

కెటిఆర్‌కున్న అపారమైన అనుభవాన్ని పురస్కరించుకొని,భవిష్యత్ ఎంట్రపెన్యూరల్ ఔత్సాహికులకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కెటిఆర్‌కు పంపిన ఆహ్వానంలో ఐఐటి మద్రాస్ పేర్కొంది. 9,10 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించాల్సిందిగా కెటిఆర్‌కు పంపిన ఆహ్వానంలో విజ్ఞప్తి చేశారు. ఐఐటి మద్రాస్ విద్యార్థులు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దేశంలోనే అంతర్జాతీయ గుర్తింపు ఐఎస్‌ఓ సర్టిఫికేషన్ కలిగిన ఏకైక కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్,ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఒకరైన క్రిస్ గోపాలకృష్ణన్,హెచ్‌సిఎల్ సహ వ్యవస్థాపకులు అజయ్ చౌదరి వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించనన్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది.

## ఎస్‌బిఐలో మహిళా దినోత్సవం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో మహిళా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనపరచిన మహిళలను సత్కరించింది. అలాగే కేర్ హాస్పటల్‌తో కలిసి మహిళా సిబ్బంది, పదవీ విరమణ చేసిన వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించింది. అంతేకాకుండా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింది అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని దివ్యాంగుల సంస్థకు మారితి వ్యాన్, వీల్ చైర్‌ను




విరాళంగా అందించారు. దీన్ని పురష్కరించుకుని ఎస్‌బిఐ రేడీస్ క్లబ్ అధ్యక్షురాలు రష్మీ మాట్లాడుతూ లింగ వివక్షతను అధిగమించి మన చుట్టూ ఉన్న మహిళలకు అండగా నిలవాని కోరారు. అప్పుడు మాత్రమే ప్రతీ మహిళా తన నిజమైన సామర్థ్యాన్ని గ్రహించగలదన్నారు. సిజిఎం రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ మహిళల సహకారాన్ని గుర్తించి, వారిని అభినందించడంలో మెరుగైన ప్రపంచాన్ని సృష్టిస్తామన్నారు. అన్ని రంగాల్లోనూ సమానత్వం కల్పించాలని చెప్పారు. మహిళలు రాణించడానికి అవసమైన సహాయం, సమగ్ర వాతావరణాన్ని సృష్టించాలన్నారు. మహిళలు ఎదుర్కొనే ప్రత్యేక సవాళ్లను గుర్తించి, వాటిని పరిష్కరించడం, అధిగమించేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జనరల్ మేనేజర్ మంజుశర్మ, దేబాశిష్‌మిత్ర, డిజిఎం జితేంద్రశర్మ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షా విధానంలో భాషా పండితులకు అన్యాయం

### పేపర్-2లోని విభాగం-4లో గణితం, సైన్స్, సోషల్ ప్రశ్నలొద్దు

### లాంగ్వేజ్‌కి సంబంధించిన ప్రశ్నలివ్వాలంటున్న పండితులు

### వాటి వల్ల నష్టపోతున్నామంటున్న భాషాపండితులు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)లో గత కొంత కాలంగా భాషా పండితులకు అన్యాయం జరుగుతుందని భాషా పండితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేపర్-2లో తమకు సంబంధంలోని సబ్జెక్టుల నుంచి ప్రశ్నలను ఇవ్వడం వలన నష్టపోతున్నట్టు చెబుతున్నారు. సబ్జెక్ట్ టీచర్లకు ఇస్తున్నట్టుగా భాషా పండితులైన వారికి కూడా 60 మార్కులకు గణితం, సైన్స్‌లేదా సోషల్‌కి సంబంధించిన ప్రశ్నలను ఇస్తున్నారని అంటున్నారు. దాని వలన తాము టెట్‌లో 60 మార్కులను కోల్పోతున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేపర్-2 విభాగం 4లో సబ్జెక్టుకి సంబంధించిన ప్రశ్నలు ఇస్తున్నట్టుగా ..తమ లాంగ్వేజ్‌కి సంబంధించిన వాటిలో నుంచి ప్రశ్నలను ఇవ్వాలని కోరుతున్నారు. అలా ఇస్తేనే తమకు న్యాయం జరుగుతుందని చెబుతున్నారు.

**ఎన్‌సిఇఆర్‌టి నిబంధనలు ఏమిటంటే..**

ఉపాధ్యాయుల పోస్టులకు అర్హులు కావాలంటే బీఎడ్, పండిత శిక్షణ(తెలుగు, హిందీ, ఉర్దూ), డీఎడ్ లాంటి టీచర్ ట్రెయినింగ్‌తోపాటు టెట్‌లో ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి అని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్(ఎన్‌సీఈఆర్‌టీ) 2011లో నిబంధన తీసుకొచ్చింది. నిబంధన ప్రకారం ఎన్‌సీఈఆర్‌టీ ప్రతి ఏడాది 2 సార్లు సీ-టెట్ పేరుతో పరీక్షను నిర్వహిస్తోంది. అందులో పేపర్-1 పరీక్షను 150 మార్కులకు, పేపర్-2 పరీక్షను మరో 150 మార్కులకు నిర్వహిస్తారు. పేపర్-2లో 30 మార్కులు చైల్డ్ డెవలప్‌మెంట్‌కి, 30 మార్కులు లాంగ్వేజ్-1కి 30 మార్కులు, లాంగ్వేజ్-2కి 30 మార్కులతోపాటు గణితం, సైన్స్ లేదా సోషల్‌కి 60 మార్కులను కేటాయిస్తారు.

**నష్టం ఇలా జరుగుతుంది..**

ఇలా కేటాయిస్తున్న వాటిలో పేపర్-2లోని 4వ విభాగానికి చెందిన సబ్జెక్టుకి సంబంధించిన ప్రశ్నలు భాషా పండితుల(లాంగ్వేజ్ పండిట్స్‌)కి సంబంధం లేకుండా ఉంటాయి. ఇక్కడ భాషా పండితులకు సంబంధంలేని 60 మార్కులను సబ్జెక్టుల నుంచి రాయాల్సి వస్తుంది. బీఎడ్ శిక్షణను పూర్తి చేసిన అభ్యర్థులకు పేపర్-2 లో 4వ విభాగంలో వారి సబ్జెక్టుకి సంబంధించిన ప్రశ్నలను 60 మార్కుల కోసం అడిగినట్టుగా తెలుగు, హిందీ, ఉర్దూ పండిట్ మొదలైన భాషా శిక్షణను పూర్తి చేసిన విద్యార్థులకు కూడా పేపర్-2లో 4వ విభాగంలో వారి సబ్జెక్టుకి సంబంధించిన ప్రశ్నలను 60 మార్కులకు ఇవ్వడం వలన వారికి న్యాయం జరుగుతుందని భాషా పండిత అభ్యర్థులు చెబుతున్నారు.

**టెట్‌లో మార్పులు చేయాలి..**

టెట్ పరీక్షా విధానంలో మార్పులు చేయాలని భాషా పండితులు కోరుతున్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన టెట్‌లో తమకు అన్యాయం జరిగిందని.. భవిష్యత్‌లో నిర్వహించబోయే టెట్‌లో ఈ విధానాన్ని మార్చాలని కోరుతున్నారు. అయితే పక్కరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో టెట్‌లో గతంలో ఉన్న విధానాన్ని మార్చి.. పేపర్-2లోని విభాగంలో బీఎడ్ చేసిన వారికి వారి సబ్జెక్టుకి సంబంధించిన ప్రశ్నలను ఇస్తున్నట్టుగానే .. భాషా శిక్షణను పూర్తి చేసుకున్న వారికి లాంగ్వేజెస్‌కి సంబంధించిన వాటిలో నుంచే ప్రశ్నలను ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ త్వరలో నిర్వహించబోయే టెట్‌లో ఈ మార్పులను చేసిన భాషా పండితులకు న్యాయయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు ఉన్న వారికి పదోన్నతుల కోసం కూడా టెట్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఉపాధ్యాయులుగా కొనసాగుతున్న వారిలో సుమారు 10వేలకు పైగా భాషా పండిత ఉపాధ్యాయులు టెట్ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోం ది. అలాగే ఉపాధ్యాయులుగా లేని సాధారణ అభ్యర్థులు వారికి రెట్టింపు ఉంటారు.

## ఎస్‌ఐబిలో కాల్‌డేటా, హార్డ్‌డిస్కుల విధ్వంసంపై సిట్ విచారణ!

### మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావుతోపాటు

### నాటి బడాఅధికారులపై క్రిమినల్ చర్యలు?

### అక్రమాలపై ప్రభుత్వానికి అందిన ప్రాథమిక నివేదిక

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** రాష్ట్ర నిఘా విభాగంలో కీలకమైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లో కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసంపై పూర్తి స్థాయి విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించినట్లు తెలిసింది. ఆ వివరాల ఆధారంగా ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్‌రావుతోపాటు అప్పట్లో ఈ విభాగంలో బడా అధికారులుగా వున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయం తీసుకుందని సమాచారం. మరోవైపు ఎస్ఐబిలోని అక్రమాలపై నిఘా విభాగం అధికారులు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదికను అందించారని తెలిసింది. గత యేడాది డిసెంబరు 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి, 7న కొత్త సర్కారు కొలువు తీరాక ఎస్ఐబిలో జరిగిన అక్రమాల దందా నిజమేనని నిఘా విభాగం అంతర్గత విచారణలో తేలింది. ఎస్ఐబిలో ప్రణీత్‌రావు అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ వ్య వహారాలు చూసేవారు. ఆ సమయంలోనే ఎస్ఐబిపై అప్పట్లో ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ సహా పలు పార్టీలు తీవ్ర ఆరోపణలు చేశాయి. ఇలా ఆరోపించిన వారిలో నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా వున్నారు. అయితే దీనిని అప్పట్లో ప్రభుత్వంతోపాటు పోలీసు అధికారులు ఖండించారు. డిసెంబర్ 9న ఎస్ఓటిలో హార్డ్‌డిస్కులతోపాటు కాల్‌డేటా సహా మరికొన్ని వస్తువులు, ఉపకరణాలు ధ్వంసం అయినట్లు అనంతరం అక్కడ విధుల్లో చేరిన అధికారులు ఇటీవలే గుర్తించారు. డిఎస్‌పి ప్రణీత్‌రావు పనిచేసిన ఎస్ఓటిలో ఈ విధ్వంసం జరిగినట్లు తేలింది.

ఇటీవల జరిగిన బదలీలలో డిఎస్‌పి ప్రణీత్‌రావును సిరిసిల్లా జిల్లాకు బదలీ చేశారు. ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి కాల్‌డేటా విధ్వంసాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు చెప్పడంతో విషయం బహిర్గతమవడం తెలిసిందే. దీనిపై తీవ్రంగా స్పందించిన ఉన్నతాధికారులు ప్రణీత్‌రావుపై సస్పెన్షన్ వేటు వేసి విచారణకు ఆదేశించారు. ఇదే సమయంలో నిఘా విభాగం ఉన్నతాధికారులు నాటి ఘటనపై అంతర్గతంగా విచారణ పూర్తిచేసి సర్కారుకు ప్రాథమిక నివేదికను అందించారు. ప్రణీత్‌రావు వ్యవహార శైలి వెనుక నాటి బాస్‌ల ప్రోద్బలం వుందని ఆ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. వారి ఆదేశాలతోనే ఆయన ఈ అక్రమాలకు పాల్పడినట్లు నిఘా విభాగం అధికారులు తేల్చారు. దీనిపై మరింత లోతుగా విచారించాల్సిన అవసరం వుందని వారు ఆ నివేదికలో వెల్లడించినట్లు సమాచారం. సిట్‌కు నిఘా విభాగంలోని సీనియర్ అధికారి నేతృత్వం వహించే వీలుంది. నాటి ఘటనలో ఏం జరిగిందనే దానిపై సస్పెన్షన్‌కు గురైన డిఎస్‌పి ప్రణీత్‌రావును విచారించే వీలుంది. ఆయనతోపాటు అప్పట్లో ఆయన వెనుకవున్న నాటి ఎస్ఐబి బడా అధికారులను కూడా సిట్ విచారించే వీలుంది. మరోవైపు కాల్ డేటా, హార్డ్ డిస్కుల విధ్వంసంపై హైదరాబాద్ పోలీసులు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయనున్నారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్ఐబి వుండడంతో ఆ స్టేషన్‌లో దీనిపై కేసు నమోదు చేయనున్నారు.

# ఎన్‌బికె 109 గ్లింప్స్ రిలీజ్

దేశంలో అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుల్లో నందమూరి బాలకృష్ణ ఒకరు. ఆయన సినిమాలు మాస్, స్టైలిష్, యాక్షన్ సన్నివేశాల కలబోతతో సంపూర్ణ వినోదాన్ని పంచేలా ఉంటాయి.. అద్భుతమైన మాస్ డైలాగ్ డెలివరీ , రాయల్ లుక్స్ కారణంగా ఆయన అభిమానులు ఆయన్ని నటసింహ అంటూ ప్రేమగా పిలుస్తారు. ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న బాలకయ్య ఇపుడు బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లితో చేతులు కలిపారు.. రచయిత, దర్శకుడు బాబీ తన సినిమాల్లో హీరోలను కొత్తగాచూపుతారు.. అభిమానులతోపాటు సాధారణ; ప్రేక్షకులు మెచ్చేలా ఆయన హీరోల పాత్రలను మలిచే తీరు మెప్పిస్తుంది.. ఇపుడు బాలకృష్ణతో ఆయన కలిసి పనిచేస్తుండటం, సినీ ప్రియుల్లో , నందమూరి అభిమానుల్లో ఉత్సాహం నింపింది.. వీరి కాంబినేషన్‌లో కూల్ మాస్ యాక్షన్ ట్రాక్ బ్లాక్‌బస్టర్ రావటం ఖాయమనే అంచనాలు అందరిలో నెలకొన్నాయి..మార్చి 8న మహాశివరాత్రి పురస్కరించుకుని ఎన్‌బికె 109 '(వర్కింగ్ స్టిల్) నుంచి యూనిట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది... బాలకృష్ణ బాబీ కాంబినేషన్‌కారణంగా ఇప్పటికే ఏర్పడిన



భారీ అంచనాలను, ఈ గ్లింప్స్ మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంది.. యాక్షన్ సీక్వెన్స్‌తో రూపొందిన గ్లింప్స్‌లో నందమూరి బాలకృష్ణ ను దర్శకుడు బాబీ నాచురల్ బోర్న్ కింగ్‌గా చూపించారు.. కూల్ గా, ప్రశాంతంగా కన్పిస్తూనే తనదైన శైలిలో పవర్‌ఫుల్ డైలాగ్‌తో బాలయ్య అదరగొంట్టారు. ఈసినిమాలో నందమూరి బాలయ్య క్రూయలెస్ట్‌గా కూడ కన్పిస్తారని మేకర్స్ తెలిపారు.. తాజాగా విడుదలైన గ్లింప్స్ దానికి రుజువులా ఉంది.. బాలకృష్ణ తన టూల్ లుక్స్‌లో ఆయుధాలతోపాటు మద్యం బాటిల్‌ని తీసుకెళ్లటం కన్పించింది.. గూండాలు తనవైపు పరుగెత్తుకుంటూ వస్తుంటే, బాలయ్య కూల్‌గా మద్యం తాగటం కన్పించింది.. ఈ గ్లింప్స్ అభిమానులను, సినీప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్‌మీడియాలో సంచలనాలు సృష్టిస్తోంది. ఈచిత్రంలో బాలీవుడ్ స్టార్ బాబీడియోల్ నటించబోతున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. దీంతో బాలకృష్ణ,బాబీ డియోల్ మధ్య అదిరిపోయే సన్నివేశాలను ప్రేక్షకులు ఆశించనున్నారు.థమన్ సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది. త్వరలో మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు.

# 'శ్రీరంగనీతులు' చిత్రం విశేషాలు

సుహాస్, కార్తీక్ రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్యతారాగణంగా రూపొందుతున్న సుచినరతం 'శ్రీరంగ నీతులు'. ప్రవీణ్‌కుమార్ విఎస్ఎస్ దర్శకుడు.రాదావి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మించారు. ఏప్రిల్ 12న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, యువతంరం భావోద్వేగాలతో సినిమాలోని పాత్రలతో



తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథనాలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చేసినిమాలు చాలా అరుదుగా ఉంటాయన్నారు. మాసినిమా ఈ కోవలోకే వస్తుందన్నారు.. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందనవచ్చిందన్నారు. అజయ్ అరసాడ, హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన సంగీతం చిత్రానికి ప్రధాన ఆకర్షణ అని అన్నారు. తప్పకుండా ఈచిత్రం అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు. ఏప్రిల్ 12న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందని తెలిపారు..

# కశ్మీర్‌లో రెండు పాటల కోసం 'ఉషాపరిణయం' టీం పయనం



తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో కె.విజయభాస్కర్ ఒకరు.. మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టారు.. ఉషా పరిణయం రాబోతోంది.. ఈచిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉప శీర్షికగా పెట్టారు. విజయ్ భాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై కె.విజయ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో ఈచిత్రం రాబోతోంది.. ఇందులో విజయ భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తున్నారు తాన్వీ అక్షింత అనే అచ్చతెలుగమ్మాయి హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ఓ పాటను హీరో, హీరోయిన్లపై దుబాయ్‌లో చిత్రీకరించారు.. ప్రస్తుతం రెండు పాటల చిత్రీకరణ కోనం యూనిట్ కశ్మీర్‌కు పయనమైంది.. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఇప్పటి వకు జరిగిన చిత్రీకరణతోన టాకీ పార్ట్ పూర్తయిందని తెలిపారు.. ఇటీవల దుబాయ్‌లో ఓ పాటను చిత్రీకరించామని, ప్రస్తుతం మరో రెండు పాటల చిత్రీకరణ కోసం కశ్మీర్‌కు వెళ్తున్నామని తెలిపారు..యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రం తప్పకుండా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు.



న్యూ ఫొటో లుక్: దిశా పటానీ

# 'అల్లరి' నరేష్‌చే 'తెప్ప సముద్రం' టీజర్ లాంచ్

శ్రీమణి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బిగ్‌బాస్ ఫేం అర్జున్ అంబటి, చైతన్యరావు హీరోలుగా కొరమీను ఫేమ్ కిశోర్ దాత్రక్ హీరోయిన్‌గా రవి శంకర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'తెప్ప సముద్రం'.. సతీష్ రాపోలు దర్శకత్వంలో నీరుకంటి మంజుల రాఘవేందర్ గౌడ్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రానికి పిఆర్ మ్యూజిక్ అందించారు. శివరాత్రి పర్వదిన వేడుక సందర్భంగా తెప్ప సముద్రం టీజర్‌ను హీరో అల్లరి నరేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ, ఈచిత్రం టీజర్‌ను చూడగానే మంచి థ్రిల్‌ఫీల్ వచ్చిందన్నారు. కచ్చితంగా అందరికీ నచ్చుతుందని తెలపిఆరు.. ఈసినిమాను పెద్దహిట్ చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు.నిర్మాత నీరుకంటి మంజుల రాఘవేందర్ మాట్లాడుతూ, నేను ఎంతగానో అభిమానించే నటుడు అల్లరి నరేష్ అని, ఆయన చేతులమీదుగా టీజర్ రిలీజ్ చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు సంతోష్ రాపోలు మాట్లాడుతూ, మా సినిమా టీజర్ అల్లరి నరేష్ గారి చేతులమీదుగా రిలీజ్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏప్రిల్ 12న విడుదల అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో హీరో అర్జునప్ అంబటి తదితరులు మాట్లాడారు.

# 'ఓం భీమ్ బుష్' ఫస్ట్ సింగిల్

హీరో శ్రీవిష్ణు , ప్రియదర్శి , రాహుల్ రామకృష్ణ హుషారు ఫేమ్ శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన ఓం భీమ్ బుష్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. వి.సెల్యూలాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు.. తాజాగా ఓం భీమ్ బుష్ ఫస్ట్ సింగిల్‌ను విఉడదల చేశారు..దీంతో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను



ప్రారంభించారు. శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఎనర్జిటిక్‌గా కన్పించారు. ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రంలో శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్యామీనన్, రచ్చ రవి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి22న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.

# 'కన్నప్ప' ఫస్ట్‌లుక్ రిలీజ్

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కన్నప్ప మూవీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. కన్నప్పగా మంచు విష్ణు అందరినీ ఆకట్టుకునేలా ఈ పోస్టర్‌లో కన్పించారు.. ఇన్ని రోజులుగా కన్నప్ప నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ ఒక ఎత్తయితే,.. ఈ ఫస్ట్‌లుక్ మరో ఎత్తు అన్నట్టుగా సినిమాపై హైప్ పెరిగింది.. కన్నప్ప ఓ దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఒక ధైర్యవంతుడైన యోధుడు, శివుని భక్తుడైన కన్నప్ప కథను తెరపైకి తీసుకొస్తున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం, తరతరాలుగా అందరిలోనూ స్ఫూర్తిని నింపుతూ ఉంటుందనితెలిపారు.. విష్ణు మంచు



ఇంత గొప్ప పాత్రను అంతే గొప్పగా పోషిస్తున్నారని తెలిపారు.. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ కన్నప్ప కథను సంపూర్ణంగా చెప్పిస్తోంది.. ఈ పోస్టర్‌లో పాత్రలోని ధైర్యం, క్యారెక్టర్‌లోని డెప్త్, ఇంటెన్సిటీని చూపిస్తోంది.. ఈ ఫస్ట్‌లుక్ ప్రేక్షకులను ఆకట్టుకోవటమే కాకుండా ఎప్పటికీ చెదిరిపోని ముద్ర వేసేలా ఉంది.. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. కన్నప్పను తెరపై చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోహన్‌లాల్, ప్రభాస్, శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

# 'ఓదెల 2' లో శివశక్తిగా తమన్నా లుక్

సూపర్‌హిట్ ఓటిటి చిత్రం ఓదెల రైల్వేస్టేషన్ సీక్వెల్ అయిన ఓదెల 2 చిత్రం ఇటీవల కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైది.. అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్నారు. సంపత్‌నంది క్రియేటర్‌గా వ్యవహరిస్తునాననరు. ఈచిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీం వర్క్స్ బ్యానర్లపై మధు



భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.. మహాశివరాత్రి సందర్భంగా ఈచిత్రం నుంచి శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్‌గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు.. నాగ సాధువులా వేషం ధరించి, ఒక దండము, మరో చేతిలో డమరుడు, సుదుటిపై పసుపుబొట్టు దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతంగా దర్శనమిచ్చారు. ఓదెల గ్రామం చుట్టూ కేంద్రీకృతమై సంస్కృతి, సంప్రదాయాలతోపాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్టశక్తుల నుంచి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా ఉండబోతున్నాయని మేకర్స్ తెలిపారు. హెబ్బాపటేల్, వశిష్ట ఎస్.సింహా నటిస్తున్నారు. ఈచిత్రం జాతీయ స్థాయిలో విడుదలకానుందని మేకర్స్ తెలిపారు.

# 'పాప' ట్రైలర్ లాంచ్

కవిన్, అపర్ణదాస్, మోనిక చిన్నకొట్ల , ఐశ్వర్య , భాగ్యరాజ్ , విటివి గణేష్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'పాప'. గణేష్ కె.బాబు దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్. అంబేత్ కుమార్ సమర్పిస్తున్నారు. తమిళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన దా..దా.. మూవీ నీరజ సమర్పణలో పాన్ ఇండియా మూవీస్ , జెకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ఎంఎస్‌రెడ్డి నిర్మాతగా తెలుగులో పాపగా రిలీజ్ చేయబోతున్నారు. ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను శుక్రవారం నిర్వహిం



చారు.. ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కిన ముఖ్యఅతిథిగా పాల్గొని ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈ సినిమా తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన దా..దా తెలుగులో పా..పాగా ప్రేక్షకుల మందుకు తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ దా..దా సినిమాను తమిళంలో ప్రొడ్యూసర్ ఎంఎస్ రెడ్డి చూపించటం జరిగిందన్నారు. ఈచిత్రం అందరినీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో నిర్మాత ఎంఎస్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

# వంటింట్లోనే పుట్టగొడుగులు ..



పుట్టగొడుగులు పెంపకం అంటే అమ్మో.. అదో పెద్ద పని.. అనుకుంటామంత అయితే పృథ్వీ తయారుచేసిన కిట్స్‌ను వంటింటి కిటికీలో ఉంచి నీటిని చల్లితే చాలు. పదిరోజుల్లో తాజా మష్రూమ్స్ వంటకు సిద్ధమవుతాయి. దేశవిదేశీరకాల పుట్టగొడుగులను ఇంట్లోనే పెంచుకునే సౌలభ్యాన్నిస్తున్న ఆమె స్టార్టప్ గుర్తించి తెలుసుకుందామా..

ఢిల్లీలో ఫిలాసఫీ కోర్సు చేసిన పృథ్వీ సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తి ఉండేది. దీంతో బెంగళూరులోని ఓ స్టార్టప్‌లో ఉద్యోగానికి చేరింది. కొవిడ్ సమయంలో ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంతోపాటు హృద్రోగాలను దరి చేరనివ్వని ఎగ్జొటిక్ పుట్ట గొడుగులు కొనడానికి ప్రయ త్నించింది. కనీసం వీటి సప్లిమెంట్స్ దొరుకుతాయేమోనని మార్కెట్‌లో గాలించింది. అదే ఆమెకు ఓ కొత్త ఆలోచిన చేసింది. పుట్ట గొడుగుల్ని ఎవరికి వాళ్ల ఇంట్లోనే పెంచుకునేలా చేయాలనుకుంది పృథ్వీ. స్నేహితుడు జషీద్‌తో కలిసి బెంగళూరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హార్టీకల్చర్ రిసెర్చ్ (ఐఐహెచ్ఆర్)లో పుట్టగొడుగులు పెంపకంపై శిక్షణ తీసుకున్నాం. ఏడాదిపాటు అధ్యయనం, పరిశోధనలు చేపట్టాం, చెత్త, వ్యవసాయ వ్యర్థాల్లో పుట్టగొడుగులు పెరుగుతాయని, వాటిని తినడం వల్ల అనారోగ్యాలొస్తాయని మరికొందరు చెప్పేవారు. దీనిపై అవగాహన కల్పించాలనిపించింది. వాటిని తేలికగా పెంచేలా డై మష్రూమ్ కిట్ డిజైన్ చేశాం. జషీద్, నేనూ.. పొదుపు చేసిన రూ.30 లక్షలతో 2021లో బెంగళూరులో నువెడో ప్రారంభించాం అంటుంది పృథ్వీ.

**కిట్‌లో..** పుట్టగొడుగులను కిట్ ద్వారా సొంతంగా పండించుకోవడంపై వర్క్‌షాపులు నిర్వహిస్తోంది. పృథ్వీ. దీని కోసం మేం డిజైన్ చేసిన కిట్ చిన్నగా ఉంటుంది. అందులోనే చిన్న స్ప్రే సీసా, కార్డ్‌బోర్డు బ్యాగు ఉంటాయి. సీసాలో నీటిని నింపి కార్డ్‌బోర్డు బ్యాగుపై రోజుకి మూడుసార్లు స్ప్రే చేస్తుండాలి. ఇందులో దాదాపు పోగుల్లాంటి శిలీంధ్రం పెరిగి, పుట్టగొడుగుల ఎదుగుదలకు మాధ్యమంగా పనిచేస్తుంది. పది రోజులయ్యేసరికి సేంద్రియంగా మష్రూమ్ పెరుగుతుంది. వంటింటి కిటికీలో ఈ కిట్ నుంచి తాజా పుట్టగొడుగులు పెంచొచ్చు. ప్రస్తుతం వీటికి ఆన్‌లైన్ వేదికగా దేశ వ్యాప్తంగా ఆర్డర్లు వస్తున్నాయంటోంద పృథ్వీ.

**దేశవిదేశీ రకాన్నీ..**
నువెడో కిట్స్ ద్వారా వైట్, పింక్, కింగ్ టూబర్, గోల్డెన్ ఆయిస్టర్, హై ప్రోటీన్ ఆయిస్టర్ లయన్స్ వంటి దేశవిదేశీల రకాల పుట్ట గొడుగులను ఇంట్లోనే పెంచుకొనేలా చేస్తోందీమె. ఎరువులతోపాటు మష్రూమ్ పొడులూ, డ్రైయిడ్ మష్రూమ్ తయారు చేస్తున్నారు. గతేడాది రూ.50 లక్షల ఆదాయానినన అందుకుందీమె. ◻

# ప్రధాని ప్రశంసలు అందుకున్న ఎంట్రప్రెన్యూర్ ..



**'ఎదుటి వారు చెప్పేది శ్రద్ధగా వింటే మనకు తెలియని ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయి. ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీబాత్ కార్యక్రమంలో అనేక విషయాలను ప్రస్తావిస్తుంటారు. వాటిలో ఒకటి నన్ను ఏకంగా ఎంట్రప్రెన్యూర్‌గా మార్చింది. ఈ రోజు నేను ఆర్గానిక్ ఎంట్రప్రెన్యూర్‌గా ఎదిగాను. అదే మన్‌కీ బాత్ కార్యక్రమంలో నన్న ప్రశంసించడం ఎంతో సంతోషంగా ఉంది' అని తెగ మురిసిపోతోంది వర్ష.**
కర్ణాటకలోని చామరాజన్ నగర్ జిల్లా ఆలహళ్లీ గ్రామానికి చెందిన వర్ష ఎమ్‌టెక్ చదివింది. చదువు పూర్తి కాగానే అందరిలా ఉద్యోగం కోసం చూడకుండా సరికొత్తగా ఏదైనా చేయాలనుకుంది. ఈ క్రమంలోనే ఏం చేయాలా అని ఆలోచిస్తున్న వర్ష. ఓ రోజు అనుకోకుండా మన్‌కీబాత్ వినిది. ఆకార్యక్రమంలో అరటి ఆకులను ఉపయోగపడే వనరులుగా ఎలా మారుస్తున్నారో మోదీ ప్రస్తావించారు. ప్రకృతిని ఇష్టపడే వర్షకు ఇది బాగా నచ్చడంతో అరటి బోదె, ఆకులతో హ్యాండిక్రాఫ్ట్స్ తయారు చేయాలని నిర్ణయించుకుంది.

**వీడియో చూసి...** అరటి కాండాలను ఉపయోగపడే వస్తువులుగా ఎలా మార్చాలో వర్షకు తొలుత అర్థం కాలేదు. తరువాత యూట్యూబ్‌లో వెతికి ఒక వీడియో ద్వారా కొంత సమాచారం తెలుసుకుంది. కోయంబత్తూరు, తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాల్లో అరటి వ్యర్థాలను అందమైన వస్తువులుగా ఎలా మారుస్తున్నారో వివరంగా తెలుసుకుంది. ఆ తరవాత వ్యాపారానికి కావాల్సి న యంత్రాలను కొనుగోలు చేసి ఉమ్మతూరు సమీపంలో ఆకృతి ఇకోఫ్రెండ్లీ పేరిట ఎంటర్‌ప్రైజ్‌ను ఏర్పాటు చేసింది.
అరటికాండాలు, ఆకులను సేకరించి యంత్రాలతో ప్రాసెస్ చేసి నారతీసి, ఫ్లోర్‌మ్యాట్స్, బ్యాగ్స్, పర్సులు, హ్యాండీ క్రాఫ్ట్స్, అరటి గుజ్జు నుంచి తీసిన రసంతో సహజసిద్ధమైన ఎరువులు తయారు చేసి విక్రయిస్తోంది. కస్టమర్ల నుంచి మంచి ఆదరణ లభించడంతో ఆర్గానిక్ షాపులు, గూగుల్, ఫ్లిప్‌కార్ట్, అమేజాన్ వంటి ఆన్‌లైన్ షాపుల్లో సైతం ఆకృతి వస్తువుల విక్రయాలు జరుగుతు



న్నాయి. ఇలా అరటి వ్యర్థాలను అందమైన వస్తువులుగా మారుస్తూ కొంతమందికి ఉపాధి కల్పించడం తోపాటు.. ఇతరులకు ఆదాయం వచ్చేలా చేస్తోంది వర్ష. వర్ష తన భర్త శ్రీకాంత్ సాయంతో చేస్తున్న ఈ ఇకో-ఫ్రెండ్లీ బిజినెస్ గురించి తెలియడంతో కొన్ని కంపెనీల నుంచి భారీగా ఆర్డర్లు వస్తున్నాయి. భవిష్యత్‌లో తన వ్యాపారాన్ని మరింత విస్తరించి ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తాను అని వర్ష చెబుతోంది. గ్రామాల్లోని మహిళలు సైతం వ్యాపారవేత్తలుగా మారేందుకు, ఉద్యోగం దొరకనివారు ఉపాధిని ఇలా సృష్టించుకోవచ్చని చెప్పడానికి ఉదాహరణగా నిలుస్తోంది వర్ష. నవంబర్ నెల మన్‌కీ బాత్ కార్యన్రక్రమంలో వర్ష ఎంట్రప్రెన్యూర్ జర్నీ గురించి మోదీ ప్రస్తావించడం విశేషం. ◻

# ఈ ఫ్యాషన్లదే హవా

అమ్మాయిలు కోరుకునేదే కొత్తదనం. అందుకే ఆ ముచ్చట తీర్చేస్తూ అటు అమ్మాయిల్నీ ఇటు అబ్బాయిల్నీ ఆకట్టుకోవడానికి ఈ ఏడాది బోలెడన్ని ఫ్యాషన్లు రంగంలోకి దిగాయి. వాటిల్లో కొన్ని..




**పలాజో..**
అమ్మాయిల మనస్సు పలాజో పైకెళ్లింది. కాస్త పాదాలపైకి ఉండే ఈ పలాజోలు అన్ని రకాల కుర్తాలకూ సరిపోయేలా వచ్చాయి.



**స్టైలిష్ కఫ్తాన్... న**డెస్సు ఫంకీగా ఉంటూనే సౌకర్యంగా ఉండాలనుకునేవారి మనసును దోచుకున్న కఫ్తాన్ ఫ్యాన్.



**మెరిసిన లంగా ఓణీ :**
ఆడపిల్లల్ని ఆకుట్టుకునే లంగా ఓణీల్లో బోలెడన్ని ఫ్యాషన్లు. అయితే ఒకప్పుడు పట్టుతోనే అలరించిన లంగా ఓణీ. ఈ ఏడు మెరుపుల డోలా సిల్క్ క్లాత్‌తో మార్కెట్లోకి వచ్చింది. రంగురంగుల్లో పిఛ్‌వాయి నుంచి కలంకారి వరకూ ఎన్నెన్నో ప్రింట్ల డిజైన్లతో సరికొత్తగా కనువిందు చేస్తుంది.



**చిల్లుల జాకెట్ :**
బ్లౌజుల్లో ఎన్ని రకాలొచ్చినా.. ఆడవాళ్లు అస్సలు సంతృప్తి చెందరు. అందుకే మరి ఎప్పటికప్పుడు జాకెట్లలో కొత్తకొత్త ట్రెండ్స్ పుట్టుకొస్తూనే ఉంటాయి. అలా ఈ ఏడాది కూడా అతివల కోసం చాలానే వచ్చాయి వాటిల్లో ఒకటి ఈ చిల్లుల బ్లౌజు.

# చక్కి కీ శాక్



మధ్యప్రదేశ్‌లో ప్రముఖంగా వినిపించే వంటల్లో 'చక్కీ కీ శాక్' ఒకటి. ఎప్పుడూ చపాతీలేనా అని విసుగనిపించినప్పుడు.. అదే పిండితో ఇలా చేస్తారు. ఇదేం పెద్ద కష్టం కాదండోయ్. ముందుగా గోధుమ పిండిని చపాతీ పిండిలా మెత్తగా వచ్చేలా బాగా కలపాలి. అది కొంతసేపు నానిన తర్వాత.. చిన్న ముక్కలుగా చేసి ఆవిరి మీద ఉడికించాలి. వాటిని కొద్ది నూనెలో వేయించి గిన్నెలోకి తీసుకోవాలి. అదే కడాయిలో కొద్దిగా జీలకర్ర, ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు, టొమాటో గుజ్జు వేయాలి. కాస్త ఉడికిన తర్వాత.. ధనియాల పొడి, పసుపు, ఉప్పు, గరం మసాలా, అల్లం వెల్లుల్లి ముద్ద, కస్తూరి మెంతి, కారం వేసి మూత పెట్టి గ్రేవీ తయారుచేయాలి. అందులో ముందు వేయించుకున్న గోధుమ పిండి ఫ్రైస్ వేసి.. సన్న సెగ మీద రెండు నిమిషాలు ఉడికించాలి. చివర్లో కాస్త కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. అంతే.. నోరూరించే చక్కీ కీ శాక్ సిద్ధమైనట్లే. దీనికి పెరుగు కాంబినేషన్ మరింత రుచి తెస్తుంది. ◻

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో దురలవాట్లు -2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**నేట్రంమూర్ :** బక్కగా శుష్కించి చిన్న దానికే ఉద్రేక పడే పిల్లల్లో గోళ్ళు ఇది కొరక్కునే అలవాటు ఉంటే మంచి మందు.
**ఆరంట్రిఫిలినమ్ :** కోపం, ఉద్రేకంతో వ్రేళ్ళకొనల్ని, గోళ్ళ వచ్చే వరకు కొరుకుతుంటారు.
**బైరెటా కార్బ్ :** ఆందోళనతో గోళ్ళు కొరుకుతారు. చిన్నదానికి ఆందోళన ఎక్కువ.
**స్ట్రామోనియం :** గ్రోళ్లను కొరకాలనే కోరిక విపరీతంగా ఉండి నత్తి నత్తిగా మాట్లాడే వారికిది సూచించదగ్గ మందు.
**అర్జెంటమ్ నైట్రికమ్ :** చిన్నదానికి టెన్షన్ పడే వారికిది మంచి మందు.
**లైకోపొడియం :** ఆందోళన పిరికితనంతో గోళ్ళు కోరుకుతారు.
**వెంట్రుకలు లాగడం :** ఇది ఆడపిల్లల్లో ఎక్కువ బోర్ కొట్టడం, అలసట, విసుగు, రిలాక్స్ కోసం చేస్తారు. దీని వల్ల జుట్టు రాలుతుంది. ఈ అలవాటు చిన్నతనంలోనే తగ్గకపోతే పెద్దైన తర్వాత నిరాశ, ఒసిడి, ఆందోతీస్తుంది. వీరికి ఇంట్రెస్టింగ్‌గా, అర్థం అయ్యే విధంగా చెప్పి మాన్పించాలి. డాన్సింగ్, సైక్లింగ్, పనులు చెప్పి చేయించడం వల్ల మానివేస్తారు.
**బెల్లడోనా :** పిల్లలు బొద్దుగా, చలాకీగా, ఆరోగ్యంగా ఉండి ఈ దురాలవాటుంటే మొదట్లోనే బెల్ వాడి మాన్పించవచ్చు.
**కుప్రంమెట్ :** ఫిట్స్, ఈడ్పులు వణుకు ఉండే పిల్లల్లో బొటనవేలితో వెంట్రుకల్ని చుట్టుకొని, గుప్పిటిలో పెట్టుకునే వారికిది మంచి మందు.
**టారెంట్యులా :** ఎవరైనా తిట్టిన, పనిష్‌మెంట్ వల్ల, రాత్రిళ్ళు విపరీతమైన బాధ, మంటతో వెంట్రుకల్ని పురిత్రిప్పితూ పాదాల్ని ఎప్పుడూ కదుల్చుతుండే వారికిది మంచి మందు.
**ప్రైవేట్ పార్ట్స్‌ని తాకడం, లాగడం :** వారికి మంచిగా ఉన్న అదే పబ్లిక్‌లో అసహ్యంగా, ఇబ్బందికరంగా ఉంటుంది. శరీర భాగాల గురించి, మంచి, చెడు, స్పర్శ గురించి అవగాహన కల్పించి పిల్లల దృష్టి మరల్చాలి. ఇది 2-6 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువ, పెద్దైన తర్వాత వారిలో సెక్సువల్ అబ్‌నార్మల్ బిహేవియర్ లోపాలు తలెత్తుతాయి.
**ఎ. ప్లాటినా :** జననేంద్రియాల సున్నితత్వం వల్ల సెక్సువల్ వాంఛలకి వాటితో ఆడుకోవడం చేసే వారికిది మంచి మందు.
**మెడోరినమ్:** గనేరియా వంటి సుఖ వ్యాధులతో బాధపడిన వారికి మంచి మందు వారి పిల్లలు పాలిపోయి, సరిగా ఎదుగుదల లేక కాలక్షేపం కాక జననేంద్రియాలతో ఆడుకుంటుండే వారికిది మంచి మందు.
**మెలాంట్రినం :** పిల్లల జననేంద్రియాల్ని తరుచుగా ముట్టుకునే వారికిది మంచి మందు.
**మెర్క్‌సాల్ :** జననేంద్రియం ఇన్ఫెక్షన్ వల్ల వాచి, బాధగా ఉన్నప్పుడు ఇది ఉపయోగపడుతుంది.
**హయస్యామస్:** నగ్నంగా ఉండానలుకోవడం, ప్రైవేట్ పార్ట్స్ తాకడం వంటి శృంగార చేష్టలు చేసేవారికి మంచి మందు.
**ముక్కులో వ్రేలు పెట్టుకొని తిప్పడం :** తరుచు జలుబు చేసే పిల్లల్లో ముఖ్యంగా 4-6 సంవత్సరాల మధ్య ఎక్కువగా కన్పిస్తుంది. ముక్కులో చీమిడి ఉన్నా, ముక్కు రంధ్రంలో పాలిప్స్ వల్ల అడ్డుపడినట్లున్న ముక్కులో పక్కులు కట్టిన, దురదకు, విసుగ్గా ఉన్నా, కడుపులో పురుగులున్నా ముక్కులో వ్రేలు పెట్టి త్రిప్పుతుంటారు. దీని వల్ల ముక్కులోని కణజాలం దెబ్బతిని పుండుపడి రక్తం కావడం, నొప్పి, వాపు, ఇన్ఫెక్షన్స్ వస్తాయి. వీరి గోళ్ళు ఎప్పటికప్పుడు కత్తిరించాలి. అర్థం అయ్యేట్లు చెప్పి చేతులు కడుక్కోమని చెప్పాలి. ముక్కు క్లీన్ చేయాలి. ◻

# అన్నంతో సౌందర్యం ..

చర్మానికి మేలిమి ఛాయను అందించడంలో బియ్యం కడుగు బాగా పని చేస్తుందనేది తెలిసిన విషయమే. కానీ అన్నంతోనూ ఇది లభిస్తుందని తెలుసా. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ వేసి బ్యూటీ పార్లర్‌లో పొందే గ్లాస్ స్కిన్‌ని పొందవచ్చు. అదెలానో తెలుసుకుందామా..



**పచ్చిపాలతో..** రెండు టేబుల్ స్పూన్ల అన్నాన్ని తీసుకోవాలి. దానికి తగినన్ని పచ్చిపాలు లేదా పెరుగు కలిపి పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి ప్యాక్‌లా చేసి పావుగంటాగి చల్లని నీటితో శుభ్రం చేస్తే సరి. రైస్‌లో ఉండే అమైనో ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు ముఖచార్మాన్ని తేమగా చేస్తూ వృద్ధాప్య ఛాయలను దరిచేరనివ్వవు.

**తేనెతో...** రెండు చెంచాల చొప్పున అన్నం, పులియబెట్టిన బియ్యం కడుగు, అరచెంచా చొప్పున తేనె, ఆరెంజ్ తొక్కలపొడి తీసుకుని మిశ్రమం చేసుకోవాలి. దీనినన ముకానికి పట్టించాలి. ఆరిన తర్వాత కడిగితే సరి. పులిసిన బియ్యం నీళ్ల జిడ్డుని తగ్గంచి మొటిమలు, వాటి వల్ల ఏర్పడే మచ్చలను దూరం చేస్తాయి. వారానికి కనీసం రెండుసార్లు చేస్తే నిగారింపు మీ సొంతం అవుతుంది.

**కీరాతో..** రెండు చెంచాల మెత్తగా చేసిన అన్నానికి, అదే పరిమాణంలో కీరదోస గుజ్జు కలపాలి. దీన్ని ముఖం, మెడ భాగాలకు పట్టించి పావుగంటాగి కడగాలి. కీరా చర్మ రంధ్రాలను బిగుతుగా చేస్తుంది. విటమిన్- ఐసి, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలను తగ్గస్తాయి. అలసిన కళ్లకు ఉపశమనం కలిగించడమే కాకుండా కంటి చుట్టూ నల్లటి వలయాలను తగ్గిస్తుంది. అదనపు నూనెలను నివారించి చర్మాన్నిహైడ్రేట్ చేసి కాంతిమంతంగా కనిపిస్తుంది.

**క్యారెట్, అన్నం..** చెంచా చొప్పున క్యారెట్ ముక్కలు, అన్నం తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేయాలి. క్యారెట్‌లో ఉండే బీటా కెరోటిన్, విటమిన్ సి ఫెనొలిక్ ఆమ్లాలు చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. ఎండవల్ల ఏర్పడే డార్క్‌స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీరాడికల్‌తో పోరాడి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ◻

# యద్భావం తద్భవతి

ఓ బాటసారి నీరసంగా చెట్టు కింద కూర్చుని మంచి ఆహారం దొరికితే బాగుణ్ణు.. నా ఆకలి తీరుతుంది అనుకున్నాడు. వెంటనే రుచికరమైన ఆహారం వచ్చింది. తృప్తిగా తినడంతో నిద్ర ముంచుకొచ్చింది. మంచి ఉంటే బాగుండు అనుకున్నాడు. పట్టు పాన్పు ప్రత్యక్ష మయ్యింది. ఆత్మీయనేస్తం చెంతనుంటే బాగుంటుంది. అనుకున్నాడు. అది కూడా నెరవేరింది. ఇదేం మాయ? కోరుకున్నవన్నీ లభిస్తున్నాయి. ఈమె మంచిదేనా? దెయ్యమై నన్ను భయపెడితే? అనుకున్నాడు. అంతే అందాకా స్నేహంగా ఉన్న స్త్రీ కాస్తా వికృతంగా మారడంతో వణికిపోయాడు. నిజానికి అతడు సేదతీరిన చెట్టు ఆశలు తీర్చే కల్పవృక్షం. అది తెలియక ప్రాణం కోల్పోయాడు. కల్పవృక్షాన్ని వెతుక్కుంటూ వెళ్లనవసరంలేదు. మనసులో స్థిరంగా ఉంటే ఆశలు రూపుదాలుస్తాయి. అదే కల్పవృక్షం అన్నారు మహర్షులు. బలమైన భావ తరంగాలకు అనంత శక్తి ఉంటుందని శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. మన ఆలోచనలు మంచిగా ఉంటే పాజిటివ్ ఎనర్జీ, చెడుగా ఉంటే నెగెటివ్ ఎనర్జీ. మనమంతా కావలసిన దానికోసం ఆశపడతాం. కానీ అది దక్కుతుందా లేదా అనే భయం, అపనమ్మకం కలుగుతుంటాయి. వ్యతిరేక భావాలను పారదోలి అనుకూలతను పెంచుకుంటే అవి గొప్ప శక్తినిస్తాయి. అందుకే నిరంతరం మంచి పనులే చేయాలి. సద్భావనలను సదా ధ్యానించాలి. దైవమంటే భావన కల్పితం కాదు. అది ఆశలకు స్ఫూర్తి కేంద్రం. మనోసీమలను చైతన్యపరిచే వెలుగు. దైవాన్ని మదిలో నిలుపుకుంటే చెడుకు తావుండదు. ◻

ఆధ్యాత్మికం

# ప్రత్యేకమైన స్థలం అవసరం..

**బాగా చదువుకొమ్మని పిల్లలకు చెబుతాం కానీ.. ఇంట్లో అందుకు తగ్గ వాతావరణం ఉందా అని ఎప్పుడైనా గమనించారా? ప్రత్యేకించి వాళ్లకంటూ ఓ స్థలం లేకపోతే చదువుపై ఏకాగ్రత ఎలా పెంచుకుంటారు**



- పిల్లల చదువుకొనే చోటే కదా ఎక్కడో అక్కడ కాస్త జాగా ఉంటే చాలు అనుకోవద్దు. పిల్లలు చదువుకొనే స్థలం. వంటగది పక్కన, బాత్‌రూమ్, బెడ్ రూమ్‌లకు దూరంగా ఉండేట్టు చూడండి. అలాగే మెట్ల పక్కన కూడా వద్దు. ఎందుకంటే ఆ శబ్దాలకి చదువుపై మనసు పెట్టలేరు. అలాగే స్టడీ రూమ్‌ని గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేచోట ఏర్పాటు చేసుకోవాలి.
- స్టడీ టేబుల్ దీర్ఘ చతురస్రాకారంలో సౌకర్యంగా ఉండేట్టు చూసుకోవాలి. అలానే గదిగోడలు ఆకుపచ్చ, నీలం, పసుపు, తెలుపురంగుల్లో ఉంటే మంచిది. ఈ రంగులు ఏకాగ్రతను పెంచుతాయి. పిల్లలను చురుగ్గా ఉంచుతాయి. ఎరుపు, నలుపు వంటి రంగులైతే.. పిల్లల జా 'పకశక్తిపై ప్రభావం చూపిస్తాయి.
- పిల్లల గదిలో వాళ్లకు ఇష్టమైన రోల్‌మోడల్స్, మ్యాప్స్, గడియారం వంటివి పెడితే ఇవన్నీ వారికి కొంత జా 'నం, సమయపాలన, క్రమశిక్షణ దిశగా నడిపిస్తాయి. టివి, మ్యూజిక్ సిస్టమ్, అద్దాలు ఏర్పాటు చేయొద్దు.ఇవి వాళ్ల దృష్టిని పక్కకు మళ్లిస్తాయి.
- . చిన్న కుండీలో మనీప్లాంట్ వంటి మొక్కల్ని పెంచితే పిల్లలు చదివే

# రెండోరోజు చెలరేగిన భారత్ బ్యాటర్లు



## రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ సెంచరీలు

## 255 పరుగుల ఆధిక్యంతో టీమిండియా

**ధర్మశాల:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టులో టీమిండియా బ్యాటర్లు చెలరేగిపోయారు. ఓవర్‌నైట్ స్కోరు 135/1తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్ ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 473 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 218 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ కంటే 255 పరుగులు ఆధిక్యంలో ఉంది. ఓవర్‌నైట్‌స్కోరు 52, 26తో రెండోరోజు బ్యాటింగ్‌ప్రారంభించిన రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్‌లు ఇంగ్లండ్ బౌలర్లపై పట్టుసాధించారు. వికెట్‌కోసం ఎంతప్రయత్నించినా తొలి సెషన్‌లో అవకాశమే ఇవ్వలేదు. ఈక్రమంలోనే ఇద్దరూ సెంచరీలు పూర్తిచేసుకున్నారు. దీనితో జట్టుస్కోరును పరుగులుపెట్టించారు. అయితే సెంచరీలుపూర్తిచేసుకున్న తర్వాత రోహిత్‌శర్మ 103, శుభ్‌మన్‌గిల్‌లు 110 పరుగులు స్వల్ప వ్యవధిలో ఔట్ అయ్యారు. దీనితో భారత్ 279/3తో నిలిచింది.

సిరీస్‌లో అరంగేట్రంచేసిన సర్ఫరాజ్‌ఖాన్ ఇదే మ్యాచ్‌లో టెస్టు డెబ్యూ చేసిన దేవ్‌దత్ పడిక్కల్‌లు జాగ్రత్తగా ఆడారు. ఇంగ్లండ్‌బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ స్వేచ్ఛగా బ్యాటింగ్‌చేసారు. ఈ క్రమంలోనే ఇద్దరూ అర్ధసెంచరీలుపూర్తిచేసుకున్నారు. ఈ సిరీస్‌లో సర్ఫరాజ్‌కు ఇదే మూడో అర్ధసెంచరీకాగా పడిక్కల్ తన తొలి ఇన్నింగ్స్‌లోనే 50 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. సర్ఫరాజ్‌ఖాన్ 56, దేవ్‌దత్‌పడిక్కల్ 65 పరుగులుచేసి ఔట్ అయ్యారు. తర్వాత ధ్రువ్‌జురెల్ 15, రవీంద్రజడేజా 15, రవిచంద్రన్ అశ్విన్ పరుగులు లేకుండానే ఔట్ అయ్యారు. ఇంగ్లండ్ క్రమంగా వికెట్లు తీయడంతో భారత్ 428 పరుగులకే ఎనిమిది వికెట్లు నష్టపోయింది. అప్పటికి ఇంకా సుమారు 18 ఓవర్ల ఆట మిగిలి ఉండటంతో భారత్ ఆలౌట్ అయ్యేలా కనిపించింది.

కానీ సిరీస్‌లో బ్యాట్‌లోకూడా రాణిస్తున్న కుల్‌దీప్ యాదవ్ 55 బంతుల్లో 27 పరుగులుచేసి సత్తాచూపాడు. బుమ్రా 55 బంతుల్లో 19 పరుగులు చేసి తొమ్మిదవ వికెట్‌కు 45పరుగులుజోడించాడు. దీనితో భారత్ రెండోరోజు ఆటను 473/8తో ముగించింది. భారత్‌ప్రస్తుతం 255 పరుగుల లీడ్‌లో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు, టామ్ హార్ట్లీరెండు బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్‌లు చెరొక వికెట్ తీసారు.



## క్వార్టర్స్‌కు చేరిన సాత్విక్‌చిరాగ్‌జోడీ

**పారిస్:** ఫ్రెంచ్ ఓపెనర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలు క్వార్టర్స్‌కు దూసుకెళ్లారు. ప్రీక్వార్టర్స్‌లో ప్రపంచనంబర్‌వన్ భారత జోడీ 21-13, 21-12 తేడాతో మలేసియాకు చెందిన మ్యాన్‌వీ చోంగ్ కైవూటీలను ఓడించి క్వార్టర్స్‌కు చేరుకున్నారు. 32 నిమిషాల్లోనే ముగిసిన ఈపోరులో వరుసగా రెండు సెట్లు నెగ్గిన సాత్విక్ చిరాగ్‌లు క్వార్టర్స్ బెర్త్ ఖాయంచేసుకున్నారు. గత ఏడాదినుంచి నిలకడగా ప్రతి టోర్నీలోనూ అదరగొడుతున్న భారత డబుల్స్ పెయిర్, ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్స్‌లో థాయిలాండ్ ద్వయం జొమోక్ సుపక్, కెద్రెన్ కిట్టినుపొంగ్‌లను ఢీకొంటుంది. 2023చైనా ఓపెన్‌తోపాటు మలేసియా ఓపెన్ సూపర్ 1000లలో రన్నరప్‌గా నిలిచిన భారత ఆటగాళ్లు ఈ ఏడాది ప్రపంచనంబర్‌వన్ ర్యాంకును కూడా సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఇలా ఉంటే గాయం తర్వాత ఈ టోర్నీ ద్వారా బిఎఫ్‌డబ్ల్యులలో రీ ఎంట్రీ ఇచ్చిన తెలుగమ్మాయి పివి సింధు వరల్డ్‌నంబర్ పదవ ర్యాంకర్ జాంగ్‌ను ఓడించి క్వార్టర్స్‌కు చేరింది.

## తొలిబంతికే కెప్టెన్‌ను ఔట్‌చేసిన ఇంగ్లండ్ కెప్టెన్

**ధర్మశాల:** క్రికెట్‌కెరీర్‌లో 251 రోజుల తర్వాత ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ బంతి అందుకున్నాడు. మోకాలి సర్జరీ తర్వాత మునపటి స్థాయిలో బౌలింగ్ వేయలేకపోతున్న స్టోక్స్ సుమారు 8 నెలలుగా బంతిని అందుకోలేదు. ఇంగ్లండ్ టెస్టుజట్టుకు కెప్టెన్‌గా ఉన్నా కేవలం బ్యాటర్‌గానే కొనసాగాడు. అయితే భారత్‌తో టెస్టు సిరీస్‌లో బ్యాట్‌తోనూ పెద్దగా రాణించలేని స్టోక్స్ ధర్మశాల టెస్టులోమాత్రం బౌలింగ్‌లో జోరుచూపించాడు. రెండోరోజు ఆటలో లంచ్ తర్వాత బౌలింగ్‌కు దిగిన బెన్‌స్టోక్స్ తొలి బంతికే వికెట్ తీసాడు. అప్పటికే సెంచరీపూర్తిచేసి జోరుమీదున్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను 103 పరుగులవద్ద బౌల్డ్‌చేసాడు. దీనితో 171 పరుగుల భాగస్వామ్యానికి బెన్‌స్టోక్స్ బ్రేక్ వేసాడు. అనూహ్య పరిణామానికి రోహిత్‌శర్మ షాక్ అయ్యాడు. ఇంగ్లండ్ శిబిరంలో కూడా విస్తుపోయారు.

## గుజరాత్ బ్యాటర్ హర్లీన్ డియోల్ సీజన్‌కు దూరం!

**ముంబయి:** మహిళల ఐపిఎల్ 2024 సీజన్‌లో వరుసపరాజయాలతో పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో ఉన్న గుజరాత్‌జెయింట్స్‌కు మరో షాక్ తగిలింది. మోకాలి గాయం కారణంగా ఆజట్టు బ్యాటర్ హర్లీన్ డియోల్ మిగిలిన డబ్ల్యుపిఎల్ సీజన్‌మొత్తానికి దూరం అయింది. హర్లీన్‌స్థానాన్ని మరో బ్యాటర్ భారతి ఫుల్మలితో భర్తీచేస్తున్నట్లు గుజరాత్ మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. గాయంతో బాధపడుతూనే తొలిమూడు మ్యాచ్‌లు ఆడిన హర్లీన్ వరుసగా 8, 22,18 స్కోర్లుచేసింది. టీమిండియా తరపున పది వన్డేలు, 24 టి20లు ఆడిన ఈ ఛండీఘడ్ అమ్మాయి రెండు ఫార్మాట్లలోను కలిపి మూడు అర్ధసెంచరీలసాయంతో 458 పరుగులు చేసింది. హర్లీన్‌స్థానంలో ఎంపికయిన భారతి టీమిండియా తరపున రెండు టి20లు ఆడి 23 పరుగులుచేసింది. దేశవాళీ టోర్నీల్లో విదర్భకు ఆడిన భారత మహిళల టి20లీగ్‌లో ట్రైల్‌బ్లేజర్స్‌కు ప్రాతినిధ్యం వహించింది. ప్రస్తుత సీజన్‌లో గుజరాత్ పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడినా ఒకే ఒక్క విజయం సాధించి ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపుగా చేజార్చుకుంది. ముంబయి, ఆర్సీబీ, యూపీ, ఢిల్లీజట్ల చేతిలో ఓటమి చవిచూసింది.



## బిజెపిలోకి స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ!

**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ పేసర్ మహ్మద్ షమీ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. కేంద్ర హోంమంత్రి బిజెపి కీలక నేత అమిత్‌షాను ఇటీవలే షమీ కలిసాడు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌నుంచి పోటీచేయాలని షమీని బిజెపి పెద్దలు కోరినట్లు తెలుస్తోంది. బెంగాల్‌లో ముస్లింలు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో ఒకటైన బసీర్హట్‌నుంచి షమీని బరిలోకి దించేయోచనలో బిజెపి ఉందని సమాచారం. అయితే షమీ తన నిర్ణయం ఇంకా ప్రకటించలేదు. షమీని బరిలోకి దించితే మైనార్టీలు ఎక్కువ ఉండే నియోజకవర్గాల్లో బిజెపికి మేలు జరుగుతుందన్న భావన హైకమాండ్‌లో ఉంది. ఇటీవలే సర్జరీ చేయించుకున్న 33 ఏళ్ల షమీ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు.

2023 ప్రపంచకప్‌లో షమీ అద్భుతప్రదర్శనతో సత్తాచాటాడు. ఏడు మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు తీసిన షమీ భారత విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఆసీస్‌తోజరిగిన ఫైనల్‌లో టీమిండియా ఓడిన తర్వాతప్రధానిమోడీ డ్రెస్సింగ్ రూమ్‌లో క్రికెటర్లనుకలిసి ఓదార్చారు. ఈ క్రమంలోనే షమీని హత్తుకున్న మోడీ ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేశావంటూ ప్రశంసలు కురిపించారు. షమీ ఇటీవలే రాష్ట్రపతి చేతులమీదుగా అర్జున అవార్డును అందుకున్నాడు. వ్యక్తిగత జీవితంలో అనేక ఒడుదొడుకులు ఎదుర్కొన్న షమీ క్రికెట్‌లో మాత్రం చెరలేగుతున్నాడు. షమీ తన భార్య హాసీన్‌జహాన్‌కు విడాకులిచ్చాడు. షమీపై మాజీ భార్య కేసునమోదుచేయడంతోపాటు బెంగాల్ సీఎం మమతా బెనర్జీని కూడా కలిసి తనకు అండగా ఉండాలనికోరింది. ఎంత బురదజల్లినా షమీ ఎంతమాత్రం సంయమనంతో కొనసాగాడు. ఇక బెంగాల్‌లోని 42 స్థానాల్లో 13 స్థానాలకు ముస్లింల ఓటుబ్యాంకు ఎక్కువ. బహరంపూర్, జాంగిపూర్; ముర్షిదాబాద్; రాణిగంజ్, మాల్డాసౌత్, మాల్డా నార్త్, బసీర్హట్, జయదేవ్‌పూర్, బీర్‌భుం,కృష్ణానగర్, డైమండ్ హార్బర్, జైనగర్, మధురాపూర్ నియోజకవర్గాల్లో ముస్లింల ఓట్లు 32నుంచి 64శాతంవరకూ ఉన్నాయి.

## వాణిజ్యం

## కృత్రిమమేధ ఇన్‌ఫ్రాకు రూ.10,372కోట్లు

### రానున్న కాలంలో గ్లోబల్ మార్కెట్ కేంద్రంగా భారత్

**ముంబయి, మార్చి 8:** కృత్రిమ మేధమౌలికవనరుల రంగంలో భారత్ 10,372 కోట్లను పెట్టుబడులుపెట్టాలని నిర్ణయించింది. వచ్చే ఐదేళ్ల కాలానికిగాను శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంలో కృత్రిమ మేధ మౌలిక వనరులను పెంచాలనినిర్ణయించింది. ఈనిధులు కంప్యూటింగ్ ఇన్‌ఫ్రా, ఈరంగంలోని స్టార్టప్‌లకు ఆర్థికవనరులు సమకూర్చేందుకు వినియోగిస్తారు. ఇండియా ఎఐ ఇండిపెండెంట్ బిజినెస్ డివిజన్ ద్వారా ఈ మిషన్ అమలవుతుంది. డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌లో ఐబిడి అనేది ఒక విభాగం. స్టార్టప్‌లు, విద్యార్థులు, విద్యాసంస్థల్లో కృత్రిమ మేధ మౌలిక వనరులను మరింతగాపెంచేందుకు వీలుగా ఎన్డీయే ప్రభుత్వం ఎఐ టెక్నాలజీకి ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చింది. పదివేలకుపైగా జిపియులు అంటే గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు సూపర్ కంప్యూటింగ్ సామర్థ్యం కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వివరించింది. జిపియు ఆధారిత సెర్వర్లను పెంచడంతోపాటు డేటా ప్రాసెసింగ్ అత్యంత వేగంగా కొనసాగించే సామర్థ్యం ఉంటుందని అన్నారు. సిపియుతో ఉన్న సర్వర్లకంటే జిపియు సర్వర్ల వేగం ఎక్కువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా పరిశోధకులు, పారిశ్రామికరంగానికి కూడా ఎఐ సూపర్ కంప్యూటింగ్‌మౌలిక వనరులను అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్రం నిర్ణఇంచింది. ఇండియా ఎఐ మిషన్‌కింద ఈ భారీ పెట్టుబడుల ప్రణాళికను కేంద్రం ప్రకటించింది. ఇండియా ఎఐఇన్నొవేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఐఎఐసిగా పిలిచే ఈ కేంద్రం బోధనాసంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ మిషన్ కిందనే నేషనల్ డేటా మేనేజ్‌మెంట్ ఆఫీస్‌ను ఏర్పాటుచేస్తారు. వివిధ ప్రభుత్వశాఖలను సమన్వయం చేస్తూ డేటా క్వాలిటీని మరింత మెరుగుపరిచేందుకు ఈ ఆఫీసుపనిచేస్తుంది.



మూడంచెల వ్యవస్థగా కంప్యూటర్ ఇన్‌ఫ్రాను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు మొత్తం 24,500 జిపియులను కూడా ఏర్పాటుచేసేవిధంగా మిషన్ పనిచేస్తుంది. భారత్‌లోని కృత్రిమమేధ మార్కెట్ 2027 నాటికి 17 బిలియన్ డాలర్లకు పెరుగుతుంది. స్థానిక ఐటి రంగ సంఘం నాస్కామ్ అంచనాలు మరింతగాపెరుగుతాయని చెపుతోంది. గ్లోబల్ మార్కెట్ కేంద్రంగా భారత్ అవతరించనున్నదని అంచనావేసింది. అలాగే అమెరికా సర్వేసంస్థ గార్ట్‌నర్ 297 బిలియన్ డాలర్లకు ఎఐ సాఫ్ట్‌వేర్ రంగం పెరుగుతుందని అంచనా వేసింది. 500టాప్ వెబ్‌సైట్లు, అత్యంత ఉన్నతస్థాయిలో పనిచేసే సూపర్ కంప్యూటర్లు అమెరికా, యూరోప్, జపాన్,చైనా, దక్షిణకొరియా, సౌదీ అరేబియాల్లో మాత్రమే ఉంది. అందువల్లనే వీటికొనుగోలు శక్తికూడా అధికమే. టాప్ 500 జాబితాప్రకారంచూస్తే చైనాలో 162 సూపర్‌కంప్యూటర్లున్నాయి. ఆతర్వాత అమెరికా 127 సూపర్ కంప్యూటర్లుంటే భారత్‌లో కేవలం మూడు మాత్రమే ఉన్నాయి.

## జెజి కెమికల్స్ ఐపిఒకు స్పందన భేష్..

**ముంబై, మార్చి 8:** జింక్ ఆక్సైడ్ తయారీదారు జెజి కెమికల్స్ పబ్లిక్ ఇష్యూకు బలమైన డిమాండ్ కనిపించింది. పెట్టుబడిదారులు 22.69 కోట్ల ఈక్విటీ షేర్లను 81.68 లక్షల షేర్ల ఐపిఒ పరిమాణంతో బిడ్ వేశారు. దీని ఫలితంగా బిడ్డింగ్ చివరి రోజు 27.78 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కేటాయించిన కోటా కంటే 46.32 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇష్యూకి మద్దతు ఇవ్వడంతో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ముందంజలో ఉన్నారు. ఆ తర్వాత క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులు 32.09 రెట్లు తమ కోసం కేటాయించిన భాగాన్ని ఎంచుకున్నారు. రిటైల్ ఇన్వెస్టర్లు రిజర్వ్ చేసిన భాగానికి 17.43 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. జెజి కెమికల్స్ ఐపిఒ మార్చి 5న సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఒక్కో షేరు ధర బాండ్ ధర రూ.210-221గా నిర్ణయించారు. రూ.165 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేయడం, ఆఫర్-ఫర-సేల్‌తో కూడిన దాని ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా ఎగువ ధర వద్ద రూ.251.19 కోట్లను సమీకరించాలని కంపెనీ నిర్ణయించింది. తాజా ఇష్యూ రాబడిలో రూ.91 కోట్లు దాని మెటీరియల్ అనుబంధ సంస్థ బిడిజె ఆక్సైడ్‌లో పెట్టుబడి పెట్టనుంది. కంపెనీ దీర్ఘకాలిక వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం రూ.30 కోట్లు ఖర్చు చేయనున్నారు. మిగిలినది సాధారణ కార్పొరేట్‌ప్రయోజనాల కోసం వినియోగించను న్నారు. టైర్ అండ్ ఇతర రబ్బరు ఉత్పత్తులు, సిరామిక్స్, పెయింట్స్ అండ్ కోటింగ్‌లు, ఫార్మాస్యూటికల్స్ అండ్ కాస్మెటిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ బ్యాటరీలు, ఆగ్రో-కెమికల్ అండ్ ఎరువులు, స్పెషాలిటీ కెమికల్స్, లూబ్రికెంట్స్‌వంటి అనేక పరిశ్రమలకు జెజి కెమికల్స్ జింక్ ఆక్సైజ్ సరఫరాచేస్తోంది. మార్చి 11నాటికి ఐపిఒ షేర్ల కేటాయింపు మార్చి 12 నాటికి విజయవంతమైన పెట్టుబడిదారుల డీమ్యాట్ ఖాతాల్లో షేర్లు క్రెడిట్ కానున్నాయి. జెజికెమికల్స్ ఐపిఒషేర్లు గ్రే మార్కెట్‌లో దాదాపు 10-15శాతం ప్రీమియంతో అందుబాటులోఉన్నాయని, లిస్టింగ్ వరకు ఐపిఒషేర్లలో ట్రేడింగ్ చేయ దానికి అనధికారిక మార్కెట్ అని మార్కెట్ పరిశీలకులు తెలిపారు.




## విద్యుత్ రంగానికి రూ.17 లక్షల కోట్ల పెట్టుబడులు: ఇంధన శాఖ మంత్రి

**ముంబై, మార్చి 8:** భారత విద్యుత్ రంగం రాబోయే సంవత్సరాల్లో భారీ పెట్టుబడులను చూడనుందని కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖమంత్రి ఆర్‌కె సింగ్ తెలిపారు. ఈ రంగంలో పెరుగుతున్న సామర్థ్యం కారణంగా ప్రభుత్వం వచ్చే 5 నుంచి 7 సంవత్సరాల్లో రూ.17 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందన్నారు. ఇప్పటికే గడచిన తొమ్మిదేళ్లలో విద్యుత్ రంగం రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం దాదాపు 85 గిగావాట్ల థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచుతున్నామని, మరో 14-15 గిగావాట్ల క్లియరెన్స్ దశలో, 14 గిగావాట్ల హైడ్రో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రముఖ మేగజైన్ మెషినిస్ట్ నిర్వహించిన ఫెస్టివల్ ఆఫ్ మాన్యుఫక్చరింగ్-2024 నిర్మాణంలో ఉన్నాయని మంత్రి గత 10యేళ్లలో ప్రభుత్వం 190 గిగావాట్ల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం పెంచి 436 గిగావాట్లకి పెంచింది. దీని కోసం చాలా థర్మల్, పునుత్పాదక పరికరాలు అవసరమయ్యాయి. భవిష్యత్తులో విద్యుత్ రంగం అన్నివిభాగాల్లో సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉందని ఆయన వెల్లడించారు. దీని కోసం స్వదేశీకంగా తయారయ్యేఉత్పత్తులు, పరికరాలకు ఉన్నడిమాండ్‌ను తీర్చే చర్యలుకావాలని చెప్పారు.



## ఫండ్స్‌లోకి భారీగా పెరుగుతోన్న పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, మార్చి 8:** అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం ఈక్విటీ కేటగిరీలో ఇన్‌ఫ్లోలు గణనీయంగా పెరిగాయి. ఎఎంఎఫ్ఐ డేటా వెల్లడించిన ప్రకారం ఫిబ్రవరిలో రూ.26,866 కోట్ల ఇన్‌ఫ్లోలు వచ్చాయి. స్మాల్-క్యాప్ ఫండ్‌లు రూ.2,922.4 కోట్ల నికర ఇన్‌ఫ్లోతో ముందంజలో ఉన్నాయి. తర్వాత రూ.1,808.2 కోట్లతో మిడ్-క్యాప్ ఫండ్‌లు ఉన్నాయి. రూ.921.14 కోట్ల నికర ఇన్‌ఫ్లోలతో లార్జ్‌క్యాప్ ఫండ్‌లు వెనుకబడి ఉన్నాయి. మార్చి 2021 నుంచి వరుసగా 36వ నెలలో ఈక్విటీ ఫండ్‌లలోకి ఇన్‌ఫ్లోలను భారీగా ఉన్నాయి. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల ద్వారా పెట్టుబడులు జనవరిలో రూ.18,838 కోట్ల నుంచి రూ.19,186 కోట్ల కొత్త ఆల్-టైమ్ గరిష్టస్థాయికి చేరుకోవడం విశేషం. ఫిబ్రవరిలో మ్యూచువల్ ఫండ్‌ల నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు జనవరిలో రూ.52.74 లక్షల కోట్లతో పోలిస్తే రూ.54.54 లక్షల కోట్లకు పెరిగాయి. 3.42 శాతం పెరిగాయి. నెలలో సుమారుగా 20 ఓఎస్-ఎండ్ కొత్త ఫండ్ ఆఫర్‌లు ప్రారంభించారు. మొత్తం రూ.11,469 కోట్లు సేకరించారు. అదనంగా రెండు క్లోజ్-ఎండ్ ఎన్ఎఫ్ఒలు ఫిబ్రవరిలో వచ్చాయి. వీటి ద్వారా రూ.251 కోట్ల నిధులను సేకరించారు. సెక్టోరల్/థీమాటిక్ ఫండ్‌లు ట్రాక్షన్‌ను కొనసాగుతోంది. నిర్వహణలో ఉన్న ఆస్తులలో 134శాతం పెరుగుదల నమోదు అయింది. మరోవైపు ఓవర్‌నైట్ ఫండ్‌లు అత్యధికంగా రూ.17,375.61 కోట్ల అవుట్‌ఫ్లోను చవిచూశాయి. జనవరిలో 995.07 కోట్ల రూపాయలు ఇన్‌ఫ్లో రివర్స్ అయింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్ ఫిబ్రవరిలో ఇన్‌ఫ్లోను చూసింది. నెలలో మొత్తం 808.82 కోట్ల రూపాయలు ఇన్‌ఫ్లోస్ వచ్చాయి.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 8:** గత కొద్ది రోజులుగా బంగారం ధరలు పెరుగుతోన్నాయి. డాలర్ బలహీన పడడంతో పుత్తడి ధర పెరుగుతున్నట్లు చెబుతున్నారు. తాజాగా బంగారం ధర రూ.430 పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,570కి చేరింది. వెండి కిలో రూ.10 పెరిగి రూ.75,100కి చేరింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,560గా ఉంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.400 పెరిగి రూ.60,100గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.65,570గా ఉండగా, బెంగళూరులో బంగారం ధర రూ.65,570గా ఉండగా, చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.66,450గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,250గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.66,550గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.74,900గా ఉండగా, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలలో కిలో వెండి ధర రూ.78,400 లుగా ఉండగా, బెంగళూరులో మాత్రం రూ.74,600లుగా ఉంది. ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ యొక్క వ్యాఖ్యలు జూన్‌లో మొదటి యుఎస్ రేటు తగ్గింపుపై పెట్టుబడిదారుల ఆశలను బలపరిచినందున శుక్రవారం యుఎస్ బంగారం ధరలు ఐదు నెలల్లో వారి అతిపెద్ద వారపు జంప్‌కు దారితీశాయి. డాలర్ ఇండెక్స్ ఐదు వారాల కనిష్టస్థాయికి చేరడంతో పాటు అమెరికాల్లో వడ్డీరేట్లు తగ్గించే అంచనాల నేపథ్యంతో బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. కాగా బంగారం నాణ్యతను బట్టి ధర ఉంటుంది.



## ఫిన్‌టెక్, ఎన్‌బిఎఫ్‌సిపై కఠినంగా వ్యవహరిస్తున్న ఆర్‌బిఐ

**ముంబై, మార్చి 8:** ఎన్‌బిఎఫ్‌సి, ఫిన్‌టెక్ కంపెనీలకు ఆర్‌బిఐ కఠినంగా వ్యవహరిస్తుంది. నిబంధనలను పాటించని కంపెనీలపై చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే పేటిఎంపై ఆర్‌బిఐ చర్యలు తీసుకుంది. ఆ తర్వాత ఐఐఎఫ్ఎల్ పై కూడా చర్యలు తీసుకుంది. తాజాగా జెఎం ఫైనాన్షియల్‌పై చర్యలు తీసుకుంది. రెగ్యులేటర్లు జెఎం ఫైనాన్షియల్‌ను అగ్రగామి రుణ విక్రయాల నుంచి నిరోధించారు. అంతకుముందు షేర్లు, బాండ్‌లకు వ్యతిరేకంగా గ్రూప్ రుణాలు ఇవ్వడాన్ని నిషేధించారు. ఫిన్‌టెక్ దిగ్గజం పేటిఎం అనుబంధ సంస్థను తాజా డిపాజిటర్లను అంగీకరించకుండా బ్యాంకింగ్ రెగ్యులేటరీ నిషేధించిన తర్వాత ఈ చర్యలు తీసుకుంది. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్‌లను మంజూరు చేయడం లేదా పంపిణీ చేయడం నిలిపివేయాలని స్పష్టం చేసింది. దీంతో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్‌లో ఒత్తిడి కనిపించింది. జెఎం ఫైనాన్షియల్ షేర్లు క్షీణిస్తున్నాయి. ఎక్ఛేంజ్ విధించిన పరిమితి నాలుగు సంవత్సరాలలో అతిపెద్ద ఇంట్రాడే స్లయిడ్ అని చెబుతున్నారు. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని షేర్లు గత రెండు సెషన్‌లలో ప్రతి ఒక్కదానిలో 20శాతం పరిమితాతో పడిపోయాయి. ఆ తర్వాత కోలుకున్నాయి. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఆర్‌బిఐ హెచ్చరించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఫిన్‌టెక్ రంగానికి సంబంధించి సెంట్రల్ బ్యాంకు వైఖరిని పునరుద్ఘాటించారు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఇటీవలి చర్య ఫిన్‌టెక్ కంపెనీలకు వ్యతిరేకంగా విస్తృత వైఖరికి బదులుగా స్థిరంగా పాటించకపోవడం వల్లనే జరిగిందని తేల్చి చెప్పారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.